# 16. ప్రవక్తలు

**ముఖ్య సంఘటనలు:** ప్రవక్తలు హెచ్చరించారు, ప్రోత్సాహించారు

**ముఖ్యప్రజ :** ఉత్తర భాగం (ఇశ్రాయేలు) : హోషేయా ఆమోసు, ఎలీషా, ఏలీయా

దక్షిణ భాగం (యూదయ) : యోవేలు, యెషయా మీకా, జెఫన్యా, హబక్కూకు

నినివేకు (అష్షూరు) : యోనా, నహూము

ఏదోముకు – ఒబద్యా


**బైబిలు గ్రంథాలు :** పైన చూడుము

**బైబిలు వచనము :** యెషయా 59:20–“ సీయోను వద్దకు యాకోబులో తిరుగుబాటుచేయుట మాని మళ్లుకొనిన వారియొద్దకును విమోచకుడు వచ్చును. ఇదే యెహోవా వాక్కు.”




ఏది విత్తుతామో దానినే కోస్తాం




**కాలము :** 931-586 క్రీ.పూ.


**ప్రపంచ సంఘటనలు :** భారతదేశంలో మహాభారతం, రామాయణం కూర్చబడినది ఉపనిషత్తులు వ్రాయబడినది,

**భౌగోళిక స్థలం :** పాలస్తీనా బైబిలు చరిత్ర అంతటిలో ప్రవక్తలు అని పిలువబడే ఇది ఎంతో సుదీర్ఘమైన కాలము అయితే ఎంతో దు:ఖకరమైనది. ఎందుకనగా తన




ప్రజలను చేరుకొని, తన వైపు త్రిప్పుకొనుటకు దేవుడు ప్రవక్తలను వాడుకున్నాడు. ఈ కాలములోనే 19 మంది దుష్టులైన రాజులు ఇశ్రాయేలు దేశాన్ని పాలించారు. (ఉత్తర భాగానవున్న పది గోత్రాల వారిని) 20 రాజులు దక్షిణ భాగాన్ని యూదయ ప్రాంతాన్ని రెండుగోత్రాల వారిని పాలించారు. వారిలో 8 మంది మంచి రాజులు.

అవిధేయతను బట్టి రాబోయే తీర్పును గురించి ఈ ప్రవక్తలు ప్రజలను హెచ్చరించారు. అంతేగాక భవిష్యత్‌లో వారు దేవుని తట్టి తిరిగినప్పుడు వారు పునరుద్ధరించబడతారని కూడా ప్రోత్సహించారు. చాలా మంది ఈ కాలంలో విశేషంగా ఉత్తరభాగానికి చెందినవారు దేవుని అనుసరించలేదు గాని దేవుని పట్ల నమ్మకంగా ఉన్న శేషం ఎప్పుడు ఉన్నారు.




## రాజులను, ఇశ్రాయేలు ప్రవక్తలను కలుసుకుందాం (ఉత్తర భాగం)

దేవుడు తన ప్రజలను పాపాన్ని బట్టి తీర్పుతీర్చుతాడా? ఆయన తప్పక తీర్పు తీర్చుతాడు. ఆయన ఎంతో సహనం వహిస్తాడు గాని పవిత్రత విషయంలో రాజీపడడు. ఈ విషయాన్ని ఇశ్రాయేలు చరిత్ర స్పష్టం చేస్తుంది. ఈ కాలంలో వున్న రాజులు మరియు ప్రవక్తలను గురించి ఆలోచనచేద్దాం. దేవుడు అనేకమంది ప్రవక్తలను పంపించాడు గాని బైబిలులో పేర్కొనబడిన వారిని మాత్రమే మనం కలుసుకుందాం.

**యెరొబాము :** మొదటి రాజు యెరొబాము, సొలొమోను మరణానంతరం దేశం విడిపోయినప్పుడు 22 సంవత్సరాలు ఏలెను (1 రాజులు 11:26–14:20; 2 దిన 9:29–13:22). సొలొమోను సేవకుడు ఇతడు. అహిజా ప్రవక్త ఒక వస్త్రమును చింపి 12 ముక్కలు చేసి 10 ముక్కలను యెరొబాముకు ఇచ్చెను. ఆ విధంగా ఇశ్రాయేలు 10 గోత్రాలు ఉత్తర భాగం ఏర్పడెను. చంపబడకుండా తప్పించుకొనుటకు ఐగుప్తుకు పారిపోయెను. సొలొమోను చనిపోయాక, రెహబాము పన్నులు పెంచాక అతడు తిరిగి వచ్చెను. అప్పుడు 10 గోత్రాల వారు యెరొబామును రాజుగా ఉండమని కోరారు. ఆ విధంగా అతడు ఇశ్రాయేలు రాజాయెను. అతడు రెండు బంగారు దూడలను చేయించి ప్రజలు యెరూషలేము దేవాలయానికి వెళ్లకుండా ఆరాధించే ఏర్పాటు చేశాడు. ఆ విధంగా విగ్రహారాధనకు నాందిపలికెను. పశ్చాత్తాప పడమని అనేకమంది ప్రవక్తలు హెచ్చరించారు. అహిజా ఇద్దో ఇంకొంతమంది

చివరికి పశ్చాత్తాపపడకుండానే దేవునిచే మొత్తబడి చనిపోయిరి.

**నాదాబు** యెరొబాము కుమారుడు 2 సంవత్సరాలు పరిపాలించెను (1 రాజు 15:25-28). ఇతడు దుష్టుడైన రాజు, బాషా అనేవాడు నాబాదును చంపి తరువాత రాజాయెను.

**బాషా** అహేజా కుమారుడు వస్త్రమును 12 ముక్కలుగా చింపినవాడు, 24 సంవత్సరాలు రాజ్యమేలాడు (1 రాజు 24:27-16:7), రాజ కుటుంబంలోని వారందరిని సంహరించాడు. యూదయతో యుద్ధం చేశాడు.

**ఏలా** బాషా కుమారుడు కేవలం రెండు సంవత్సరాలే రాజ్యమేలాడు (1 రాజు 16:6-14). ఇతడు కూడా దుర్మార్గుడే దేవుని అనుసరించలేదు త్రాగిన మత్తులో ఉండగా హతమార్చబడెను.

**జిమ్రి** ఏలాను చంపి రాజాయెను (1 రాజు 6:9-20). రథాల మీద అధిపతి, 7 రోజులు మాత్రమే ఏలెను. ఓమ్రి అతని మీదదాడి చేసి అగ్నికి ఆహుతి చేసెను.

**ఓమ్రి** : సైన్యాధికారి జిమ్రిని హతమార్చిన వాడు 12 సంవత్సరాలపాటు ఏలాడు (1 రాజు 16:15-28) సమరయను నిర్మించి ముఖ్యపట్టణంగా మార్చాడు. ఇతని హయాంలో చాలా భూభాగం సిరియా చేజిక్కించుకుంది. మంచి దార్శనికుడేగాని దేవుని అనుసరించలేకపోయాడు.

**టిబ్నీ** : ఓమ్రి నుండి పీఠాన్ని దక్కించుకోవాలని ప్రయత్నించి విఫలుడైయ్యాడు.

**ఆహాబు** : ఓమ్రీ కుమారుడు, 22 సంవత్సరాలు ఏలాడు (1 రాజులు 16:28-22:43; 2 దిన 18:1-34) మంచి నాయకుడు, అనేక నిర్మాణాలను చేపట్టాడుగాని దేవుని అనుసరించలేదు. ఇశ్రాయేలు వారికి వున్న రోజులలో మరీ దుర్మార్గుడైన రాజు ఇతడు (1 రాజులు 16:29-33) అన్యురాలైన యెజెబేలు ఇతని భార్య, ఈవిడ బయలుదేవతను ఆరాధించేది, అధికారం చెలాయించింది. మరింత కీడును చేయుటకు ఆహాబును ప్రేరేపించింది (1రాజులు 21:25-26). హెచ్చరించుటకు దేవుడు ఏలీయాను పంపించాడుగాని ఆయనను చంపుటకు కూడా వారు ప్రయత్నించారు. చివరికి దేవుని తీర్పుకు గురై చనిపోయారు.

**ఆహాజ్యా:** ఆహాబు కుమారుడు. రెండు సంవత్సరాలు ఏలెను (1 రాజు 22:40-2 రాజు 1:18; 2 దిన 20:35-37) తన తల్లియైన యెజెబేలు రాణి ప్రభావం అతని

మీద ఎక్కువగా ఉండెను. ఏలీయాను చంపాలని చూశాడుగాని అతని సైన్యం అగ్నికి ఆహుతి ఆయెను. యూదయ ప్రాంతంలో శాంతి ఒప్పందం కుదుర్చుకున్నాడుగాని వారు దేవుని అనుసరించలేదు గనుక అది ఎంతో కాలం కొనసాగలేదు. ఏలీయా ఆహజ్య మరణాన్ని ముందే ప్రవచించెను.

**యెహోరాము :** ఆహాబు, యెజెబేలుల మరో కుమారుడు, 12 సంవత్సరాలు ఎలెను (2 రాజు 3:1-9: 25, 2 దిన 22:5-7) దుర్మార్గుడైనప్పటికీ, బయలు ఆరాధనను కొంత వరకు నిరోధించెను. సిరియా వారు దాడిచేసినప్పుడు దేవుడు విడిపిస్తాడని ఏలీయా చెప్పిన ప్రకారం విడిపించెను. యేహూ అతని చంపి నాబోతు ద్రాక్షా తోటలోకి విసిరిపారెసెను. ఆహాబు సంతతి నాశనమగునని పలికిన ప్రవచనం ఆ విధముగా నెరవేరెను.

**యెహూ** : ఎలీషాచే అభిషేకించబడి 28 సంవత్సరాలు ఏలెను (2 రాజులు 9:1-10; 36; 2 దిన 22:7-12). ఎంతో అవినీతిపరుడు అందువలన దేశము బలహీనమాయెను. ఆహాబు కుటుంబాన్ని సర్వనాశనం చేసెను. 70 మంది కుమారులతో పాటు కిటికీలోనుండి బయటికి విసిరివేసి యెజెబేలును చంపెను. బయలు దేవతను ఆరాధించకుండా నిషేధించి దేవుని ఆరాధించేలా ప్రోత్సహిస్తాడను కున్నారుగాని అందుకు భిన్నంగా బంగారు దూడలను ఆరాధించే విధంగా ప్రజలను పురికొల్పెను. దేవునికి అవిధేయుడైనందున చాలా భూభాగం సిరియనుల పాలైంది.

**యెహోయాజు :** యేహూ కుమారుడు 17 ఏండ్లు పాలించెను ( 2 రాజు 13:1-9). సిరియా ఇశ్రాయేలు మీద ఆధిపత్యం చెలాయించడం మొదలుపెట్టను. అప్పుడు దేవునికి మొఱపెట్టగా దేవుడు వారికి విడుదల గలుగజేసెను. అయితే తిరిగి వారు విగ్రహారాధన వైపు మళ్లిరి.

**యెహోయాషు** : యెహోయాహాజు కుమారుడు 16 ఏండ్లు పాలించెను (2 రాజు 13:10-14: 16; 2 దిన 25:17-24). ఇతని ఏలబడిలో సిరియా యాధిపత్యం తగ్గినది అయితే ఆధ్యాత్మికంగా హీనస్థితిలో ఉండి దుర్మార్గంగా వ్యవహరించేడివాడు.

యెరోబాము : యెహోయాషు కుమారుడు 41 ఏండ్లుపాలించెను (2 రాజు 14:23-29). సిరియా వారు ఆక్రమించుకున్న భూభాగాన్ని తిరిగి సంపాదించెను. ప్రజలు పేదరికంతో అణచివేతకు గురైయ్యారు. ఆరాధన వేషధారణతో కూడినదై అవినీతి, లోభం రాజ్యమేలింది. హోషేయా, ఆమోసు, యోనా ఈ కాలంలో

ప్రవక్తలుగా ఉండి ప్రజలకు సేవచేసిరి. యెనా నీనివేకు ప్రయాణమై దేవుని సందేశాన్ని అష్షూరు వారికి చేరవెసెను. ఆమోసు యూదయ ప్రాంతంలో గొఱ్ఱెలకాపరి ఆరాధించాలని ప్రవచించెను. అలానే లోభాన్ని, అణచివేతను ఖండించి పేదప్రజల్ని పీడించకూడదని హెచ్చరించెను.

ఆమోసు ప్రవక్త ఎంత సాహసంతో, నమ్మకంగా దేవుని వాక్కులను ప్రకటించెను. హెూషేయా ఉన్నత వర్గానికి చెందినవాడు, ఎంతో భక్తిపరుడు, నమ్మక ద్రోహిగా మారిన గోమెరు అనే వేశ్యను పెండ్లిచేసుకున్నాడు. హెూషేయ గోమెరుల సంబంధం దేవునికి మరియు తిరుగుబాటు చేసిన ప్రజలకు గల సంబంధానికి సాదృశ్యంగా ఉంది.

**జెకర్యా** : యేహూ కుటుంబం నుండి చివరి వాడు ఆరు మాసాల కాలం పాటు పరిపాలన చేశాడు. యెరొబాము 2 రాజు 14:29-15:12). షల్లూము అతని రెండవ కుమారుడు చంపి అతని మారుగా రాజాయెను.

**షల్లూము** : కేవలం 1 నెల పాటు మాత్రమే రాజ్యమెలెను (2 రాజులు 15:10-15). మనహేము షల్లూమును చంపి అతనికి మారుగా రాజుయెను.

**మనహేము :** కౄరమైన మిటటరీ కమాండర్, 10 సంవత్సరాలు రాజ్యామేలెను (2 రాజు 15:14-20)

పెకహ్యా : మనహేము కుమారుడు రెండేండ్లు పాలించెను (2 రాజు 15:22-26) ఎంతో క్రూరుడు, ప్రజలను విగ్రహారాధనవైపు మళ్లించెను. పెకహు అనే మిలటరీ కమాండర్ ఇతనిని చంపెను.

**పెకహు** : మిలటరీ నాయకుడు, 20 ఏండ్లు పాలించెను (2 రాజులు 15:27-31, 2 దిన 28:5-8) ఇశ్రాయేలు విగ్రహాధనను కొనసాగించెను. యూదయ ప్రాంతాన్ని శిక్షించుటకు దేవుడు పెకహును వాడుకొనెను ఇశ్రాయేలును శిక్షించుటకు అష్షురువారిని వాడుకొనెను. ఈయన ఏలుబడి కాలంలో సగం దేశం నాశనమైంది. ఇతడు హెూషేయాచే చంపబడెను.

**హెూషేయా** : ఇశ్రాయేలు చివరి రాజు 19వ రాజు, 9 ఏండ్లు పాలించెను (2 రాజు 15:30-17:6). చెడ్డవాడేగాని దుర్మార్గుడు కాడు విగ్రహారాధనకు అనుమతినివ్వలేదు గాని బొత్తిగా తొలగించలేదు. అష్షూరు వారి చేతిలో కీలుబొమ్మలా ఉండి. తరువాత

తిరుగుబాటు చేసెను. తరువాత ఓడిపోయి బానిసగా పట్టుబడెను. దేశము అష్షూరుకు చెరపట్టబడెను.

అనేక సంవత్సరాల పాటు దేవునియందు విశ్వాసముంచిన ఇశ్రాయేలు ప్రజలు తరువాత యూదయ ప్రాంతానికి వలసవెళ్లారు. ఆ విధంగా యూదయ ప్రాంతం విశ్వాసుల శేషంతో నిండిపోయింది. 12 గోత్రాలకు చెందినవారు అక్కడ ఉండిరి. అయితే వారు కూడా దేవుని విడిచిపెట్టిరి.

**యూదయ ప్రాంతానికి చెందిన రాజులను, ప్రవక్తలను కలుసుకుందాం** (దక్షిణ):

ఉత్తర భాగానికి చెందిన ఇశ్రాయేలు దేశము 19 మంది దుర్మార్గులైన రాజులచే పాలించబడి చివరికి అష్షూరుకు చెరగా కొనిపోబడింది. వారు ఎన్నడూ తిరిగిరాలేదు. దక్షిణ భాగంలో యూదయలో కొంతమంది మంచి రాజులు ఉండిరి వారి పాపం, అవిదేయతను బట్టి బబులోనుకు చెరపట్టబడిరి.

రెహబాము : దక్షిణ దేశానికి రాజు, 17 ఏండ్లు పాలించెను (1 రాజులు 11:42-14:31; 2 దిన 9:31-12:16) సొలొమోను కుమారుడు, పెద్దల సలహాలను తిరస్కరించి యువస్నేహితులను సలహాలను పాటించడం వలన దేశం రెండుగా చీలిపోయింది. సొలొమోను కాలంలో అధికంగా పన్నులను ప్రజలమీద మోపబడెను. సొలొమోను చనిపోయాక ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. గాని అతని కుమారుడైన రెహబాము పన్నుల భారాన్ని అధికం చేశాడు అందువలన క్రీ.శ.922లో ఉత్తర భాగంలో వున్న 10 గోత్రాల మేర విడిపోయారు. షేమయా అనే ప్రవక్త ఉత్తర భాగంలో వున్న వారిని కలిసి ఉండమని బలవంతం చేయొద్దని చెప్పెను. యూదా, బెన్యామీను, సిమియోను గోత్రాలవారు దేవునికి నమ్మకంగా ఉండిరి. యెరూషలేము ముఖ్యపట్టణంగా ఉండిపోయింది. అయితే ఐగుప్తు వారు యూదయ మీద దాడిచేసి సొలోమోను కూడబెట్టినదంతయు కొల్లగొట్టుకపోయారు. వారు దేవునికి నమ్మకంగా ఉన్నట్లు అనిపించినప్పటికీ బయలు దేవతను ఆరాధించుటకు ఉన్నత స్థలములను, బలిపీఠాలను ఏర్పాటు చేసికొనిరి. కర్రతో చేసిన విగ్రహాలను చేసికొని మ్రొక్కిరి.

**అబీయా :** రెహబాము కుమారుడు, అబ్షాలోము మనుమడు 3 ఏండ్లు పాలించెను (1 రాజు 14:31-15:8, 2 దిన 13:1-22) అతనికి 14 మంది భార్యలు 22 మంది కుమారులు, 16 మంది కుమార్తెలు అతని కాలంలో ఇద్దో ప్రవక్తగా

ఉండెను.

**ఆసా :** అబీయా కుమారుడు 41 ఏండ్లు పాలించెను(1 రాజు 15:8-24; 2 దిన 14:1-16:14). మొదటి 10 సంవత్సరాలు ప్రశాంతంగా గడిచినవి, విగ్రహాలను బలపీఠాలను తొలగించెను. **అజర్యా** దేవుని అనుసరించమని ప్రోత్సహించెను. ఐతోపీయులు దాడిచేయగా దేవుడు కాపాడెను. దేవునియందు నమ్మకం ఉంచక సిరియా వారికి డబ్బులిచ్చి ఇశ్రాయేలీయునిలో పోరాడమన్నాడు. **హనానీ** అలాగు చేయడం తగదని వారించెను. అందుకు ఆసా అతనిని చెరలో బంధించెను. తరువాత అతనికి కాలికి రోగం వచ్చి రెండేండ్లలోనే చనిపోయెను. అతని పాలన అంతా సవ్యంగా జరుగలేదనే చెప్పవచ్చును.

**యెహోషాపాతు** - ఆసా కుమారుడు, 25 ఏండ్లు పాలించెను (1 రాజులు 22:41-50; 2 దిన. 17:1-20:37). దేవుని పట్ల భక్తి విశ్వాసంగల మంచి రాజు. విగ్రహారాధనను నిషేదించి, ప్రజలకు మతపరమైన విషయాలను బోధించుటకు బోధకులను పంపెను. శత్రులచే దాఢి జరుగునప్పుడు సహాయంకోసం దేవునికి మొఱపెట్టెను. ఉన్నతమైన న్యాయవ్యవస్థకు, సుపరిపాలనకు నాంది పలికెను. ఆహాబు, యెజెబేలు కుమార్తెను తన కుమారునికి వివాహం చేయడంఅతడు చేసిన పొరపాటు. ఎందుకనగా యెజెబెలు భక్తిహీనురాలైన అన్య స్త్రీ.

**యెహోరాము :** యెహోషాపాతు కుమారుడు, 8 సంవత్సరాలు రాజ్యమేలెను (2 రాజులు 8:16:24; 2దిన. 21:1-20). దైవభక్తిగల రాజుగా పరిపాలించినా అతని భార్య అతల్యా అతనిని పాపంలోకి నడిపించెను. యేహూచే అహాబు కుటుంబం మంతా నాశనమైనప్పుడు యెహోరాము కూడా చనిపోయెను.

**అహజ్యా :** యెహోరాము కుమారుడు కేవలం ఒక సంవత్సరంపాటు ఏలెను (2 రాజులు 8:24-29:29; 2 దిన 22:1-9). ఇరువది రెండేండ్లవాడై ఏల నారంభించెను. యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. అతని తల్లి అతల్యా.

**అతల్యా :** భర్తయైన యెహోరాము మరియు కుమారుడు చనిపోయాక యెహోరాము భార్య 7 సంవత్సరాలు రాజ్యమేలెను (2 రాజులు 11:20; 2 దిన 22:1-23-21). ఆహాబు, యెజెబేలుల కుమార్తె అతల్యా. ఎవ్వరూ రాజ్యధికారానికి అర్హులు కాకుండా ఆమె మనమలనందరిని చంపింది. యోవాషు మాత్రం దాచబడి తప్పించుకొనెను.

అతల్యా బయలు ఆరాధనను ప్రోత్సహించెను. యెహోయాదా అనే ప్రధాన యాజకుడు అతల్యాను చంపి ఆమె స్థానంలో యోవాషును రాజుగా ప్రకటించెను.

**యోవాషు :** అజర్యా కుమారుడు 40 ఏండ్లు పాలించెను (2 రాజులు 11:1-12:21; 2దిన. 22:10-24:27). 7వ ఏటనే రాజుగా నియమించబడెను. దావీదు వంశంలో చంపకుండా దాకున్నవాడు ఇతడొక్కడే. ఇతడు దేవాలయానికి మరమ్మత్తులు జరిపి ఆరాధనను పునరుద్ధరించెను. యెహోయాదా అతనిని దేవునికి దగ్గరగా నడిపించెను. బయలు దేవత ఆరాధనకు అతడు నిషేధించెను. అయితే ఎప్పుడైతే యెహోయాదా చనిపోయాడో యోవాషు విగ్రహారాధనలోకి జారుకున్నాడు.

**జెకర్యా :** అతనిని హెచ్చరించినందుకు జెకర్యా అనే ప్రవక్తను రాళ్లతో కొట్టి చంపించెను. సిరియా దేశం మీద దాడి చేసినప్పుడు గాయపరచబడి చనిపోయెను. యోవేలు ప్రవక్త ఈ కాలములోనె ప్రవచించెను. బహుశా యెరుషలేములో కాపురముండి దేవాలయంలో ప్రకటించే యాజకుడై ఉంటాడు.

**అమాజ్యా:** ఇతడు యోవాషు కుమారుడు 29 ఏండ్లు పాలించెను (2 రాజు. 11:1-12:21; 2దిన. 22:10-24:27) వ్యక్తిగతంగా దేవుని అనుసరించాడుగాని విగ్రహారాధనను నిర్మూలం చేయలేదు. ఏదోమును జయించి, వారి దేవతలు తీసుకొని వచ్చెను. విజయాన్ని బట్టి గర్వించి ఇశ్రాయేలు మీదికి దాడికి దిగి ఓడిపోయెను. విగ్రహారాధనకు విరుద్ధంగా దేవుని తీర్పును ప్రకటించెను. ఎందుకనగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారు యెరూషలేముపై దాఢికి దిగిరి.

**ఒబద్యా: కష్టకాలంలో ఉన్నప్పుడు వారు యెరూషలేము మీదికి దండెత్తి వెళ్లారు గనుక ప్రవక్తయైన ఒబద్యా ఏదోము మీదికి తీర్పును ప్రకటించుటకు వెళ్లెను.**

**ఉజ్జియా :** అమాజ్య కుమారుడు, 16వ ఏటనే రాజుగా పట్టాభిషేకం పొంది 52 ఏండ్లు పాలించెను (2 దిన. 15:1-7, 2 దిన. 26:1-13). అందరి రాజులకంటె ఎక్కువ కాలం పాలించెను. కొన్ని సార్లు తన తండ్రులతో పాటు, తన కుమారునితో పాటు పాలించెను. ఉజ్జియా ఎంతో తెలివిగల, మర్యాదస్తుడైన శక్తివంతుడైన రాజు, యూదయ ప్రాంతపు సరిహద్దులను విశాలపరిచెను. దేశం సుఖక్షేమంగా ఉండెను. యెరూషలేము పట్టణాన్ని పటిష్ఠపరచి బలమైన సైనికి దళాన్ని ఏర్పాటు చేసెను. ఆధ్యాత్మికంగా సున్నితమైన మనస్సుకలగి దేవుని ప్రవక్తల ద్వారా సలహాలను

పొందుచుండెను. అయితే అతనికి ఒక సమస్య ఉండెను. తనకు తానే దేవునిగా చూసుకునేవాడు తన చుట్టు వున్న రాజులు భావించునట్లుగా, ఒకసారి దేవాలయానికి వెళ్ళి ధూపం వేయుటకు ప్రయత్నించగా యాజకులు మందలించిరి. అందుకు అతడు పశ్చాతాపపడలేదు గనుక దేవుడు అతనిని కుష్ఠవ్యాధితో మొత్తెను. తన శేష జీవితమంతయు ఇతరులతో కలవకుండా ఒంటరి జీవితాన్ని గడిపెను. ఈ కాలంలో యెషయా, మీకా ప్రవక్తలుగా పరిచర్య చేసిరి. మీకా పల్లెటూరి వాడు తన ప్రవచనాలలో పల్లెటూరి సాదృశ్యాలను వాడేవాడు.

**యోతాము :** ఉజ్జీయా కుమారుడు 16 ఏండ్లు పాలించెను. (2 రాజు 15:32-38; 2దిన 27:1-9). అతడు భక్తిపరుడే గాని ప్రజలు మాత్రం విగ్రహారాధికులు. యెరూషలేమను పటిష్ఠపరిచెను, అమ్మోనియులను ఓడించెను. అన్ని విధాల వర్ధిల్లెను ఎందుకనగా అతడు దేవునికి భయపడెను. యెషయా, మీకా, హోషియా ప్రవక్తలు ఈ కాలంలో పరిచర్య చేసి ప్రోత్సహించిరి.

**ఆహాజు :** యోతాము కుమారుడు 16 ఏండ్లు పాలించెను. (2రాజు. 16:1-20; 2 దిన. 28:1-27). దైవభక్తి లేనివాడు మొలెక్ ఆరాధనను ప్రోత్సహించాడు, నరబలిని, అనగా అన్య ఆచారాలను అనుమతించెను. బయలు దేవతల రూపాలను ఏర్పాటు చేసి బిడ్డలను దహనబలిగా అర్పించెను. ఇశ్రాయేలు వారు పొరుగు దేశాలమీద దాడి చేసి లక్షా ఇరవైవేలమంది జనులను హతం చేసిరి, రెండు లక్షల మందిని చెరగొనిపోయిరి. ఫిలిప్పియులచే, దమస్కు వారిచే ఓడించబడెను. చనిపోయినప్పుడు రాజుల సమాధులకు అతడు తేబడలేదు. యెషయా, మీకా ఓబేదు ఈయన కాలంలో పరిచర్య చేసిరి.

హిజ్కియా : ఆహాబు కుమారుడు 29 సంవత్సరాలు పాలించెను. (2 రాజులు 18:1-20:21; 2 దిన 29:1-32:33). దైవభక్తిలేని తండ్రికి పుట్టిన భక్తిగల కుమారుడితడు. దేవాలయాన్ని తెరిపించి యాజక ధర్మాన్ని పునరుద్ధరించెను. ఉన్నత స్థలములలో ఉంచబడిన ఇత్తడి సర్పములను ధ్వంసం చేసెను. యూదయ చరిత్రను సంపూర్ణంగా ప్రక్షాళన చేసిన రాజు హిజ్కియా. ఈ కాలంలో ఉత్తర భాగమైన ఇశ్రాయేలు అష్షూరు దేశానికి చెరపట్టబడింది. కాని 10 గోత్రంలో వున్న శేషంలో వున్న విశ్వాసులు యూదయకు వలస వచ్చిరి. తన సంపదను అన్య రాజుకు చూపించినందుక హిజ్కియాను యెషయా హెచ్చరించెను. అతనికి తీవ్రమైన

వ్యాధి కలిగినప్పటికీ 15 సంవత్సరాల ఉపశమనం లభించింది. అష్షూరు వారికి ఎదురు తిరిగినందువలన వారు ఈయన మీదికి దాడికి దిగిరి. అప్పుడు యెహోవా దూత ఒక లక్ష ఎనభైఐదు వేల మంది అష్షూరు వారిని చంపెను. యెషయా, మీకా ఈయన కాలంలో పరిచర్య చేసిరి.

మనష్షే : హిజ్కియా కుమారుడు ఇతర ఇశ్రాయేలీయుల రాజుల కంటె ఎక్కువగా 55 ఏండ్ల పాలించెను ( 2 రాజు 21:1-18,;2 దిన. 31:1-20) 12వ ఏటనే రాజాయెను. తన తండ్రి పడగొట్టిను ఉన్నత స్థలములను తిరిగి కట్టించెను. బయలు దేవతకు, అషేరు దేవతకు బలిపీఠాలు కట్టించెను. ప్రజలను నిజ దేవుని వైపు నుండి అన్య దేవతారాధన వైపు మళ్లించిన దుర్మార్గుడైన రాజు మనష్షే. ఆకాశ నక్షత్రములన్నింటిని పూజించి కొలిచెను. అమ్మోనియుల దేవత మొలెకు కు కూడా బలిపీఠాన్ని కట్టించెను. యూదులు తమ దేశం నుండి తరిమివేసిన అన్య రాజుకంటె ఎక్కువ కీడు మనష్షే చేసెను. యెహోవా దృష్టికి బహుగా చెడునడత నడుచుచు ఆయనకు కోపము పుట్టించెను. ఐగుప్తునకు బంధిగా కొనిపోబడెను. అక్కడ పశ్చాత్తాపపడి బ్రతిమిలాడుకొనగా విడిపింపబడెను. తరువాత అదేమాదిరి దుర్మార్గతను ప్రదర్శించెను. యెషయా ఈయన కాలంలోనే పరిచర్యచేసి మరణించెను. నహూము నినెవేకు వెళ్ళెను. యోనా కాలంలో వచ్చిన ఉజ్జీవం కొద్ది కాలంవరకే నిలిచెను తరువాత పాపంలో జనం పడిపోయినప్పుడు దేవుడు నహూమును పంపెను.

ఆమోను : మనెష్షే కుమారుడు. 2 ఏండ్లు పాలించెను (2 రాజులు 21:19-26, 2దిన. 33:21-23) అతడు దుర్మార్గుడు, విగ్రహారాధికుడు. తన స్వంత పనివారే ఆయనను చంపిరి.

యోషీయా : ఆమోను కుమారుడు. మనెష్షే మనవడు. 8వ ఏటనే రాజై 31 సంవత్సరాలు ఏలెను (2 రాజు 22:1-23:30, 2 దిన 34:1-35:27). దేవునికి భయపడే సలహాదారులు అతనిని దేవునికి దగ్గర ఉంచిరి. 18వ ఏటనే దేవుని వాక్యాన్ని కనుకొని తన జీవితానికి అన్వయించుకొనుటకు మొదలుపెట్టెను. 16వ ఏట దేవునితో సంబంధాన్ని కలిగి ఉండెను. శాంతిని, సమృద్ధిని, సంస్కరణలను దేశంలో తీసికొనివచ్చెను. 20 ఏట నుండి భూభాగాన్ని శుద్ధిచేయనారంభించెను. 26వ ఏట ఆరాధనను పునరుద్ధరించెను. ఐగుప్తు వారితో యుద్ధం చేస్తూ వీరమరణం పొందెను. ఈయన కాలంలో యిర్మీయా ప్రవక్త పరిచర్య చేసెను. జెఫన్యా ప్రవక్త

కూడా ఈయన కాలంలో పని చేసెను. ఇతడు దావీదు, హిజ్కియా వంశీయుడు.

యెహోయాహాజు: యోషియా కుమారుడు కేవలం 3 నెలలు మాత్రమే ఏలెను (2 రాజులు 23:31-33, 2 దిన. 36:1-4). ఐగుప్తుకు కొనిపోబడెను. ఈయన కాలంలో యిర్మీయా ప్రవచించి, పరిచర్య చేసెను.


యెహోయాకీము : యోషీయాకు కుమారుడు. 11 ఏండ్లు పాలించెను (2 దిన. 36:5-7; 2 రాజులు 23:34-25:5) దేవుని దృష్టిలో చెడునడతను నడిచెను. యిర్మీయా అతని ఖండంచి, అతని మరణాన్ని బట్టి ఎవడును విలపించడు అని ప్రవచించెను. చివరి ఐదు రాజులు కాలంలో యిర్మీయా ప్రవచించెను. యిర్మీయా ప్రవచనాలను ఈ రాజు కాల్చివేసెను. నెబుకద్నేజరుకు రాజ్యాన్ని అప్పగించి తనను రాజును చేయమని గోరెను. మూడు సంవత్సరాల తరువాత బబులోను సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటుచేసెను. అందుకు బంధిగా చెరపట్టబడెను. ఉరిజు అనే ప్రవక్తను చంపెను. ఈ కాలంలో హబూక్కూకు పరిచర్య చేసెను. హబూక్కూకు ఎంతో ధైర్యసాహసంగల్గి ఉద్వేగ బరితంగా సేవచేసెను. హబూక్కూకు గొప్ప ప్రవక్త మరియు కవి.

యెహోయాకీను : మూడు మాసాలే ఏలెను (2 రాజులు 24:6-16; 2 దిన. 36:8-10). బబులోనుకు చెరపట్టబడెను. యిర్మీయా, హబూక్కూకు ఈయన కాలంలో ప్రవచించి, పరిచర్య చేసిరి.

సిద్కియా : యోషియా కుమారుడు, యూదయ చివరి రాజు 11 ఏండ్లు పాలించెను (2 రాజులు 24:17-25:30; 2 దిన. 36:11-21). నెబకద్నేజరు సిద్కియాను సింహాసనం మీద కూర్చోబెట్టెను. గాని జనులు సంపూర్ణంగా రాజుగా గుర్తించలేదు. అబద్ధ ప్రవక్తలనేకులు బబులోను చెరనుండి యూదయ విడిపించబడునని ప్రవచించారు. ఐగుప్తు, మోయాబు, అమ్మోను, ఏదోము వారు బబులోను మీద తిరుగుబాటు చేసినప్పుడు యూదయ కూడా తిరుగుబాటు చేయాలని అనుకున్నాడు, తిరుగుబాటుకు ప్రయత్నించినప్పుడు, బబులోను వారు యెరూషలేమును స్వాధీన పరచుకున్నారు. క్రీ.పూ. 586, జూలై మాసంలో యెరూషలేము గోడలు కూల్చబడినవి, పట్టణం ధ్వంసం చేయబడింది. సిద్కియా పారిపోవుటకు ప్రయత్నించగా పట్టుబడెను. తన కుమారులు తన కండ్ల ముందే చంపబడగా చూసెను. తరువాత కండ్లను

పెరికివేసి బబులోనుకు చెరగా కొనిపోయిరి.

అప్పుడే దానియేలు కూడా చెరగొని పోబడెను. యెహెజ్కేలు అంతకంటె ముందే చెరగొని పోబడెను. యిర్మీయా ఈ కాలంలోనే ప్రవచించి, పరిచర్యచేసెను. యెరూషలేము నాశనాన్ని బట్టి కన్నీరు మున్నీరుగా ఏడ్చెను. అందుకే ఆయనకు "విలపించే ప్రవక్తగా" పేరు పెట్టబడెను. విలాపవాక్యం గ్రంథంలో తన గోడును వ్యక్తపరచెను, అనేకసార్లు బంధింపబడెను. దెబ్బలు తినెను, వ్యతిరేకతకు గురియాయెను, చివరికి ఐగుప్తుకు బలవంతంగా పంపబడి, అక్కడే హత్యకు గురియాయెను.




ప్రవక్తలు


# యోవేలు: ప్రభువు దినము

**శీర్షిక:** యోవేలు

**రచయిత**: యోవేలు అనగా "యోహోవాయే దేవుడు"

**రచన తేదీ:** క్రీ.పూ 838-756

**స్థలము:** యూదయ కాల పరిమాణం యోవేలు దినము నుండి వెయ్యేండ్లపాలన వరకు




**యోవేలు: ప్రభువు దినము**

**ఎవరికోసం వ్రాయబడింది:** యూదయ ప్రాంతప్రజలకు

**ముఖ్య వచనములు:** 2: 28-32 " తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును, మీ కుమారులను, మీ కుమార్తెలను, ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలివారు కలలు కందురు, మీ యవ్వనులు దర్శనములు చూతురు. ఆ దినములో నేను పని వారి మీదను పనికత్తుల మీదను నా ఆత్మను కుమ్మరింతును. మరియు ఆకాశ మందును భూమి యందును మహా త్కార్యములను అనగా రక్తమును అగ్నిని ధూమ స్తంభములను కనపరచెదను. యోహోవా యొక్క భయంకరమైన ఆ మహాదినము రాకముందు సూర్యుడు తేజో హీనుడగను, చంద్రుడు రక్త వర్ణమగును. యోహోవా సెలవిచ్చు నట్లు సీయోను కొండమీదను యెరుషలేములోను తప్పించుకొనువారందరు, శేషించిన వారిలో యోహోవా పిలుచువారు కనబడుదురు. ఆ దినమున యోహోవా నామమును బట్టి ప్రార్థన చేయువారందరును రక్షింపబడుదురు."

**ముఖ్య పదము:** ప్రభువు దినము 5 (సార్లు)

**ఉద్దేశము:** పశ్చత్తాప పడకపోతే తీవ్రమైన తీర్పుకు గురి కావలసి వస్తుందని మిడతలు తెగులు సూచిస్తుంది.

**అంశం:** క్రీస్తు తిరిగివచ్చి లోకాన్ని పాలిస్తాడు. శాంతిని తీసుకొని వస్తాడు.

మధ్యరాత్రి నీవు నిద్రలోయుండగా నీవు ప్రయాణిస్తున్నా కారులో ఇంధనం

అయిపోయవచ్చిందని హెచ్చరిక మ్రోగితే ఎట్లుంటుంది. అలాంటి హెచ్చరికలను పెడచెవిన పెడతావా లేదా సమస్య పరిష్కారానికి పునూకుంటావా?

యోవేలు కాలంలో దేవుడు ప్రజలను మేలుకొల్పుటకు మిడతలను తెగులును పంపించాడు. మరింత తీవ్రమైన ప్రమాదాలు రాకుండా నిరోధిక చర్యలు చేపట్టి దేవుని తట్టు తిరుగుతారేమోనని దేవుడు ఆ విధంగా చేసెను. అయితే కృతజ్ఞతతోను, పశ్చాత్తాపంతోను దేవుని తట్టు తిరగడం అటుంచి వారు దేవుని మీద ఫిర్యాదు చేశారు.

**ప్రభువు దినముచే వినాశనం(1:1-2-17)** మిడతల తెగులు పంటలను సర్వనాశనం చేస్తుంది. మిడతలు తమ శరీర బరువంత ప్రతి రోజు తిండి తింటాయి. రాళ్లు చెట్లు మొదల్లు అన్నింటిని భక్షిస్తాయి. 400 చ. మైళ్లు విస్తరించగలవు సముద్రాలు దాటిరాగలవు. అవి ఎక్కడవుంటే అక్కడ సర్వనాశనమే. యూదులను తన వైపు త్రిప్పాలనే ఉద్దేశంలో దేవుడు మిడతలను పంపించెను. అష్షూరు సైన్యం మిడతల కంటె తీవ్రమైన నాశనాన్ని తెస్తాయి. ఇవన్నియు భరించటంలో రాబోయే వినాశనానికి సూచికలు మాత్రమే. అదెప్పుడు? క్రీస్తు విరోధి సైన్యం వచ్చినప్పుడు అంతటి భయంకరమైన వినాశనం జరుగును. నీటినుండి బయట పడుటకు ఒకే ఒక మార్గం పశ్చత్తాపడి పాపాన్ని ఒప్పికోవడమే. దురదృష్టవశాత్తు యూదులు పశ్చత్తాపడలేదు. తమ పాపాన్ని ఒప్పికోలేదు. తత్ఫలితంగా భయంకరమైన వినాశనాన్ని ఎదుర్కోన్నారు. చివరికి మిడతలు వినాశనం నుండి, ప్రస్తుత అణచివేతనుండి యోవేలు దృష్టి ప్రభువు దినము మీదికి మళ్ళింది.

**ప్రభువు దినముచే విమోచన** (2:18-3-21) ప్రభువు దినము మహా శ్రమల మధ్య కాలంలో మొదలై వెయ్యేండ్లపాలన నిత్యత్వం వరకు కొనసాగుతుంది. మహా శ్రమలో చాలామంది యూదులు దేవుని తట్టు తిరుగుతారు. మిడతలు, అష్షూరువారు చేయలేని వినాశనాన్ని మహా శ్రమల కాలంలో ఎరుకోవలసి వస్తుంది. తరువాత ఎన్నడు లేని శాంతి, సమృద్ధి వాగ్ధాన చేయబడుతుంది. వెయ్యేండ్లపాలన నిత్యత్వం వరకు కోనసాగుతుంది. అణచివేతకు గురైనవారికి ఎంతటి శుభప్రదమైన నిరీక్షణయో కదా! ఈనాడు లోకం దేవునికి మరింత దూరమైపోతున్న సమయంలో భవిష్యత్‌లో విడుదల పునరుద్దరణ అనే ఈ ధన్యకరమైన వాగ్ధానమే మన నిరీక్షణ కూడాను.

## యోవేలు సంక్షిప్త వివరణ:

**1 ప్రభువు దినముచే వినాశనం 1:1-2:17**

ఎ) వినాశనం యొక్క లక్షణం 1:1-12

బి) వినాశనానికి ప్రతిస్పందన 1:13-14

సి) వినాశనం దృశ్యం 1:15-20

డి) వినాశనం ప్రవచనం 2:1-11

ఈ) వినాశనాన్ని బట్టి హెచ్చరిక 2:12-17

**2 ప్రభువు దినముచే విడుదల 2:18-3-21**

ఎ) రక్షణ విడుదల 2:18-27

బి) భవిష్యత్ విడుదల 2:28-3-2

# ఒబద్యా : ప్రతీకారం




**శీర్షిక :** రచయిత పేరు

**రచయిత :** ఒబద్యా - దేవుని ఆరాధించేవాడు

**రచన తేది :** క్రీ.పూ. 586-585

**రచన స్థలం :** కనాను

**కాలప్రయాణం :** ఒబద్యా దినము నుండి ప్రభువు రెండవ రాకడ వరకు

**ఎవరికోసం వ్రాయబడింది :** ఏదోమీయులు (అరబ్బువారు)

**ముఖ్య వచనం :** 1:15-7 యెహోవా దినము అన్యజనులందరి మీదికి వచ్చుచున్నది అప్పుడు నీవు చేసినట్టే నీకు చేయబడును. నీవు చేసినదే నీ నెత్తిమీదికి వచ్చును.

**ముఖ్య పదాలు :** "ఏదోము" (9 సార్లు) "నరికివేయబడుట" (3సార్లు)

**ఉద్దేశము :** యూదయ ప్రాంతం వారు ఇబ్బందుల్లో వున్నప్పుడు వారిపట్ల ఏదోమీయులు వ్యవహరించి దానిని బట్టి దేవుని తీర్పును గురించి వారిని హెచ్చరించుట

**అంశము :** ఏదోమీయులకు శిక్షా విధి.

గర్విష్టులైన విశ్వాసులు మరియు అవిశ్వాసులను గురించే బైబులులో కొన్ని తీవ్రమైన పదాలు వాడబడినవి. గర్వం గురించి బైబులో ఎక్కువ భాగం సామెతలు గ్రంథంలో చెప్పబడింది (3:34, 6:16-17, 8:13, 10:17, 11:12, 12:9,15, 13:10, 14:21, 15:5, 10,12,25,32, 16:5, 18-19, 17:19, 18:11-12, 20:6, 21:4, 24, 25:14, 27, 26:5, 12,16, 27:21, 28:11, 25, 29:8, 23, 30:12-13). శరీరం ఎంతో చెడ్డది ఎందుకంటే అన్నీ పాపాలకు మూలమిదే. గర్వం తనమీదే దృష్టి నిలువుకుంటుంది, లూసిఫర్ తరుగుబాటుకు గర్వము మూలము, పరలోకం నుండి త్రోసివెయబడింది అందుకే (యెష. 14:12-25, యెహెజ్కేలు 28:11-19). గర్వం తీర్పును తీసికొని వస్తుంది. అనేక సార్లు మనలో గర్వం లేదనుకుంటాం. ఎందుకంటే గర్వం అనగా ఆలోచన అని అనుకుంటాం. మనం ఇతరులకంటే మంచివారము అనుకోవడము గర్వం. గర్వం అనగా దేవుని ఎదుట

మనకు మనమే గొప్పవారమనుకోవడమే గర్వం. కార్టున్‌లో చార్లీబ్రౌన్ గర్విష్ఠి ఎందుకంటే స్వార్ధపరుడు. తనకు ఏమి లాభం, ఏమి నష్టం, దీని వలన గలిగే ప్రభావం ఏమటని తలంచుటే గర్వం. మనం ఇతరుల కంటే తక్కువ వారమనుకోవడం గర్వమే. ఇతరుల కంటే ఎక్కువ అనుకోవడం కూడా గర్వమే. నాణెమునకు రెండు ముఖాలు. స్వ్యాక్షం, స్వాలంబనము రెండు కూడా గర్వమే, కాబట్టి అది పాపం.

**ఒబద్యా:** గర్విష్టులైన వారికి తీర్పు తీర్చబడునని ఒబద్యా గ్రంథం హెచ్చరిస్తుంది. ప్రవక్తలు గ్రంథాల కాల క్రమం ప్రకారం మొదటి గ్రంథం, లఘు గ్రంథం కూడా ఇదే. ఒబద్యా అనగా 'సేవకుడు' లేదా 'దేవుని ఆరాధించువాడు' . అతని గురించి మరేమి చెప్పబడలేదు. దేశం ఉత్తర దక్షిణ బాగాలుగా విడిపోయాక 100 సంవత్సరాల కాలంలో జీవించాడని తెలుస్తుంది. తన సందేశాన్ని వ్రాయుటకు మొదలు పెట్టిన మొట్ట మొదటి ప్రవక్త ఒబద్యా.

**ఏదోము :** ఒబద్యా ప్రవచించిన దేశం ఏదోము. ఒబద్యా యూదుడైనప్పటికి అన్యులకు రాబోయే దేవుని తీర్పును గురించి చెప్పుటకు పంపబడెను (యోనావలె). ఏదోమీయులు యూదులకు బద్ద శత్రువులు. శత్రుత్వము రిబ్కా గర్భంలోనే మొదలైనది, యాకోబు ఏశావులు ఒకరి మీద ఒకరు పోట్లాడుకున్నప్పటి నుండి (ఆది. 25:20–23). వారి శత్రుత్వం పుట్టినప్పుడే బయలుపరచబడింది (ఆది. 25:24–26). వారిరువురు జ్యేష్ఠహక్కును గురించి పోట్లాడారు. తండ్రి దీవెనలను గురించి పోటిపడ్డారు. వారిరువురు జీవిత కాలం ఘర్షణపడ్డారు. తరువాత తరంలో కూడా ఈ వ్యతిరేకత కొనసాగింది. ఏదో మీయులు మోషేను,యూదులను వారి భూభాగం గుండా వెళ్లినీయలేదు. సౌలు వారితో యుద్ధం చేసెను. దావీదు వారిని ఓడించెను. యూదులతో పోరాడుటకు వారు మోయాబువారితోను, అమ్మోను వారితోను జతకలిపిరి. హేరోదును యూదులు ద్వేషించుటలో ఒక కారణం హేరోదు ఏదోమియుడు. ఈనాడు ఏదోమీయులు అరబ్ వారితో పాలివారు. వారు గర్వంతో నిండి ఉన్నప్పటికీ, రాబోయే దేవుని తీర్పును గురించి వారికి హెచ్చరిక చేయుటకు ఒబద్యా పంపబడెను.

**పాపుల నాశనం:** (1–9వ) యొర్దానుకు తూర్పు దిక్కున కొండ లాంటి కోట వారికి ఉండినందున మాకేమి పర్వాలేదని విర్ర వీగేవారు ఏదోమీయులు. ఈనాడు మనలను కాపాడతారని మిలటరీ, పోలీసుల మీద బరోసా పెట్టుకోవడం తేలికే. అయినప్పటికీ, దేవుడు గర్విష్టులకు ఎదిరించి దీనులకు కృపనిస్తాడు (యాకోబు 4:6, 1పేతురు

5:5). ఇతరులు ఇబ్బందులో ఉన్నప్పుడు వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని ఏదోమీయులు వారిమీద దాడి చేసేవారు. కాబట్టి వారు విత్తినదే కోస్తారు అని దేవుడు సెలవిస్తున్నాడు. ఏదోమీయులు గొప్ప రాజనీతిజ్ఞులు, సలహాదారులు, ప్రభుత్వ అధికారులు. అందుకే వారు గర్విష్టులు. అయితే దేవుని దృష్టిలో వారు మూర్ఖులు. ఎందుకంటే ప్రస్తుతం వారున్న అపాయకరమైన దుస్థితిని వారు ఎరిగిన వారుకారు. ధైర్యశాలులైన సైనికులు పిరికివారుగా పారిపోతారు. ఈ విధంగా ఎందుకు జరుగుతుందని ఒబద్యా సెలవిస్తున్నాడు.

**పాపంయొక్క వివరణ :** (10-14). ఏదోమీయులు ఎంతో క్రూరులు విశేషంగా యూదులపట్ల ఎంతో కఠోరంగా వ్యవహరించేవారు. అవసరంలో వున్న వారిని, ఆపదల్లో వున్న వారిని అసలు పట్టించుకునే వారుకాదు, వారు లోభులు, బలహీనులను గ్రద్ధల్లా పీల్చుకునే వారు. వారు గర్విష్టులు ఎప్పుడు తనునుగురించే ఆలోచించుకునేవారు.

**తీర్పు దినము :** (15-21) రాబోయే తీర్పు చెడ్డది గాని తరువాత వచ్చే తీర్పు ఎంతో తీవ్రమైనది. ప్రభువు దినమున (ఆర్మీగిద్దోను) యుద్ధంలో వారు పూర్తిగా నాశనమగుదురు. కరుణించి క్షమించమని కోరి ఆయన యొద్దకు వచ్చువారికి పునరుద్ధరణ సమయమిది. వెయ్యేండ్ల పాలన ఇది. యూదులు పునరుద్ధించబడి వర్థిల్లుదురు. వారు పోగుట్టుకున్నవాటిని తిరిగి పొందుదురు. దేవుని బిడ్డలకు వ్యతిరేకంగా వ్యవహరించడం అంత తెలివిగల పని కాదు.

ఈ గ్రంథం నుండి సందేశం స్పష్టమే: మనము ఏమి విత్తుతామో దానినే కోస్తాము. పాపాన్ని అనుసరించి విత్తితే దాన్నే కోస్తాము. రక్షణ కోసం దేవుని వైపు మరలక స్వార్థపూరితంగా జీవించేవారు తీర్పుకు గురౌతారు.

ఓబద్యా సంక్షిప్త వివరణ :

**1. పాపుల నాశనం 1-9**

ఎ) డంభము 1-5

బి) మోసము 6-7

సి) పిరికితనం 8-9

**2. పాపంయొక్క వివరణ 10-14**

ఎ) బలాత్కారం 10

బి) నిర్లక్ష్యం 11-12

సి) లోభం 13-14

**3. తీర్పు దినము 15-21**

ఎ) శిక్షా విధి 15-16

బి) పునరుద్ధరణ 17-18

సి) తిరిగి సమకూర్చుట 19-21

# యోనా : విధేయత




**శీర్షిక :** యోనా (రచయిత పేరు)

**రచయిత :** యోనా అనగా "పావురము"

**రచన తేది :** క్రీ.శ. 810

**రచన స్థలం :** నీనివే

**కాల పరిమాణం :** క్రీ.పూ. 810లో కొన్ని మాసాలు ఎవరికోసం వ్రాయబడింది. నినివే, అ...రు వారికోసం

**ముఖ్య వచనం :** 3:10 – "ఈ నినెవే వారు తమ చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తప్తుడై వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడుచేయకమనెను"

**ముఖ్య పదం:** సిద్ధపరచెను (4 సార్లు) గాలిని తుఫానును 1:4, మత్స్యము 1:17, పురుగు 4:6; సొరచెట్టు 4:7 తూర్పుగాలి 4:8

**ఉద్దేశము :** అన్యజనులపట్ల దేవుని ప్రేమను చూపించుట అలాగే అవిధేయులైన సేవకులతో ఆయన ఎలాగు వ్యవహరిస్తాడో చూపుట.

అంశం : దేవుని పునరుత్థాన బలం సమస్తాన్ని జయిస్తుంది.

నీవు ఎప్పుడైన గుణపాఠాన్ని కఠినమైన పరిస్థితులలో నేర్చుకున్నావా? మన మందరం అలాంటి అనుభవాన్ని కలిగివున్నామని కచ్చితంగా నాకు తెలుసు. యోనా కూడా ఈ అనుభవం గుండా వెళ్ళెను. కొన్ని ముఖ్యమైన కథలు వాటి ప్రభావాన్ని కోల్పోతాయి. ఎందుకంటే వాటిని గురించి మనకు బాగా తెలుసు గనుక. మన బిడ్డలకు వాటిని నేర్పిస్తాం, వారు కూడా బాగా గుర్తుపెట్టుకునే వీలుంది. ఎందుకంటే అర్థం, ప్రాముఖ్యత విషయాలలో కూడి ఉంటాయి. నీకు అసలు యోనా గురించే తెలియదన్నట్లు గా భావించి తాజాగా మరోసారి యోనా గ్రంథాన్ని చదువుము. అప్పుడు ఎంతో తాజా సమాచారం దొరుకును.

**యోనా పారిపోవుచున్నాడు** (1 అధ్యాయము) యోనా ఇశ్రాయేలు దేశము నుండి వచ్చాడు. దేవుడు నేనెవెకు పొమ్మన్నాడు. నినెవె పట్టణం అష్షూరు దేశానికి

ముఖ్యపట్టణం. అష్షూరు దేశం బహు దుర్మార్గమైన, క్రూరమైన దేశం. యోనా కాలంలో అష్షూరు వారి ప్రక్కన ఉన్న దేశాలన్నింటిని జయించుతూ విస్తరించారు. ఇశ్రాయేలు దేశాన్ని కూడా జయించుటకు ప్రయత్నిస్తున్నారు. తన చిన్నతనంలో అష్షూరు వారు ఇశ్రాయేలు దేశాన్ని నాశనం చేయడం చూశారు. అనేకమంది స్నేహితులు, బంధువులు, తన తల్లిదండ్రులు సహితం చనిపోయి ఉంటారు. అందుకే యోనా దేవుడు నినెవెకు వెళ్ళమంటే వెళ్ళక వేరేప్రాంతానికి వెళ్ళెను. తన కోపం, క్షమాపణరాహిత్యాన్ని బట్టి దేవునికి అవిధేయుడైనాడు. పగ తీర్చుకోవాలనుకున్నాడు. నినెవె వారికి క్షమాపణ దక్కకుండా చేయలనుకున్నాడు. హృదయం ఎంత కాఠిన్యతను సంచరించుకుందంటే ఆ సమయంలో కూడా నిద్రపోగలిగాడు. దేవుడు తనను క్రమశిక్షణలో (శిక్షించడం కాదు) పెడుతున్నాడని తెలుసు. నావికులు అయిష్టంగానే యోనాను ఎత్తి సముద్రంలో పడవేయగానే తుఫాను అగిపోయింది. వారు దేవుని మహిమపరిచారు. నావికులకు సాక్ష్యం చెప్పలేదు గాని ఏలాగైనా దేవునికి మహిమ కలిగింది.

**యోనా ప్రార్థిస్తున్నాడు** (2 అధ్యా) : యోనా సముద్రంలో పడవేయబడగానే ప్రార్థించడం ఆరాంభించెను. 2:1-6లో మనం చూస్తే చనిపోతున్నాను అని యోనాకు తెలిసిపోయింది. పెద్ద చేప అతనిని మ్రింగి వేసినప్పటికీ, చేపకడుపులో ఇంకా సజీవంగానే ఉన్నాడు. బహుశా అతని తల నీటిప్రభావంలో ఉండి ఉంటుంది. తిమింగళం మ్రింగి వేస్తున్నది. అంతా అయిపోయిందనికున్నాడు. అప్పుడు తన పాపాన్ని ఒప్పుకున్నాడు. తారువాత అతడు చనిపోయాడు. మూడు రోజుల అనంతరం తిమింగలం అతని ఒడ్డున కక్కివేసింది. దేవుడు అతని తిరిగి బ్రతికించెను. యేసు ఈ ఘటనను తన మరణ పునరుత్థానాలకు సాదృశ్యంగా వాడెను (మత్త. 12:39-40). తాను తిరిగి బ్రతికినప్పుడు, దేవుని స్తుతించి ఆయన చెప్పినట్లు చేయుటకు పూనుకున్నాడు. నినెవెకు సహితం వెళ్లుటకు సిద్ధమైయ్యాడు. దేవుడు యోనాకు మరో అవకాశమిచ్చెను.

**యోనా ప్రకటిస్తున్నాడు** (3 అధ్యా) 500 మైళ్లు (ఒక నెలరోజులు) ప్రయాణించాక, నినెవె చేరుకున్నాడు. దానిగుండా నడిచి వెళ్లుటకే 3 రోజులు పట్టింది పెద్ద పట్టణం ఆ పట్టణస్తులు గర్విష్టులు,దుర్మార్గులు, కఠినులు, యోనా పశ్చాత్తాపాన్ని గురించి ప్రకటించలేదు, దేశం కనికరాన్ని గురించి ప్రకటించలేదు - "నలబై రోజులలో

నినెవె నాశనం కాబోతుంది" అని మాత్రమే ప్రకటించెను. ఇంకా 39 రోజుల సమయం ఉండగానే, మరునాడే ప్రజలు పశ్చాత్తాపపడడం ఆరంభించారు. మత్స్యం కడుపులో మూడుదినాలు ఉండడం వలన వెంద్రుకలు రాలిపోయి, చర్మం నున్నగా మారిపోయింది. దేవుడు పాపానికి తీర్పు తీర్చినప్పటికీ, పశ్చాత్తాపడిన వారిని పునరుద్ధరించాడనుటకు యోనా ఒక నిదర్శనం. అతని సందేశం అగ్నిలో ప్రబలిపోయింది. రాజు సహితం పశ్చాత్తాపపడ్డాక, ప్రజలందరు, పశువులలో సహా పశ్తాప్తపపడ్డారు ప్రజలందరు, ప్రజలందరు, పశువులలో సహా పశ్చాత్తపడ్డారు. అది అంతకు ముందున్నెడు జరుగని ఉజ్జవం.

**యోనా నేర్చుకొంటున్నాడు** (4అధ్యా). దేవుడు ఇప్పటికైనా నీనివె వారిని నాశనం చేస్తాడని, మనసులో అనుకున్నాడు. నీనివె వారు పశ్చాత్తాపడరు, దేవుడు వారిని క్షమించడం చూసి యోనా కడుపు మండిపోయింది. నలభైరోజుల తారుమారు ఇక నీనివె నాశనం అవబోతుంది అని కన్నులారా చూచుటకు ఒక కొండ మీదా ఎక్కి కనిపెడుతున్నాడు. దేవుడు ఒక సొర చెట్టును ఎర్పరచి అతనికి కలిగిన ప్రేమ పోగొట్టుటకై అది పెరిగి యోనా తపపైగా నీడ నిచ్చునట్లు చేసెను. ఆ సొర చెట్టను ఒక పురుగు తినివేయగా అది ఎండిపోయెను, నీడలేకుండా ఆయెను. నీడలేకుండా పోయినందుకు దిగులు చెంది చనిపోవను కున్నాడు. అక్కడ ఎంతటి స్వార్ధపరుడో దేవుడు ఈ విధంగా చేసెను. నినెవె ను గురించి అతడు పట్టించుకోలేదు కేవలం తన స్వార్ధం కోసమే చూశాడు. సమస్తం దేవునికి విధేయత చూపాడు గాని యోనా మాత్రం దేవునికి అవిధేయుడైయ్యాడు. తుఫాను, గాలి, నావికులు చేసిన బీటి, నావికులు, సొరచెట్టు, చేప, నినెవె వవరు, పురుగు, తూర్పుగాని. దేవునికి భయపడుతున్నానని చేప్పిన యోనా తప్ప అన్నియు, అందరునూ దేవునికి లోబడ్డారు, లోబడినవి. (1:9).

యోనా విషయంలో కూడా కథ సుఖాంతమైనట్లుగా నాకు అనిపించింది. తన స్వార్ధపు ఆలోచనలకు చనిపోయి, పశ్చాత్తాపపడి, పరణతి చెందాడనిపిస్తుంది. నినెవె విడిచి వెళ్లాక జరిగిన దానిని వ్రాసి ఇతరులకు తెలియజేశాడు. అయితే నీనెవె వారి విషయంలో కథ. సుఖాంతం కాలేదు. వారు మరల ఇశ్రాయేలు దేశాన్ని ఆక్రమించునేందుకు ప్రయత్నం చేశాడు. దేవుడు ఇశ్రాయేలును క్రమశిక్షణలో పెట్టాలనుకున్నాడు గనుక వారిని అష్షూరు సామ్రాజ్యానికి చెపరట్టడుటకు

అనుమతిచ్చెను. యోనా నీనెవెకు వెళ్లిన వందేండ్లకు నహూమును అదే సందేశంలో పంపించెను. ఈ సారి పశ్చాత్తాపం కలుగలేదు, బబులోను వారిచే నినెవె నాశనం అగుటకు దేవుడు అనుమతిచ్చెను.

**యోనా గ్రంథం సంక్షిప్త వివరణ**

**1. యోనా పారిపోవుచున్నాడు** (దేవునికి దూరంగా)

ఎ) కారణం - 1:1-2

బి) ఎటూ - 1:3

సి) ఫలితం - 1:4-17

ఎ) నావికుల ఫలితం 1:4-11

బి) యోనా ఫలితం 1:12-17

**2. యోనా ప్రార్థించుచున్నాడు** 2 అధ్యా (దేవుని వైపు తిరిగివచ్చుట)

ఎ) ఒప్పుకోలు 2:1-6

బి) స్తుతి 2:6-8

సి) పశ్చాత్తాపం 2:9

డి) జవాబు 2:10

**3. యోనా ప్రకటిస్తున్నాడు (దేవునితో) 3**

ఎ) ఆజ్ఞ 3:1-3

బి) సందేశ సారం 3:4

సి) పర్యవసానాలు 3:5-10

**4. యోనా నేర్చుకుంటున్నాడు (దేవునికంటే ముందు)**

ఎ) ఫిర్యాదు 4:1-3

బి) పాఠ్యాంశం 4:4-11

# ఆమోసు : లెక్క అప్పజెప్పుట




శీర్షిక : ఆమోసు

రచయిత : ఆమోసు – "భారం మోయువాడు"

రచన తేది : క్రీ.పూ. 810 – 785

రచన స్థలం: ఇశ్రాయేలు (ఉత్తర భాగం)

కాలపరిమాణం : అమోసు రోజునుండి నిత్యత్వం వ

ఎవరికోసం వ్రాయబడింది : ఇశ్రాయేలీయులకు

ముఖ్య వచనాలు : 4:11–12 – "దేవుడు సొదమ గొమొఱ్ఱాలను బోర్లబోసి నాశనము చేసినట్లు నేను మీలో కొందరిని నాశనము చేయగా మీరు మంటలో నుండి తీయబడిన కొరవులైనట్లు తప్పించుకొంటిరి, అయినను మీరు నా తట్టు తిరిగిన వారు కారు, ఇది యెహోవా వాక్కు, కాబట్టి ఇశ్రాయేలీయులారా, మీ యెడల నేనీలాగునే చెయుదును గనుక ఇశ్రాయేలీయులారా, మీ దేవుని సన్నధిని కనబడుటకై సిద్ధపడుడి :

ముఖ్య పదం – "అతిక్రమము" (12 సార్లు)

ఉద్దేశము : అనేక పాపముల నుండి వైదొలగి పశ్చాత్తాప పడండి లేదా తీర్పును ఎదుర్కొండి అని ఇశ్రాయేలు వారిని హెచ్చరించుట

అంశం : పాపంపై దేవుని తప్పించుకోలేని తీర్పు.

"అలాగు నాకెప్పుడు జరుగదు" అని ఎంతో తరచుగా మనం అనుకుంటాము. నేను నా చిన్నప్పుడు ఇల్లు కాలిపోవడం ఇతరులకే సంభవిస్తుంది వాకు కాదనుకునేవాన్ని. ఒక సారి నా గది అగ్నికి అహుతైపోయినప్పటినుండి నెనెప్పుడు అలాగు అనుకోవడం లేదు. ఇతర విషయాలను తలంచుకుంటే నాకు భయం వేస్తుంది.

ఇశ్రాయేలు వారు (ఉత్తర భాగం) కూడా దేవుని తీర్పు తమ మీదికి ఏన్నటికి రాదనుకున్నారు. మేము దేవుని ప్రజలం, అరాధించేవారం, ఆర్థికంగా పుష్టిగా ఉన్నాము, సమృద్ధిని అనుభవిస్తూ సంతోషంగా జీవిస్తున్నాం, బలమైన సైన్యం ఉంది మాకేమి పర్వాలేదనుకున్నారు.

ఆమోసు : యెరూషలేముకు సమీపగ్రామంలో జీవించువాడు, దేవుని తీర్పును గురించి హెచ్చరించుటకు ఇశ్రాయేలు దేశానికి పంపబడెను. మేడిపండ్లను ఏరుకునే పల్లెటూరి వాడు, అలాంటి సందేశాన్ని చేరవేయుటకు ఏ మాత్రం సరితూగువాడుకాడు. అయితే దేవుడు చేయమన్నట్లు చేయుటలో నమ్మకమైనవాడు. అష్షూరు వారు పోరాట పటిమ గల వారు, ఆక్రమించుకొనుటకు ఉవ్విళ్లూరువారు. వారి ప్రపంచాన్ని ఏలాలనే లక్ష్యంతో ముందుకు సాగిపోయే కౄరులు, కఠిన హృదయాలు. ఇశ్రాయేలు దేశం ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మికంగా చచ్చుబడిపోయింది. విగ్రహారాధనకు మ్రొగ్గుచూపి బంగారు దూడను చేసికొని ఆరాధించడం చేస్తున్నారు. సృష్టికర్తయైన దేవుని ప్రక్కకు పెట్టారు. అందుకు దేవుడు ఎంతో కోపగించుకున్నాడు. "యెహోవా సీయోనులో నుండి గర్జించుచున్నాడు" (1:2) నాశనం తెచ్చుటకు కనిపెట్టుకొని వున్న గర్జించు సింహంవలె దేవుడున్నాడు.

1. ప్రవక్త జాగురూకత: (1-2) నీవు న్యాయస్థానంలో ఉన్నావనుకొన్నవా. పాపంలో మునిగితేలుతున్న జాతిని దేవుడు దోషులుగా నిందిస్తున్నాడు. వారిమీద దేవుడు శిక్షాతీర్పును ప్రకటిస్తున్నాడు. దమస్కు, గాజా, తైరే, ఏదోము, అమ్మోను, మోయాబు. ఈ దేశాలన్నియు వారి శత్రువులు గనుక వారి మీద దేవుని తీర్పు వారికి ఎంతో ఇష్టం. అయితే వారి పాపాలను బట్టి దేవుడు వారికి తీర్పు తీరుబోవుచున్నాటంటే మాత్రం వారికి నచ్చలేదు.

2. ప్రవక్త స్వరము : (3-6) ఆమోసు రెండవ సందేశము (3 అధ్యా న్యాయస్థానంలో కొనసాగుతుంది. ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా వ్యాజ్యం వేయబడింది. వారు దేవునితో నిబంధనను మూరారు. ఆయనకు నమ్మకంగా ఉంటామని అయననుప్రేమించి విధేయత చూపుతామని వాగ్దానం చేశారు. సాక్ష్యులు పిలువబడ్డారు. అష్డోదు, ఐగుప్తు వారు ఇశ్రాయేలు వారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారు. ఇశ్రాయేలు వారు దేషులని నిర్ధారించబడింది, శిక్ష ప్రకటించబడింది. వారి బలమైన సైన్యం ఓడిపోయితుంది, అనేకులు చంపబడును.

మూడవ సందేశము (4 అధ్యా): వారు చేసిన పాపాల ఒక్కక్కటి వివరించబడింది. స్త్రీలు కామాతప్తులై నిలాసాలతో తేలియాడారు. 'క్రొవ్విన ఆవులు' అని వారిని పేర్కొన్నారు. అందరు బాహ్యంగా దేవుని ఆరాధిస్తున్నాము అన్నట్లు నటించారు. వారు కేవలం ఆచారంగానే పాటిస్తునారు. వారి జీవితాలలో దేవునికి

స్థానం లేదు.

దేవుడు ప్రజలకు హెచ్చరించుటకు ప్రయత్నించెను. అయితే వారు ఎంతో కఠినులు, ఆయన వైపు మల్లా మరలి రావాలని దేవుడు వారికి, కరువుకాటకులను, పంటనష్టాన్ని ఓటమిని చవిచూపించాడు, అయినా వారు దేవుని తట్టు తిరుగకపోయిరి.

నాలుగవ సందేశము (5-6) - సమాధి రోదన లాంటిది. ఇశ్రాయేలు తప్పక నాశనం కాబోతుందని ఆమోసుకు తెలుసు, అయితే కోరిన వారికి క్షమాపణ, పునరుద్ధరణ ఇంకా అందుబాటులో ఉంది. అయిదే దేశం విషయాలో ఇప్పటికే ఆలస్యమైంది. తీర్పు తప్పక రోబోవుచున్నది.

3. ప్రవక్త దర్శనాలు : (7-9 అధ్యా). సందేశాలు అయిపోయాయి. తీర్పు ఎలాగుంటుందో వివరించబడింది. సమస్తాన్ని నాశనం చేయుటకు విడుదల దండును పంపించెదనని దేవుడు సెలవిచ్చెను అయితే ఆమోసు కనికరించమని ప్రాధేయపడగా దేవుడు సమ్మతించెను. గొప్ప అగ్నిచేత దేశాన్ని నాశనం చేస్తానని చేబుతాడు. యూదులు దేవని మాటలను ఆమోసు చెబుతుండగా వినుటకు ఇష్టపడలేదు. నీవు నోరుమూసికొని టంటికి పొమ్మన్నారు. వారు అతిగా మక్కిన పండులాంటివారు (8) దేనికి పనిరాదు అది,పారవేయబడును. బయటికి బాగానే కనబడినప్పటికీ లోపల క్రుళ్లిపోయి ఉంటుంది. నీతిమంతుడైన దేవుడు దానిని ప్రకటించగా అది జరిగితీరుతుంది.

ఇంకా, మిగతా ప్రవక్తలవలె, కేవలం నిరాశ నిష్పృహలతో ముగించడం లేదు. ఎల్లప్పుడు ఇంకా నిరీక్షణ ఉంది. యూదులు బంగారమైన భవిష్యతన్ను కలిగి దానికి సంతోషంతో జీవిస్తారు. మెస్సయా దావీదు సింహాసనం మీద కూర్చొని పాలిస్తాడు. అప్పటి వరకు .....

ఆమోసు సంక్షిప్త వివరణ

పరిచయము (తీర్పు) 1:1-2

1. ప్రవక్త జాగురూకత (ప్రచనాలు) 1-2

దమస్కు, ఫిలిస్తీయా, తూరు, ఏదోము, అమ్మోను, మోయాబు, యూదయ, ఇశ్రాయేలు

గురించిన ప్రవచనాలు.

2. ప్రవక్త స్వరము (సందేశాలు) 3-5

ఎ) ఆధిక్యత కొట్టి వేయబడింది (ప్రస్తుత) -3

బి) వికృతం వివరించబడింది (గతం)

సి) శిక్ష ప్రకటించబడింది (భవిష్యత్) 5-6

3. ప్రవక్త యొక్క దర్శనాలు (దర్శనాలు) 7-9

ఎ) మిడతలు 7:1-3

బి) అగ్ని 7:4-6

సి) మట్టపు గుండు 7:7-12

డి) బాగా పండిన పండు 8

ఈ) తప్పుడు బలిపీఠం 9:1-10

ముగింపు : (నిరీక్షణ) 9:11-15

# హోషేయ : నమ్మకమైన ప్రేమ




**శీర్షిక :** హోషేయ (రచయిత పేరున)

**రచయిత :** హోషేయా – "యెహోవాయే రక్షణ"

**రచన తేదీ :** క్రీ.పూ. 785–725

**రచన స్థలం :** ఉత్తర భాగం ఇశ్రాయేలు

**కాలపరిమాణం :** క్రీ.పూ. 785–725

**ఎవరికోసం వ్రాయబడింది** – ఇస్రాయేలీయులకు (ఉత్తరభాగం)

**ముఖ్య వచనం 3:1** – "మరియు యెహోవా నాకు సెలవిచ్చినదేమనగా – ఇశ్రాయేలీయుల ద్రాక్షపండ్ల ఆడలను కోరి ఇతర దేవతలను పూజించినను యెహోవా వారిని ప్రేమించినట్లు, దాని ప్రియునికి ఇష్టురాలై వ్యభిచారిణియగు దాని యొద్దకు నీవు పోయి దానిని ప్రేమించుము"

**ముఖ్యపదాలు :** "ప్రేమ" "ఆధ్యాత్మిక వ్యభిచారం" (14సార్లు)

**ఉద్దేశము :** దేవుడు తన అపనమ్మకమైన 'బాధను' శిక్షిస్తాడు తరువాత ఆమెను దీవెనకరమైన స్థానంలో పునరుద్ధిరిస్తాడు అని ప్రకటించుట

**అంశం :** పాపం, అవిశ్వాసంతో వారు జీవిస్తునప్పటికీ తన ప్రజలు పట్ల దేవుడు నమ్మకమైన ప్రేమను చూపుట.

**వ్యభిచారిణియైన భార్య నమ్మకమైన నమ్మకమైన భర్త :** (హోషేయా 1–3). హోషేయా గ్రంథం ఎంతో విచారకరమైన ప్రేమ కథతో ప్రారంభమవుతుంది. దేవుని ప్రవక్తయైన హోషేయా దేవుని సందేశానికి నమ్మకంగా జీవిస్తాడు. తన ప్రజలకు దేవుని దృశ్యశ్రావణ సమాజాన్ని అందించే ప్రవక్త సాక్షి హోషేయా

గొమేరు అనే స్త్రీని వివాహం చేసుకొనుమని దేవుడు హోషేయాతో చెబుతాడు, దేవునికిని మరియు గోమేరుకును ఎంతో నమ్మకంగా ఉన్నాడు హోషేయా. గాని గోమేరు మాత్రం నమ్మక ద్రోహం చేసింది.ఆమె వేరే పురుషునితో సంబంధం పెట్టుకుంది. ఆమెకు పుట్టిన పిల్లలు సహితం హోషేయకు చెందిన వారు కారని కొంత మంది బైబిల్ పండితుల వాదం. ఆమె ఆ విధంగా వ్యభిచారంలో జీవిస్తుండగా బానిసగా బజారులో అమ్ముడుపోయింది. హోషేయా ఆ విషయాన్ని తెలుసుకొని

కొన్నవాడికి డబ్బులు కట్టి ఆమెను విడిపించి తిరిగి ఇంటికి తీసుకొని వస్తాడు. ఇది ఎంతో విచారకరమైన మనస్సును కదిలించివేసే కథ. ఈ కథలోని భావాన్ని యూదులు గ్రహించకుండా ఉండలేక పోయిరి.

**వ్యభిచార జాతి మరియు నమ్మకమైన దేవుడు -** (హోషేయ 4-14) హోషేయ 4-7లో దేవుడు పరిశుద్ధుడు, ఆయన పాపాన్ని ద్వేషిస్తాడు. గోమేరును ఇశ్రాయేలతో పోల్చి చూపడం జరిగింది (ఉత్తరాన వున్న పది గోత్రాల వారు) గోమేరు హోషేయకు ఎలాగు భౌతికంగా భార్యనో అలాగే ఇశ్రాయేలు దేవునికి ఆధ్యాత్మిక భార్య, గోమేరు భౌతికంగా ఏ విధంగా తన భర్తను విడిచి పరపురుడునితో వ్యభిచారం చేసింది అత్యుత్సహంగా విగ్రహాలను దేవుని స్థానంలో పెట్టి దేవునితో వారి కున్న ఏ విధమైన సంబంధాన్ని ఇష్టపూర్వకంగా తిరస్కరించారు ఇశ్రాయేలీయులు. పిల్లలను బలి ఇస్తూ, వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తూ యూదులు బయలు దేవతను ఆరాధించిరి. అయినా దేవుడు వారికి నమ్మకంగా ఉండెను. అయితే వారు ఆయన ప్రేమను విసర్జించి విగ్రహాల తట్టు తిరిగారు. గోమేరు వలె వారు విశ్వాసఘాతుకులైరి, కృతజ్ఞత హీనులైరి మరియు వ్యర్థులైరి. ఆ విధంగా వారి పేరు ప్రఖ్యాతలు, వారి ఆరోగ్యం దెబ్బతింది. వారి కేవలం భౌతిక విషయాలపట్ల శ్రద్ధ చూపారు గాని అది వారిని సంతృప్తిపరచలేదు, వారు తన తన ప్రియులచే తృణీకరింపబడ్డారు ఇశ్రాయేలీయులు గోమోరు వలే నిస్సహాయ స్థితికి చేరుకున్నారు. విడుదల కలుగాలంటే వారికంటే బలవంతుడైన వాడినుండే వారికి కలగాలి.

హోషేయ 8-10 లో, దేవుడు న్యాయవంతుడు ఆయన పాపానికి తీర్పు తీర్చుతాడు అని మనం చూస్తాం. దేవుని సందేశాన్ని చూపించుటకు ఈ సారి కూడా దృశ్య మాధ్యయాన్ని వాడెను. చనిపోయే వ్యక్తి భవిష్యత్ లేదని చూపిస్తాడు మండుచున్న అగ్ని సమస్తం కాలి బూడిదగునని చూపిస్తుంది. తిరిగి లేవని అప్పము రుచిలేని యూదా మతాన్ని చూపిస్తుంది, మోసకరమైన బాణము నమ్మలేమని సూచిస్తుంది. సంతోషరహిత పాత్ర తన ప్రజలను బట్టి దేవుడు సంతోషించుటలేదు అని సూచిస్తుంది. మతి మరిపు సేవకుడు దేవునికి యూదులు ఏ విధంగాను పనికిరారు అని సూచిస్తాడు. ఇశ్రాయేలు దేవుని యెదుట దోషి అని అవన్నియు సూచిస్తున్నాయి. ఇంకా దేవుడు ఎంతో ఓపికతో, పశ్చాత్తాపానికి సమయమిస్తూ తన తీర్పును వాయిదా వేస్తూ ఉ న్నాడు. అయితే దేవుడు న్యాయవంతుడు కాబట్టి అని త్వరలో లెక్క చూపి తగిన

విధంగా తీర్పు తీర్చును. మొత్తం దేశానికి ఇది ఎంతో ఆలస్యమైనప్పటికీ, వ్యక్తులు పశ్చాత్తాపంతో దేవుని వైపు దేవుని క్షమాపణను, దయను పొందవచ్చును.

ఆఖరు.. హోషేయ 11-14లో దేవుడు ప్రేమగలవాడు - పాపిని కరుణిస్తాడు అని మనం చూడగలము. మిగతా ప్రవక్తలవలె హోషేయా కూడా నిరీక్షణతో తన సందేశాన్ని ముగిస్తాడు. శిక్ష తరువాత ఆదరణ, ఓదార్పు ఉంటుంది. భవిష్యత్‌లో శాంతి, విడుదల రాబోవుచున్నది.

చివరిసారిగా హోషెయా పశ్చాత్తాపపడి దేవుని వైపు మరలమని ప్రాధేయపడుతూ తన సందేశాన్ని ముగిస్తున్నాడు. హోషెయా గోమేరుకు చేసినట్లే దేవుడు ఇశ్రాయేలీయులను క్షమించి పునరుద్ధరిస్తాడు. హోషెయ అనగా "దేవుడే రక్షణ" యెహోషువ అనగా అదే అర్థం. హెబ్రీ భాషలో రెండు పేర్లు ఒకటే. హోషెయ నమ్మకమైన ప్రేమకు సాదృశ్యం. తనకు చెందిన దానిని తిరిగి కొనుక్కున్నాడు హోషెయా - గోమేరును. మనతో దేవుడు కూడ అలాగే చేశాడు. ఈ ఇద్దరు తమ భార్యలను ప్రేమించారు, వారు పాపంలో ఉన్నప్పటికినీ, వారు విశ్వాసఘాతకులైనప్పటికీ, వీరు నమ్మకంగా ఉన్నారు. తన ప్రియురాలు దారితప్పి తిరిగినప్పుడు, వారిని తృణీకరించక ఎంతో మదనపడి తిరిగి వారిని చేర్చుకున్నారు. క్షమించుటకు, పునరుద్ధిరించుటకు వారు ఎంతో సిద్ధంగా ఉన్నారు. పునరుద్ధరించాక వారితో అన్యోన్య సంబంధాన్ని అనుభవించుటకు ఎంతో ఆశతో ఎదురుచూశారు. హోషేయ గోమేరుతో, దేవుడు ఇశ్రాయేలీయులతో (వెయ్యేండ్ల పాలనలో) అది భవిష్యత్ నిరీక్షణ, చివరికి ఓదార్పు కలుగును. ఒకరోజు ఒక బాలుడు అడవిలో తప్పిపోయెను. ఎలాగో అలాగు ఇంటికి చెరుకున్నాడు గాని గూనలో దాక్కున్నాడు. ఎందుకంటే ఆలస్యమైనందుకు ఇంట్లో వారు కోప్పడతారని భయపడ్డాడు. తల్లి దండ్రులు రాత్రంతా అడివిలో వెదికారు, వాడిని వారు ఆ విధంగా ప్రేమించారుగనుక. ఈ విషయం ఆ పిల్లవాడు గ్రహిస్తే తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టేవాడు కాదు. మన విషయంలో దేవునితో మన వ్యవహారం కూడా అలాంటిదే. ఆయన అతృతతో మనలను అయనతో పునరుద్ధరించుకోవాలనని ఇష్టపడుచున్నాడు. అయితే మనం ఆయనకు దూరంగా ఉండేందుకే ఇష్టపడుచున్నాము.

## హోషేయా సంక్షిప్త వివరణ:

**1. వ్యభిచారిణియైన భార్య మరియు నమ్మకమైన భర్త** (హోషేయ, గోమేరు) 1-3

(సాదృశ్య వివరణ - తప్పిపోయిన భార్య)

ఎ) పాపము : గోమేరు కాలుష్యం 1

బి) తీర్పు : గోమేరు శిక్ష 2

సి) కనికరము : గోమేరు క్షమాపణ 3

**2. వ్యభిచారిణియైన జాతి మరియు నమ్మకమైన దేవుడు** (దేవుడు, ఇశ్రాయేలు) 4-14)


(సందేశాలు, అధ్యాత్మిక సత్యం - తప్పిపోయిన ప్రజలు)

ఎ) పాపము : ఇశ్రాయేలు కాలుష్యం 4-7

బి) తీర్పు : ఇశ్రాయేలు శిక్ష 8-10

సి) కనికరము : ఇశ్రాయేలు క్షమాపణ 11-14

# యెషయా : దేవుడే రక్షణ




**శీర్షిక :** యెషయా

**రచయిత :** యెషయా – "యెహోవాయే రక్షణ"

**రచన తేది:** క్రీ.పూ. 722–681

**రచన స్థలం :** యూదయ

**కాలపరిమాణం :** యెషయా కాలం నుండి నిత్యత్వం వరకు (ఐదుగురి రాజుల పాలన)

**ఎవరికోసం వ్రాయబడింది** : దక్షిణ రాజ్యం యూదయ

**ముఖ్యవచనం :** 6:1–3 – "రాజైన ఉజ్జయా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనము... ప్రభువు ఆసీనుడై యుండగా నేను చూచితిని, ఆయన చొక్కాలు అల.... దేవాలయము నిండుకొనెను. ఆయనకు పైగా సెరుపులు నిలిచియుండిరి, ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండెను. ప్రతి వాడు రెండు రెక్కలతో తన ముఖమును రెండింటితో తన కాళ్లను కప్పుకొనుచూ రెంటితో ఎగురుచుండెను. వారు – సైన్యముల కధిధపతి యగు యెహోవా – పరిశుద్ధుడు, పరిశుద్ధుడు పరిశుద్ధుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరములో గాన ప్రతిగానములు చేయుచుండిరి"

**ముఖ్య పదము :** "ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు" 25 సార్లు,"తీర్పు / న్యాయమూర్తి 52 సార్లు

"ఆదరణ" 18 సార్లు

**ఉద్దేశము :** అంతరంగంలో ప్రేమ మరియు విధేయత వైఖరి లేకుండా బాహ్యంగా మతపరమైన క్రియలు తీర్పును తీసుకొని వస్తారు.

**అంశం :** దేవుడు పరిశుద్ధుడు, మానవుడు కాడు. కాబట్టి పాపాన్ని ఒప్పుకొని, విడిచిపెట్టకపోతే తీర్పు తప్పక వచ్చును.

**పాత నిబంధన ముఖ్యంగా మూడు బాగాలుగా విభజింపబడింది** : చరిత్ర (ఆదికాండం నుండి ఎస్తేరు వరకు). పద్యకావ్యం (యోబు నుండి ప్రసంగి) మరియు

ప్రవక్తలు (యెషయా నుండి మలాకీ వరకు). ప్రవచన గ్రంథంలో పెద్ద గ్రంథం ముందుగా కూర్పబడింది – పెద్ద ప్రవక్తతలు యెషయా, దానియేలు) తరువాత చిన్న ప్రవక్తల గ్రంథాలు, యెషయా గ్రంధం ప్రవక్తల గ్రంథాలలో మొదటిగా కూర్పబడింది. ఎందుకంటే వ్రాయబడిన కాలాన్ని బట్టి గాక ఎక్కువ అధ్యాయాలు కలిగిఉండి ప్రాముఖ్యమైన అంశాలు అందులో ఉన్నందున ఆ విధంగా కూర్చడం జరిగింది. బైబిలులో 66 గ్రంథాలు ఉన్నట్టే యెషయా గ్రంథంలో కూడా 66 ఆధ్యాయాలు ఉన్నవి గనుకనే యెషయా గ్రంథాన్ని "చిన్న బైబిలు" అని అంటారు. యెషయా ఒక్కడే 'రక్షణ' అనే మాటను 26 సార్లు వాడెను. మిగతా ప్రవక్తలు అందరూ 7 సార్లు మాత్రమే వాడారు. యెషయా గ్రంథంలో యేసును గురించి, రక్షణను గురించి చెప్పబడింది. 39 అధ్యాయాలు మానవుని శిక్షావిధిని గురించి చెబితే, చివరి 27 అధ్యాయాలు దేవుని ఓదార్పును గురించి, మానవ విమోచనకోసం ఆయన చేసిన ఏర్పాటును గురించి చెబుతాయి. నిజంగా యెషయా అంత విశేషమైనది.

**శిక్షావిధి (1–39** దక్షిణ రాజ్యమైన యూదయమీదికి దేవుని తీర్పు రాబోవుచున్నదని ప్రవచిస్తూ ఈ గ్రంథం ఆరంభమౌతుంది. (1–12). వారి తిరుగుబాటు, పాపాలను బట్టి వివరించబడింది. మానవుని పాప భూయిష్టతకు విరుద్ధంగా దేవుని పరిశు ద్ధతను చూపావి. దేవుడు తన మహిమను యెషయాకు ప్రత్యక్ష పరచుకుంటాడు (6) ఇదే యెషయా సందేశ సారం అవుతుంది. కేవలం యెషయా తీర్పును గురించి, నాశనాన్ని గురించి మాత్రమే ప్రవచించలేదు, దేవుడు తీర్పును గురించిన సందేశాన్ని పంపించిన ప్రతిసారి భవిష్యతలో పునరుద్ధరణ, నిరీక్షణ గురించి మాటలు కూడా తెలియజేస్తాడు. రాబోయే మెస్సయ్యను గురించి అనేక ప్రవచనాలు యెషయా గ్రంథంలో ఉన్నాయి. కన్యకకు పుడతాడని (7:14), దావీదు వంశంలో నుండి వస్తాడని (11:1), ఇమ్మానుయేలుగా పిలువబడతాడని (7:4), ఇశ్రాయేలీయులకు అడ్డుబండగా ఉ ంటాడని (8:14), దేశాలకు వెలుగుగా ఉంటాడని (9:2) ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు సమాధాన అధిపతియని ఆయనికి పేరుపెట్టబడునని (9:6) ప్రవచనం చెప్పబడింది.

తరువాత, అన్యజనులకు కూడా తీర్పు జరుపింపబడును అని కూడా చూస్తాం (13–27). బబులోను, మోయాబు, దమస్కు, ఐతోపియా, ఐగుప్తు మరియు అరేబియా వారుకూడా తమ పాపాలను ఒప్పుకోక పోవడాన్ని బట్టి దేవుని తీర్పుకు గురౌతారు.

దేవునికి వ్యతిరేకంగా ఉన్న వారెవరైనా ఇదే గతిపాలౌదురు.

తీర్పు మొత్తం లోకం మీదికి వస్తుంది (28:35). భవిష్యత్ దినాన మెస్సయా తిరిగి వచ్చి ఆయనకు వ్యతిరేకించే వారందరిని తీర్పు తీర్చుతాడు, అదే సమయంలో ఆయనకు నమ్మకంగా ఉన్న వారికి తగిన ప్రతిఫలమిస్తాడు. దేవుని ఉత్తర రాజ్యానికి (ఇశ్రాయేలుకు) వారు చేసిన క్రూర కృత్యాలను బట్టి అష్షూరు వారికి విశేషమైన దండన విధించబడును. (36-39).

రెండవ భాగంలో భవిష్యత్ నిరీక్షణ గురించి చెప్పబడింది. దేవుడు యెషయా ద్వారా పలికిన రెండంతల సందేశం ఆయన ఇద్దరి కుమారులకు సాదృశ్యంగా ఉంది. మొదటి కుమారుడు "త్వరతముగా దోపుడగును అతురముగా కొల్లగొట్టబడును" పాపం విషయంలో రాబోయే తీర్పును గురించి మాట్లాడెను. రెండవ కుమారుడు రాబోయే నిరీక్షణను గురించి, మెస్సయా నీతి సమాధానాలతో చేసే పరిపాలన గురించి మాట్లాడెను. ఏమి పేర్లు చూడండీ, భోజనం కోసం వారు ఇంటిలోకి పిలువబడిన ప్రతిసారి ఇరుగుపొరుగు వారు సందేశాన్ని వినుచుండిరి.

**ఓదార్పు (40-66) :** ఆయన ప్రజలు విశ్వాసఘాతకులు అయినప్పటికీ దేవుడు ఇంకా నమ్మకంగా ఉన్న దేవుడు అబ్రహాముతోను, ఆయన సంతానంలో చేసి వాగ్దానాలను నెరవేర్చుతాడు. మెస్సయా పరిపాలనలో ఓదార్పు జనులకు కలుగును (40-48). దేవుని శత్రువులందరికి తీర్పు తీర్చబడి, తొలగించబడుదురు. అప్పుడు పాపము, తిరుగుబాటు తొలగించబడును. అందరు పరిపూర్ణ నీతిని కలిగిఉంటారు(45:52). ఈ మెస్సయా "శ్రమపొందే సేవకుడు" గా పిలువబడును ఈ రెండు మాటలు ఆయనను గురించి, ఆయన పరిచర్యను గురించి వివరిస్తాయి. 53 అధ్యాయం ఈ విషయంలో మరీ స్పష్టంగా చెప్పబడింది. సువార్తలలో ఒక సువార్తను చదివినట్లుగా వినిపిస్తుంది. నూతన నిబంధనలో యెషయా గ్రంధంలో మిగతా పాత నిబంధన గ్రంథాల కంటే అధిక లేఖన భాగాలను వక్కానించడం జరిగిందనమాటలో సందేహం లేదు. యెషయా 53 అధ్యాయంలో నుంచే సుమారు 60 లేఖనాభాగాలు వాక్యానించబడింది నూతన నిబంధన గ్రంధాన్ని సరిగ్గా అరధం చేసుకోవాలంటే యెషయా గ్రంథాన్ని మరి విశేషంగా 53 అధ్యాయాన్ని చక్కగా అర్ధంచేసుకోవాలి.

విమోచన ఆఖరికి ఏవిధంగా సంపూర్ణం చేయబడుతుందో దానిని గురించి ఆలోచనలతో యెషయా ముగిస్తాడు (58-66). దేవుని ప్రజలు పునరుద్ధరించబడతారు. యూదులు దేవుని తట్టు తిరుగుటకు యూదులకు మహాశ్రమలు అవసరమౌతాయి. అయితే తప్పక కలిగినవి జరుగు ఆ విధంగా ప్రస్తుతతనానకి యూదులు భవిష్యత్ అంధకారంగా కనిపించినప్పటికీ, భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. దేవుడు సమస్తాన్ని తన నియంత్రనలో ఉంచుకొని ఉన్నాడు గనుక, ఆయన వాగ్దానాలు చేసి నెరవేర్చుకుంటాడు గనుక భవిష్యత్ బాగా ఉంటుంది.

పాపాన్ని తేలికగా తీసుకుంటే పర్యవసానాలు ఏ విధంగా ఉంటాయో నేటి తరానికి కూడా యెషయా హెచ్చరిస్తున్నాడు. దేవుడు ఇంకా పరిశుద్ధుడు, మనం కాదు. ఏ పాపమైతే యేసు రక్తంలో చెప్పబడలేదో అది తీర్పుకై ఘోషిస్తుంది, నీతిమంతుడును పరిశుద్ధుడైన దేవుడు పాపానికి తప్పక తీర్పు తీర్చుతాడు. శ్రమపడే సేవకుడు శ్రేష్టమైన, ఏకైక జవాబు. పాపాన్ని కప్పి వేసి, తొలగించడం కోసం ఆయన కనికరాన్ని కోరుతూ నీ పాపాన్ని ఒప్పుకున్నావా? పాపంలో మునిగితేలుతున్న లోకానికి అదే భవిష్యత్ నిచ్చేది.

యెషయా సంక్షిప్త వివరణ :

**1. శిక్షావిధి (రక్షణ అవశ్యకత; దేవుని తీర్పు క్రింద మూలుగు)** 1-39

ఎ) యూదయ పై తీర్పు 1-12

1. యూదయ తిరుగుబాటు 1-4
2. యెషయా నియుక్తి 5-8
3. యూదయా మెస్సయా 9-12

బి) అన్యజనులకు తీర్పు 13-27

1) బబులోను, మోయాబీయులకు తీర్పు 13-16

2) దమస్కు, ఐతోపియా, ఐగుప్తు 17-20

3) అరేబియా, తూరు - 21-23

4) భవిష్యత్ తీర్పు - 24-27

సి) లోకానికి తీర్పు - 28-35

1) సంక్షోభం రాబోతుంది - 28-35

2) రాజు రోబావుచున్నాడు 31-35

డి) అష్టూరుపై తీర్పు - 36-39

**2. ఓదార్పు (మెస్సయ్యా సమకూర్పు; దేవుని రక్షణలో మహిమ పరచబడుట)** 40-66

ఎ) విమోచన వాగ్దానం చేయబడింది 40-48

1) దేవుని ప్రజలకు ఆదరణ 40-43

2) దేవుని శత్రువుకు వినాశం 44-48

బి) విమోచన సమకూర్చబడింది - 49-57

1) సమాధానాధిపతి 49-51

2) శ్రమపొందే సేవకుడు 52-57

సి) విమోచన సార్థకమైనది 58-66

1) దేవుని ప్రజలు పునరుద్ధరించబడ్డారు 58-62

2) దేవుని మహిమ గుర్తిచబడింది 63-66

# మీకా : నిరీక్షణ




**శీర్షిక :** మీకా

**రచయిత :** మీకా

**రచనతేది** : క్రీ.పూ. 749–697

**రచన స్థలం :** యూదయ

**కాల ప్రమాణం :** క్రీ.పూ. 749–నిత్యత్వం వరకు

**ఎవరికోసం వ్రాయబడింది :** యూదయ, ఇశ్రాయేలు

**ముఖ్య వచనము:** 4:1–4 "అంత్యదినములలో యెహోవా మందిర పర్వతముల శిఖరమున స్థిరపరచడడి కొండలకంటే ఎత్తుగా ఎత్తబడగా ప్రవాహము వచ్చినట్లు జనులు దానిలోనికి వత్తురు. కాబట్టి ఆ కాలమున అన్యజనులనేకులు వచ్చి – సీయోనులోనుండి ధర్మశాస్త్రమును, యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి, ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును, మనము ఆయన త్రోవలలో నడుచుకొందము అని చెప్పుకొందురు. ఆయన మధ్యవర్తియై అనేక జనములకు న్యాయము తీర్చును. దూరమున నివశించు బలముగల అన్యజనులకు తీర్పుతీర్చును. వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ ఈటెలను మచ్చుకత్తులుగాను సాగకొట్టుదురు, జనముమీదికి జనము కడ్గము ఎత్తకయుండును, యుద్ధముచేయ నేర్చుకొనుట జనులు ఇక మానిలేతురు. ఎవరికి భయములేకుండ ప్రతి వాడును ద్రాక్షచెట్లు క్రిందను తన అంజూరపు చెట్టు క్రిందను కూర్చుండును, సైన్యములకధిపతియగు యెహోవా మాటఇచ్చియున్నాడు".

**ముఖ్యపదాలు :** "వినుము" (9 సార్లు);"సమకూర్పు (9 సార్లు);"పాడుబడిన" (4 సార్లు)

**ఉద్దేశము :** తీర్పు రాబోవుచున్నది, ఆఖరికి ఇశ్రాయేలు పునరుద్ధరించబడును

**అంశం :** రాబోయే తీర్పు ఉన్నప్పటికినీ, భవిష్యత్‌లో నిరీక్షణ ఉంది.

శాస్త్రజ్ఞులు ఒక సారి ఒక ప్రయోగం చేశారు. కొన్ని పందులను తీసుకొని లోతైన నీటిలోకి వాటిని తోలారు. 24 గంటల పాటు ఆ పందులు పోరాడి తరువాత

మునిగిపోయాయి. తరువాత మరికొన్ని పందులను తీసుకొని వాటిని లోతైన నీటిలోకి వదలిపెట్టారు. అయితే 12 గంటల తరువాత వాటిని 30 ని॥ల పాటు బయటికి వచ్చుటకు అనుమతినిచ్చి తిరిగి నీటిలోకి వదలిపెట్టారు. ఈ సారి అవి మునిగిపోకుండా 40 గంటలు పోరాడాయి. ఎందుకు రెండవ గుంపు 40 గంటలు పాటు మునిగిపోకుండా ఉండగలిగాయి? ఎందుకంటే మరల ఒకసారి బయటికి తీయబడతామనే ఆశ వాటికి ఉండెను గనుక. దానిచే నిరీక్షణ అంటారు.

**నిరాశ –** నిరాశతో నిండిన లోకంలో మనం జీవిస్తూ ఉన్నాం. సంగీతం, కళలు, చలనచిత్రాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనాలు ఈ విషయాన్నే చూపిస్తున్నాయి. దుర్వ్యసనాలకు గురైనవారు, మానసిక సమస్యలు గలవారు నిరాశ నిశ్పృహాలతో జీవిస్తున్నారు. ఏయిడ్స్, అణు యుద్ధాలు, ఆర్థిక వత్తిళ్లు, పరస్పర సంబంధాలు, పనిచేసేచోట వత్తిళ్లు శూన్యతను తీసుకొనివస్తాయి. మనం ఆధారపడడానికి స్థిరమైన పట్టు దొరకక, భవిష్యత్ అంధకారమై కొట్టుమిట్టాడుచున్నారు. సాతాను, ఈ లోకనాథుడు, అందరిని నిరాశకు గురిచేస్తున్నాడు. ఎందుకంటే, మరణమే శ్రేష్ఠమైన ప్రత్యామ్నాయమన్నట్లుగా అనేకులకు తోచేలా చేస్తున్నాడు. అంధకారరాజ్యం విస్తరిస్తున్న కొద్దీ ఆత్మహత్యలు కూడా పెరుగుతాయి. ఎందుకంటే మనిషికి నిరీక్షణ కరువైంది.

**దేవుని నిరీక్షణ:** నిరీక్షణ నిర్వచనం ఈ రోజుల్లో “కోరిక సిద్ధించుట” అని చెప్పబడుతుంది. విఫలం చెందినప్పుడు, వినాశనం తప్పదని తెలిసినప్పుడు “మన చేతుల్లో ఏమిలేదు, మంచి జరుగనని ఆశిద్దాం” అని చెబుతాం. అయితే బైబిలు నిరీక్షణ అనగా, “కచ్చితమైన నిశ్చయత.” నూటికి నూరు పాళ్లు కచ్చితంగా జరుగును. ముందే జరిగిపోయిందనే అర్థాన్నిస్తుంది. దేవుని వాగ్దానాలు నెరవేర్చబడతాయి అనుటకు గ్యారంటీ. సమస్తం సమకూడి మేలుకరంగా జరుగుతాయి, దేవుడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకున్నాడు, జరుగుచ్నువన్నియు మన పురోగతికోసం, ఆయన మహిమార్థమే జరుగుచున్నవి, ఆయన ఏ క్షణాన్నైనా తిరిగి రావొచ్చును. మనం చనిపోతే నిత్యం మెస్సయ్యతో వుంటాం, మన రక్షణనను ఎన్నటికి పోగొట్టుకోము. మన నిరీక్షణ మనం కోరుకునే దాని మీద కాదు గాని మనకు చేయబడిన వాగ్దానాల మీద కాబట్టి మనం భయపడాల్సిన అవసరం లేదు.

**మీకా నిరీక్షణ :** రాబోయే దేవుని తీర్పును గురించి ప్రతి ప్రవక్త దేవుని సందేశాన్ని అందించాక, నిరీక్షణ గురించిన శుభవార్తను కూడా ప్రకటించారు, మరో విశేషం, మీకా దేవుడు తన నమ్మకమైన ప్రజలకు భవిష్యత్‌లో కలిగించే విడుదలను గురించి మాట్లాడుతూ తమ సందేశాన్ని ముగించారు. మీకా ఈ నిరీక్షణను గురించి సవివరంగా తెలియజేశాడు. యెషయా ప్రవక్తకాలంలోనే మీకా కూడా జీవించి, పరిచర్య చేశాడు. యెషయా ప్రఖ్యాతిగాంచిన ప్రవక్తగా పట్టణ ప్రాంతాల వారికి, ధనికులకు పరిచర్య చేశాడు. మీకా మాత్రం పేదలకు, పల్లెటూరివారికి పరిచర్య చేశాడు. ఉత్తర రాజ్యము అష్షూరు ఆక్రమనకు గురౌతున్న సమయంలో ఈ ఇద్దరు ప్రవక్తలు పరిచర్య చేశారు.

**ప్రతీకార ప్రవచనం:** (1-3) ఉత్తర రాజ్యం చెరకుగురైన అనేక తరాల అనంతరం దక్షిణ రాజ్యం కూడా  చెరపట్టబడినప్పటికి, ఆఖరు హెచ్చరిక ఇవ్వబడింది. తీర్పు అతి త్వరలోనే రాబోవుచున్నది, పాపమార్గాన్ని విడిచి దేవుని వైపు తిరుగుటకు సమయం దాటిపోయింది. గాయం మానలేనంతగా ముదిరిపోయింది. పాపం పేట్రేగిపోయింది. కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది– భౌతిక అవసరాల వినయోగం పెరిగిపోయింది, దోపిడి, అరాచకాలు పెరిగిపోయియి. నిరుపేదలను అణచివేస్తున్నారు. నాయకులు స్వార్థపరులై స్వలాభాపేక్షను కలిగి ఉన్నారు. వారు మంచిని ద్వేషించి కీడును ఇష్టపడేవారు. అబద్ధ ప్రవక్తలు చెప్పే అబద్ధాలనే సత్యంగా నమ్ముచున్నారు జనం. యాజకులు సహితం దేవుని నుండి వైదొలగి, అర్పణలు ఎక్కువగా తీసుకొనిరావాలని బోధించడం మొదలుపెట్టారు. జాతికోసమైతే నిరీక్షణ లేకపోయినప్పటికి, వ్యక్తులకు ఇంకా నిరీక్షణ ఉన్నది. రక్షణ, క్షమాపణ కోసము ఎవరైతే దేవుని తట్టు తిరుగుతాలో వారి కోసం దేవుని కరుణ లభ్యమౌతుంది. ఈ జీవితంలో పాపఫలితం నుండి తప్పించుకోలేరు గాని నిత్యనరకపు పర్యన పానాల నుండి తప్పించుకుంటారు.

**పునరుద్ధరణ గురించి వాగ్దానం : (4-5)** యెషయా వాడిన అదే మాటను వాడుతూ, నమ్మకమై యూదులకుగల నిరీక్షణను గురించి మీకా వ్రాస్తున్నాడు. వెయ్యేండ్ల పాలనకాలంలో దేవాలయం తిరిగి నిర్మించబడుతుంది, ప్రజలు దేవుని మరల

ఆరాధిస్తారు అని వివరిస్తున్నారు. మెస్సయా సర్వజనులకు శాంతిని చేకూర్చుతూ ఏలబోతున్నాడు. సమస్తం ఏదోను తోటలో ముందున్నట్టుగా స్థిరపరచబడును. ఈ రాజ్యాన్ని ఏలే రాజు బెత్లేహేములో పుడతాడు అని మహిమకరమైన నిరీక్షణను గురించి చెబుతున్నాడు. (5:2)

**ప్రశ్చాత్తాపానికి గురించిన మనవి (6-7) –** శుభప్రదమైన నిరీక్షణ ఉంది గనుక అన్య దేవతారాధనను వ్యర్థమైన ఆచారాలు, నిత్య తిరుగుబాటు, మోసం, వేషదారణ, అవినీతి, లోభం మరియు విగ్రహాహోధనను విడిచి పశాత్తాపపడి దేవునివైపు మళ్లాలని ప్రజలకు మనవి చేస్తున్నాడు. వీటిని  చేస్తున్నందున తీర్పు రాబోవుచున్నది, అయితే ఇశ్రాయేలు, రాజ్య సరిహద్దులు విశాలపరిచే భవిష్యత్ నిరీక్షణను జ్ఞాపకం చేసుకోవాలని, సర్వజనులు యెరూషలేములో మెస్సయ్యను ఆరాధించ బోవుచున్నారని మీకా ప్రవచించాడు. వారందరికోసము ఎంతటి మహమకరమైన నిరీక్షణో చూడుడి!

**మన ధన్యకరమైన నిరీక్షణ :** యూదులకంటే గొప్ప నిరీక్షణ మనకుంది. దేవునితో నిత్యం నడిపే ధన్యకరమైన నిరీక్షణ మనకుంది. మనకు త్వరలోనే జరుగబోయే ఎత్తబడుట అనే నిరీక్షణ ఉంది ఒక వేళ మనం ముందే చనిపోతే పరలోకంలో వెంటనే దేవునితో ఉండిపోయే నిరీక్షణ ఉంది. మనకు ప్రస్తుత నిరీక్షణ కూడ ఉంది. సమస్తం సమకూడి జరుగబోవుచున్నది. దేవుడు సార్వభౌముడు, ఆయన మనలను ప్రేమిస్తున్నాడు గనుక ఆయన సంకల్పం, ఉద్దేశం తప్పక నెరవేరును. ఆ నిరీక్షణే లేకపోతే మనం ఎక్కడ ఉంటాం? ఎప్పుడైతే రోమా సామ్రాజ్యం పతనం ఆరాంభమైయిందో అనేకులు యేసువైపు మళ్లారు ఎందుకంటే వారి ఆశలసౌధం కూలిపోయింది, అనే సమయంలో దేవుని ప్రజలలో వున్న ఆ నిరీక్షణ చిహ్నాలు వారిని ఆకర్షించాయి. తీర్పు రాకముందు ఆరంభ సంఘం మరియు ఇశ్రాయేలు వారి సమయం ఏలాగున్నదో మన పరిస్థితికూడా అలాగే ఉంది. అంధకారమయమైన నిరాశతో నిండిన లోకశా నిరీక్షణ దీపాన్ని మనం ప్రకాశింపజేయగలం. గుర్తించుకోండి, లోకానికి నిరీక్షణ యేసే!

## మీకా సంక్షిప్త వివరణ

**1. శ్రమలను గురించిన ప్రవచనం (దేవుని ప్రజలకు తీర్పు) 1-3**

ఎ) తీర్పు తప్పక జరుగును

బి) లోభులు 2

సి) అన్యాయస్తులైన నాయకులు 3:1-4

డి) అబద్ధ ప్రవక్తలు 3:5-8

ఈ) దారి తప్పిన యాజకులు 3:9-12

**2. పునరుద్ధరణ వాగ్దానం (దేవుని ప్రజలకు దీవెన) 4-5**

ఎ) రాజ్య సమయంలో లక్షణాలు 4:1-6

బి) రాజ్యం ముందు సంఘటనలు 4:1-13

సి) ఆయన రాకడ 5:4-7

డి) ఆయన రాజ్యం 5:4-7

ఈ) ఆయన విజయం 5:8-15

**3. పశ్చాత్తాప పడమని మనవి : దేవుని ప్రజలకు విరుద్ధంగా వ్యాజ్యం 6-7**

ఎ) వ్యాజ్యం-1 6:1-5

బి) ఒప్పుకోలు-1 6:6-8

సి) వ్యాజ్యం-2 6:9-16

డి) ఒప్పుకోలు-2 7:1-10

## నహూము : న్యాయము

**శీర్షిక :** నహూము

**రచయిత :** నహూము ("ఆదరణకర్త")

**రచనతేది** : క్రీ.పూ. 661-612

**రచన స్థలం :** ఇశ్రాయేలు

**కాలపరిమాణం :** 50 ఏండ్లు

**ఎవరికోసం వ్రాయబడింది :** నినెవె




ముఖ్యవచనాలు : 3:5-7 - "నీవు చేసిన అధిక జారత్వమును బట్టి సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు ఇదే - నేను నీకు విరోధినైయున్నాను, నీ చెంగులు నీ ముఖము మీదికి ఎత్తి జనులకు నీ మానమును రాజ్యములకు నీ యవమానమును నేను బయలుపరతును. పది మంది యెదుట నీ మీద మాలిన్యము చేసి నిన్ను అవమానపచెదను. అప్పుడు నిన్ను చూచువారందరు నీ యొద్ద నుండి పారిపోయి - నీనెవె పాడైపోయెనే,దానికొరకు అంగలార్చు వారెవరు? నిన్ను ఓదార్చు వారిని ఎక్కడ నుండి పిలుచుకొని వచ్చెదము అందురు"

**ముఖ్యపదం :** "పగ / పగతీర్చుకొనుట" (3 సార్లు)

**ఉద్దేశము :** యోనా ఉజ్జీవం తరువాత 150 సంవత్సరాలకు నీనివె పాపంలో కూరుకొనిపోయింది, పాపాన్ని బట్టి వారికి నాశనం తప్పదని దేవుడు ప్రకటించాడు.

**అంశం :** నినెవేను నాశనం చేయడంలో దేవుని న్యాయము.

ఒకవేళ ఒక రోజున నీ స్నేహితుడు మధ్యాహ్న భోజనానికి నిన్ను ఒక హోటల్‌కు తీసుకొనిపోయి, మంచి భోజనం చేయించాడనుకొనుము. పుష్టిగా భోజనం చేసి బిల్లు కట్టకుండా బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తే ఏమౌతుంది? డబ్బు ల్లేవని బుకాయిస్తే? కేవలం చక్కటి భోజనం చేయడం కాదు అందుకు తగ్గ పైకము చెల్లించాలి. మనం పొందిన సేవలకు మూల్యం చెల్లించాలి అన్నది అందరికి తెలిసినదే. అలాగే పాపం చేసిన వాడుకూడా మూల్య చెల్లించాల్సిందే. చేసిన పాపానికి దేవుడు ఆ వ్యక్తిని బాధ్యునిగా చేస్తాడు. యేసు రక్తంచే అది కప్పివేయబడకపోతే, అది పాపం చేసిన వాని ఖాతాలో అలాగే ఉండిపోతుంది.

నీనెవె అందుకు చక్కటి ఉదాహరణ. బాబేలును స్థాపించిన నిమ్రోదు నీనెవె పట్టణాన్ని కట్టించెను. అది ఎంతో విశాలమైన పెద్ద పట్టణం ఎవరు చొరబడని విధంగా నిర్మితమైనది. దాని గోడలు 100 అడుగుల ఎత్తు, ఒకేసారి మూడు రథాలు వెళ్ళగలిగినంత వెడల్పు. అంతేగాక 20 అడుగుల ఎత్తులో 1500 బురుజులు గలవు, మొత్తం పట్టణం చుట్టూ 60 అడుగులు లోతు 140 మైళ్ల పొడువు దాని చుట్టు కొలత 350 చ. మైళ్లు. టైగ్రీస్ నది ఒకవైపున ప్రవహిస్తే, కోసర్ నది పట్టణం గుండా వెళ్తుంది. సమృద్ధియైన నీటి సరఫరా, దానితో పాటు రక్షణవలయంగా కూడా ఆ నది ఉపయోగపడుతుంది. పట్టణం చుట్టూ చిన్నచిన్న పల్లెలు, పొలాలు. ఆ పట్టణంలో కనీసం 10 లక్షల మంది నివాసం చేసిరి. అయితే వారు కౄరులు, నిర్ధయులు. నాజీ జర్మనీలకంటె రక్త దాహాం గల దుర్మార్గులు. వారు కేవలం ఇతర దేశాలను ఓడించడమేకాదు, జనులను చిత్రహంసకు గురిచేసేవారు. యోనా ఉజ్జీవం 150 ఏండ్లు దాటిన తరువాత వారు అంతకు ముందు కంటె ఘోరంగా పాపంలో కూరుకొని పోయారు, .

**వినాశనం ప్రకటించబడింది (1) :** నహూము ఎలాంటి ప్రసంగీకుడో తెలియదు గాని అతడు వరం గల్గిన రచయిత. ఈ గ్రంథం చక్కటి భాషా పరిజ్ఞానంతో వ్రాయబడింది. దేవుని వర్ణించుటకు ప్రత్యేకమైన హీబ్రూ పదాలను వాడాడు. పాపాన్ని బట్టి నీవెవెపై దేవుడు కోపగించుకుంటున్నాడు అని సూచిస్తాడు. దేవుడు ఎంతో ఓర్పుగలవాడు గాని దానికి కూడా ఒక హద్దు ఉంది. దేవుడు సర్వశక్తి మంతుడు, అయితే ఆయన తీర్పును ఆలస్యం చేస్తున్నాడంటే బలహీనుడు కాదని అర్థం, పశ్చాత్తాపపడుటకు ప్రజలకు సమయాన్నిస్తున్నాడు. నీనెవెను నాశనం చేయడంలో దేవుడు క్రూరుడు కాడు, ఎంతో సహనాన్ని ప్రదర్శిస్తున్నాడు. వారికి తీర్పు తీర్చు ద్వారా లోకానికి న్యాయం చేస్తున్నాడు, తన నామానికి మహిమతెచ్చుకుంటున్నాడు. అయితే ప్రజలు ఏమికోరుకుంటారో దానినే పొందుకుంటారు. అయితే తమ పట్ల కొన్ని కాపాడుకొనుటకు ఉద్దేశించిన కీడులను, తాము కోరుకున్న వాటినే ఆయన వారిని నాశనం చేయుటకు వాడబోవుచున్నాడు వారి మీద చూపే న్యాయం ఆవిధంగా ఉంటుంది.

**వినాశనం వివరించబడింది (2)** ఏమి జరుగబోవుచున్నదో అది మాత్రమే చెప్పడు తెలుసుగాని (1 అధ్యా). అది ఎలాగు జరుగునో వివరిస్తున్నాడు (2 అధ్యా). పట్టణాన్ని ముంచి వేయుటకు బబులోను వరదను వాడుబోవుచున్నది ఆ విధంగా నీనెవె నాశనం చేయబడును. నీనెవె పతనం అంత తేలిక కాదు అని పట్టణస్థులు పార్టీలు చేసుకుంటూ జల్సాగా ఉన్న సమయంలో వినాశనం జరుగును. దేవుడు చెప్పినట్లే నీనెవె నాశనమైందని చరిత్ర చూపిస్తుంది.

**వినాశం వారికి తగినది : (3)** – ఎందుకు వినాశనం జరిగిందో వివరించబడింది. ప్రజలు దుర్మార్గులు, క్రూరులు,రక్తం చిందించేవారు. వారు విగ్రహారాధికులు, వినాశనకులు, మంత్రతంత్రాలను ఆచరించేవారు. వారు విత్తిన దానినే కోస్తారు. వారికి కనికరం దొరకదు, ఏ మాత్రం దొరకదు. నీనెవే పట్టణం సంపూర్ణంగా నాశనం చేయబడును. అదెక్కడ ఉండెనో తెలియనట్టుగా పట్టణం నాశనమగును. 3000 ఏండ్లుగా ఆ పట్టణం స్థలం ఎవరికి తెలియలేదు. 1842 లో దాని ఉనికిని కనుక్కోగలిగారు. ఆ పట్టణం తన నాశనాన్ని అదే కొనితెచ్చుకుంది. మారు మనస్సు పొందుటకు పశ్చాత్తాప పడుటకు కూడా ఏ మాత్రం ఆలోచించలేదు. దురదృష్టవశాత్తు అమెరికా విషయంలో ఇదే జరుగబోవుచున్నది. బిల్లిగ్రహం గారు ఒక్కప్పుడు ఇలా అన్నారు– “ఒకవేళ దేవుడు అమెరికాను తీర్పు తీర్చకపోతే సొదొమో గొమోఱ్ఱాకు క్షమాపణ చెపాల్సి ఉంటుంది.” సరే, దేవుడు క్షమాణ చెప్పాల్సిన అవసరం లేకుండా తీర్పు తీర్చ బోవుచున్నాడు. పాపానికి తగిన మూల్యాన్ని, తప్పక చెల్లించాల్సి ఉంటుంది.

హోటల్‌కు వెళ్ళి బిల్లు కట్టకుండా భోజనం చేయాలని ఎవరు అనుకోరు గాని వారు చేసే పాపానికి బిల్లుకట్టనవసరం లేదనుకుంటారు. ఈ విషయం దేశాలకు, వ్యక్తులకు కూడా అన్వయించబడుతుంది. లేదు నీ పాపాలకు సిలువమీద మూల్యం చెల్లించాడు గనుక, ఆయన ఉచిత వరాన్ని నీవు స్వీకరించి రక్షణ పొందావు గనుక నీవు ఏ మాత్రం చెల్లించాల్సిన అవసరం లేదు. అందుకు నీకు సంతోషంగా లేదూ? ఆయన నీ కోసం చేసిన దానిని గురించి ఆలోచించుము మరియు ఆయన కొరకు చేయబోవుదానిని గురించికూడా ఆలోచించుము.

## నహూము సంక్షిప్త వివరణ:

**1. వినాశం ప్రకటించబడింది (నీనెవెకు వ్యతిరేకంగా ఉగ్రత) 1**

ఎ) పగతీర్చుకునే దేవుడు 1:1-7

బి) తేనిని పగ (1:8-15

**2. వినాశనం వర్ణించబడింది (నినెవె శ్రమలు) 2**

ఎ) దాడి 2:1-5

బి) ఓటమి 2:6-13

**3. వినాశనం తగినది (నినివె హెచ్చరిక) 3**

ఎ) అనంతమైన దుర్మార్గం 3:1-7

బి) హెచ్చరికను పెడచెవ్వినపెట్టిరి 3:8-10

# జఫన్యా : ప్రభువు దినము

**శీర్షిక :** జఫన్యా

**రచయిత :** జఫన్యా (దేవునిచే దాచబడిన వాడు)

**రచనతేది :** క్రీ.పూ. 630

**రచన స్థలం :** యూదయ (యెరూషలేము)

**కాలపరిమాణం :** క్రీ.పూ. 630 నుండి భవిష్యత్ నిత్యత్వంవరకు




**జఫన్యా : ప్రభువు దినము**

**ఎవరికోసం వ్రాయబడింది :** యూదయ, యెరూషలేము

**ముఖ్యవచనాలు :** 1:7, 12-11 "ప్రభువైన యెహోవా దినము సమీపమాయెను. ఆయన బలి ఒకటి సిద్ధపరచియున్నాడు,తాను పిలుచిన వారిని ఆయన ప్రతిష్ఠించి యున్నాడు, యెహోవా సన్నిధిని మౌనముగా నుండుడి. ఆకాలమున నేను దీపములు పట్టకొని యెరూషలేమును పరిశోధింతును. మట్టిమీద నిలిచిన ద్రాక్షారసము వంటివారై యెహోవా మేలైనను కీడైనను చేయువాడు కాదని మనస్సులో అనుకొను వారిని శిక్షింతును."

**ముఖ్య పదం** : " ప్రభువు దినము" (20 సార్లు); "శేషించువారు" (4 సార్లు); "పాడుపడిన" (7 సార్లు)

**ఉద్దేశము :** రాబోయే తీర్పును గురించి హెచ్చరించుట, నమ్మకమైన శేషాన్ని ఆదరించుట.

**అంశం :** బబులోను దురాక్రముచే ప్రభువు దినము ముంగుర్తు సూచన.

భవిష్యత్‌ను గురించి తెలుసుకొనుటకు అందరు ఇష్టపడతారు. ముందు ఏముందే తెలుసుకొనుటకు ప్రజలు ఆశపడడం సహజం. దురదృష్టవశాత్తు ప్రస్తుతం కంటె భవిష్యత్ బాగా ఉంటుందని వారు భావిస్తారు. వారి నిరీక్షణ దానిమీదే పెట్టుకుంటారు. అయితే భవిష్యత్ ప్రస్తుతం కంటె భిన్నంగా ఉంటే, అప్పుడేంటి? జఫన్యా ద్వారా దేవుని సందేశం అది - ఈ నాటి ప్రజలకు కూడా ఈ సందేశం

వర్తిస్తుంది. వారికి దేవుడు అందించిన ఒకేఒక నిరీక్షణ – ప్రభువు దినమున గూర్చిన నిరీక్షణ.

**ప్రభువు తీర్పు దినము : (1:1–3:8)** – యెరూషలేముపై బబులోను వారు దాడి చేసిన కాలంలోనే జెఫన్యా, యిర్మీయాలు పరిచర్య చేసిరి. యిర్మీయా ప్రజలను మృదువుగా హెచ్చరిస్తే జెఫన్యా సుత్తితో కొట్టినట్లు వారి మనస్సాక్షిని రెచ్చకొట్టెను. జెఫన్యా సందేశం కేవలం 53 వచనాలలో ఉన్నప్పటికీ, పాతనిబంధన మొత్తంలో బలమైన వ్యాఖ్యానాలు అందులో ఉన్నవి. దేవుడు విశ్వానికి దేవుడు. ఆయన పరిశు ద్ధుడు, నీతిమంతుడు, ఆయన చిత్త ప్రకారం ప్రజలు జీవించాలని కోరుకుంటాడు. పాపం, తీరుగుబాటు తప్పక శిక్షించబడాలి. రాబోయే తీర్పును ఆపడం ఇప్పటికే ఆలస్యమైందని యూదులు కనుక్కొలేక పోయారు. విగ్రహారాధన, నిర్లిప్తత, రాజీపడడు, బాధ్యతారాహిత్యం అనే పాపాలు మితిమీరి పోయాయి. తప్పక తీర్పు రాబోవుచున్నది. ఒకే ఒక నిరీక్షణ రాబోయే ప్రభువు ఉగ్రత దినము (మరింత సమాచారం కోసం, యోవేలు చార్ట్‌ను చూడుము) రాబోయే తీర్పు కేవలం ఇశ్రాయేలు వారికి మాత్రమే కాదు, అన్యజాతుల వారికందరికి అర్మేగిద్దోను యుద్దంలో కలసిపోతాయని.

**ప్రభువు దినములో రక్షణ (3:9–20)** : వెయ్యేండ్ల పాలనలో ఇశ్రాయేలు ఉత్సాహిస్తుంది. యూదులు పశ్చాత్తాపపడి దేవుని వైపు మళ్లుదురు. మెస్సీయా దావీదు సింహాసనాన్ని నిత్యము ఏలును. అయితే దురదృష్టకరమైన విషయమేమంటే వారు పశ్చాత్తాపడుటకు మహాశ్రమలు అవసరం పడడం.

అప్పుడు వారి సమస్యే నేడు మన సమస్య కూడా. నిమ్మకునీరెత్తినట్లు ఉండిపోవడం. ఇది క్రైస్తవ లోకానికి ఒక శాపంలా దాపురించింది. రాజీపడే తత్వం దానివలన అలవాటైపోయింది. బహిరంగ తిరుగుబాటు కంటే ఇది భయంకరమైనది ఎందుకంటే గుర్తించడం బహు కష్టం. మార్పు చెందడం కూడా కష్టమే. నులివెచ్చనితనాన్ని దేవుడు ద్వేషిస్తాడు (ప్రకటన 3:15–16). కాన్సర్ వ్యాధిలా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించి వేస్తుంది. అయితే శ్రద్ధ తీసుకుంటే జయించగలం. నీ జీవితంలో ఏదైనా నిర్లిప్తత ఉంటే చూపించమని దేవుని అడుగుము. పశ్చాత్తాపడి ఆయన క్షమాపణను,పునరుద్ధరణ కోరుతూ ఆయనవైపు తిరుగుము.

## జెఫన్యా సంక్షిప్త వివరణ

**1. ప్రభువు దినమున తీర్పు (శ్రమ) 1-3:8**

ఎ) భూమికి తీర్పు 1:1-3

బి) యూదయపై తీర్పు 1:4-15

సి) అన్యులపై తీర్పు 2:4-15

డి) యెరూషలేముపై తీర్పు 3:1-7

ఈ) అన్ని దేశాలపై తీర్పు 3:8

**2. ప్రభువు దినమున రక్షణ (పునరుద్ధరణ) 3:9-20**

ఎ) ఇశ్రాయేలు సమకూర్పు 3:9-10

బి) ఇశ్రాయేలు పశ్చాత్తాపం 3:11-13

సి) ఇశ్రాయేలు ఉత్సాహధ్వని 3:14-15

డి) ఇశ్రాయేలు విమోచకుడు 3:16-20

# హబక్కూకు : సహనం




**శీర్షిక :** హబక్కూకు

**రచయిత :** హబక్కూకు ("కౌగిలించుకొనుట")

**రచన తేది :** క్రీ.పూ. 610-599

**రచన స్థలం :** యూదయ

**కాలపరిమాణం** : బబులోనుచే యూదయ ఆక్రమణ

**ఎవరికోసం వ్రాయబడింది :** యూదయ ఆక్రమణకు ముందు

**ముఖ్య వచనం :** 2:4- "వారు యథార్థపరులు కాక తమలో తాము అతిశయపడుదరు, అయితే నీతిమంతుడు విశ్వాసమూలముగా బ్రదుకును"

**ముఖ్యపదాలు :** "ఎందుకు" "అయ్యో మీకు శ్రమ" (5 సార్లు)

**ఉద్దేశము :** యూదయలో వున్న పాపం విషయంలో దేవుడు పట్టించుకోవడం లేదని హబక్కూకు ఆవేదన చెందాడు గాని బబులోను ద్వారా వారిని శిక్షిస్తానని, ఆ తరువాత బబులోనును శిక్షిస్తానని దేవుడు సెలవిచ్చెను.

**అంశం :** మానవునితో వ్యవహరించడంలో దేవుని సహనం

చెడుచే లోకం ఏలబడుచున్నప్పుడు నీ చుట్టూ వున్న జనం దేవుని చిత్తాన్ని ఉల్లంఘించినప్పుడు, దేవుడు ఎలాంటి చర్య తీసుకోవడం లేదని అనిపించినప్పుడు నీవేమి చేస్తావు? హబక్కూక్ ఇలాంటి సమస్యనే ఎదుర్కొన్నాడు. నెల తరువాత నెల, సంవత్సరం తరువాత సంవత్సరం జాతి మొత్తం పాపంలో మునిగిపోతున్నప్పుడు, "దేవా, ఏదైనా చేయి" అని హబక్కూకు రోధిస్తాడు. అప్పుడు దేవుడు ఏదో చేయుటకు ప్రారంభించాడు - బబులోను వారిచే తన ప్రజలను శిక్షించాడు! అయితే బబులోను వారు మాకంటే పాపులని హబక్కూకు రోధించాడు. అయితే దేవుడు అన్నాడు - "అవును, ఆ విషయం నాక్కూడ తెలుసు, వారికి కూడ నేను తీర్పు తీర్చుతాను"

హబక్కూకు గ్రంథంలో మూడే మూడు అధ్యాయాలు ఉన్నవి. జరుగుచున్న విషయాలపై హబక్కూకు మరియు దేవుని మధ్య జరిగిన సంభాషణ అందులో ఉంది. అంతేగాక మనకు విషయాలు అర్థంకానప్పుడు దేవుడు చేయబోవు సంగతులను ఏ విధంగా అంగీకరించగలము? ఈనాడు మనకు కూడా జరుగుచున్న విషయాలు

ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియని సమయాల్లో మన స్పందన ఎలాగు ఉండాలో సూచిస్తుంది. మనం కూడా దేవునికి దూరంగా వెళ్లిపోయాం, ఒక జాతిగా.

**సమస్యలు (1)** దేవుడు తన ప్రజలను పాపంలోనే జీవించేందుకు ఎందుకు అనుమతినిస్తాడు? దుర్మార్గులు ఎందుకు వర్థిల్లుతారు? దేవునికి నమ్మకంగా వున్న అల్ప సంఖ్యాకులను అణచివేస్తూ  పాపంలో జీవించుటకు దేవుడు ఎందుకు తన ప్రజలకు అనుమతినిస్తాడు? నేడు ప్రజలకు కూడా ఇదే ద్రశ్యాలు వేస్తున్నారు. దేవుడు యుద్ధాన్ని ఎందుకు ఆపడు? మంచివాడు ఎందుకు శ్రమలు అనుభవించాలి? అన్యాయపు సంఘటనలు ఎందుకు జరగాలి? గర్భస్రావాలు కొనసాగేలా దేవుడు ఎందుకు అనుమతినిస్తాన్నాడు? దేవుడు హబక్కూకు ఇచ్చే జవాబు ఎమిటంటే – "నేను సహనం సహిస్తున్నాను". అక్రమములను క్రమపరచుటకు కొంత వ్యవధి అవసరం ఉంటుంది. ఒకవేళ ఆయన మన పట్ల సహనం వహించకపోతే ఎక్కడ ఉండేవారమో? మనం పుట్టుకముందే దేవుడు ఈ లోకానికి తీర్పు తీర్చిఉంటే మనం ఎక్కడ ఉండేవారము? యేసులా ఉండాలనుకునే వారికి సహనం ముఖ్యమైన సుగుణం. సహనం నేడు మచ్చుకైనా కనబడదు. అంతా శరవేగంగా జరిగిపోవాలని కోరుకుంటాం. అయితే దేవుడు ఓపికతో కనిపెట్టుమని మనతో చెబుతున్నాడు (కీర్తనలు 27:14, 40:1). దేవుడు ఎన్నడు ఆలస్యం చేయడు, అలాగని తొందర పడడు. ఆయన తన కాలంలో పని చేస్తాడు. ఆయన సహనంగల దేవుడు.

బబులోను వారిని కూడా విడిచిపెట్టక శిక్షిస్తానని దేవుడు హబక్కూకుతో చెబుతున్నాడు. ఆయన పాపాన్ని పట్టించుకోకుండ ఉండడు గాని తప్పక పట్టించుకుంటాడు, అయితే హబక్కూకు సందేశం, బబులోను వారు యూదా ప్రజలకంటే దుర్మార్గులు వారిచే వీరిని ఎలాగు శిక్షిస్తారు? దేవుడు తన ప్రమాణాన్ని మార్చుకున్నాడా?  లేదు, యూదులు లెక్కఅప్పగించాల్సిందే. దేవుడు తన ప్రజలను పూర్తిగా విసర్జిస్తాడా? అలాగైతే అబ్రహాముతో చేసిన వాగ్దానాల సంగతేమిటి?  తన విశిష్ట జనం నాశనం అవ్వడం వలన తన నామానికి మహిమ ఎలాగు వస్తుది?

**శక్తి (2) :** బహక్కూకు ప్రశ్నలకు దేవుడు జవాభిస్తూ, నేను నీతిటంతుడనని, బబులోను వారికి కూడా తీర్పు తీర్చుతానని సెలవిచ్చాడు. నీతి మంతులు పాపం యొక్క నిత్య పర్యవసానాల నుండి తప్పించబడుదురు. అంతేగాని అలాత్కారికం కాదు.

“నీతిమంతుడు విశ్వాస నిబంధనలో మూడుసార్లు వాక్యానించబడింది (రోమా 1:7, గలతీ 3:11, హెబ్రీ 10:38). సంస్కరణోద్యమాన్ని స్థాపించుటకు మార్టిన్ లూథర్‌ను ప్రేరేపించింది ఈ వచనమే. భక్తిహీనులైనా యూదులైనా, అన్యులైనా నశించెదరు, భక్తిగలవారు ఎవరైనా నిత్యజీవాన్ని పొందుతారు. ఆయన పాపాన్ని పట్టించుకొని తీరుతాడు. తప్పక దానికి తీర్పు తీర్చుతాడు (గలతి. 6:7). “హబక్కూకు కొంచెం ఓపిక పట్టు” అని దేవుడు అంటున్నాడు. అయితే సహనం అంతా తేలికకాదు. అది సహజంగా రాదు, సహనం నేర్చుకోవాలంటే శ్రమలు కష్టాలగుండా వెళ్లాల్సిందే. (రోమా 5:3, యోబు 1:21, యాకోబు 5:11) మనం ఓపికతో కనిపెట్టినప్పుడు దేవుడు ఎంత గొప్పవాడో మనం చూస్తాం.

**స్తుతి (3)** – దేవుని సార్వత్రిక శక్తిని హబక్కూకు గ్రహించాడు. సర్వసృష్టి ఆయన చేతిపని, ఆయన నియంత్రణలో ఉంది. ప్రకృతి శక్తులన్నియు, రాజ్యాలు అన్నియు ఆయన ఆధీనంలోనే ఉన్నవి. పరిస్థితి చేయిజారినట్లు మాకు అనిపించినప్పటికీ, ఆయన ఇంకా తన నియంత్రణలోనే ఉంచుకున్నాడు. దేవుని సార్వభౌమత్వపు నియంత్రణ క్రిందనే సమస్తం ఉంది. ఏదీ జరిగిన ఆయన యందే నమ్మకం ఉంచాలని, ఆయననే స్తుతించాలని ఆయన నొక్కి పలుకుచున్నాడు. అంజూరపు చెట్లు పూయకుండినను ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను, ఒలీవ చెట్టు కాపులేక యుండినను చేనిలోని పైరు పంటకు రాకపోయినను, గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను, పొలములో పశువులు లేకపోయినను నేను యెహోవాయందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించేదను. ప్రభువుయగు యెహోవాయే నాకు బలము. ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును. ఉన్నత స్థలముల మీద ఆయన నన్ను నడువచేయును.

## హబక్కూకు సంక్షిప్త వివరణ

### 1. సమస్యలు (ప్రశ్నలు) 1

ఎ) ప్రశ్న 1 : పాపంలో జీవించుటకు దేవుడు ఎందుకు ప్రజలకు

అనుమతిస్తాడు? 1-4

బి) జవాబు 1: యూదులను శిక్షించుటకు దేవుడు బబులోను వారిని వాడుకుంటాడు 1:5-11

సి) ప్రశ్న 2 : తన ప్రజలను శిక్షించుటకు దేవుడు అవిశ్వాసులను ఏలాగు వాడుకుంటాడు? 1:2-2:1

**2. శక్తి (జవాబులు) 2**

జవాబు 2: “దేవుడు నీతిమంతుడు బబులోని వారిని కూడా శిక్షిస్తాడు 2:2-20

**3. స్తుతి : స్పందన (3)**


1) దేవుని వ్యక్తిత్వాన్ని బట్టే స్తుతి 3:1-3

2) దేవుని శక్తిని బట్టే స్తుతి 3:4-7

3) దేవుని ఉద్దేశాన్ని బట్టే స్తుతి 3:8-16

4) దేవునియందలి విశ్వాసాన్ని బట్టే స్తుతి 3:17-19

# 17. అష్షూరు చెర




**ముఖ్య సంఘటన :** ఉత్తర రాజ్యం (ఇశ్రాయేలు) అష్షూరు వారిచే చెరపట్టబడుట


**బైబిలు వాచనం :** 2 రాజులు 17:18 – కాబట్టి యెహోవా ఇశ్రాయేలు వారియందు బహుగా కోపగించి, తన సముఖములో నుండి వారిని వెళ్లగొట్టెను గనుక యూదా గోత్రములో కాక మరి ఏ గోత్రమును శేషించి ఉండలేదు.


**కాలము:** క్రీ.పూ. 722

**ఈ కాలంలో ప్రపంచ సంఘటనలు:** పర్శ్యలో జోరాస్ట్రర్

**భౌగోళిక స్థలం :** పాలస్తీనా నుండి అష్షూరు






బైబిల్ చరిత్ర ఈ కాలంలో ఉత్తర రాజ్యం, ఇశ్రాయేలు అష్షూరు సామ్రాజ్యాయలచే చెపట్టబడింది. ఆ కాలంలో అష్షూరు ప్రపంచశక్తిగా ఎదిగి చెలామణి అవుచుండెను. వారు ఎంతో దర్మార్గులు, క్రూరులు వారు ఇతర దేశాలపై దాఢి చేసి ఆక్రమించుకున్నారు. ఇశ్రాయేలు దేశంపై నాలుగైదు సార్లు దాఢి చేసారు మరియు ఆధిక మొత్తంలో కప్పం కట్టించుకున్నారు. క్రీ.పూ. 720లో ఇశ్రాయేలు ముఖ్యపట్టణము, సమరయ ఆక్రమణకు గురైంది. ఉత్తర రాజ్యం సుమారు 200 సంవత్సరాలు ఉనికిని కలిగిఉంది. ఉత్తర రాజ్యాన్ని పాలించిన 19 మంది రాజులలో ప్రతి ఒక్కరు దర్మార్గులే, ఒక్కడు కూడా దైవభక్తిగల రాజు లేడు.

అష్షూరు వారు ఏ దేశాన్ని ఆక్రమించుకుంటే ఆ దేశాన్ని సర్వనాశనం చేయడం, అందులో నివాసం ముంటున్న ప్రజలను చెరపట్టడం వాడుక. అంతేగాకుండా తమ దేశంలో వున్న కొంతమందిని ఇతర దేశాలకు పంపించడం. ఆ విధంగా అష్షూరు వారిలో కొంత మంది ఇశ్రాయేలు దేశానికి పంపించి, అక్కడ విడిచిపెట్టబడిన వారితో వివాహాలు జరిపి నూతన తెగను ఉనికిలోకి తెచ్చేవారు. ఆ విధంగా పుట్టిన పిల్లలు సగం యూదులుగా పరిగణించబడతారు. వీరినే సమరయలు అంటారు. అందుకే యెరూషలేము పట్టణాన్ని పునర్నిర్మించేటప్పుడు సమరయల సహాయాన్ని తీసుకొనుటకు నెహెమ్యా నిరాకరించెను. యేసు రోజుల్లో కూడా యూదులు సమరయులను నిరాకరించే వారు (నెహెమ్యా 2:19-20, యోహాను 4:1-9, లూకా 10:33, 17:16, యోహాను 8:44). యూదయ ప్రాంతాన్ని అష్షూరు వారు జయించుటకు దేవుడు అనుమతినివ్వలేదు ఎందుకంటే వారి సంతానం మతాంతర వివాహాలు చేసుకొనుట ఆయనకు ఇష్టంలేకపోయెను.

ఈ పదిగ్రోతాల వారు అష్షూరుకు కొనిపోబడినప్పుడు శేషం విశ్వాసాన్ని పోగొట్టుకోలేదు వారు ఇశ్రాయేలు దేశం నుండి యూదయ ప్రాంతానికి తరలి వెళ్ళారు. ఆ విధంగా యూదయ 12 గోత్రాలతో కూడిన నిజమైన యూదుల దేశంగా మారిపోయింది. ఆ విధంగా ఏ గోత్రం నాశనం కాలేదు (యాకోబు 1:1, అ.కా. 26:6-7). అయితే ఏవరైతే అష్షూరు దేశానికి చెరపట్టబడ్డారో వారు తిరిగి ఇశ్రాయేలు దేశానికి రాలేదు. ఆ విధంగా ఇశ్రాయేలు దేశం తిరిగి నిలువలేక పోయింది.

దేవునిచే ఎంతో అధికంగా దీవించబడిన ప్రజల ముగింపు ఎంత విచారకరమో చూడుడి. బైబిలు అంతటిలో ఆ విధానాన్నే మనం చూస్తాం. దేవుడు ప్రేమతో, కృపతో ప్రజలను చేరుతాడు గాని మానవులే తిరస్కరిస్తూ అవిధేయత చూపుతున్నారు. ఆయన ఆహ్వానాన్ని స్వీకరించుట లేదు. ఇంకా వారు పతన స్థితిలోనే ఉంటున్నారు. నేటి పరిస్థితి కూడా అదే!

# 18. బబులోను చెర

**ముఖ్య సంఘటనలు:** బబులోనులో యూదుల చెర

**ముఖ్య వ్యక్తి :** యిర్మీయా

**బైబిలులోని గ్రంథాలు :** యిర్మీయా, విలాపవాక్యాలు.

**బైబిలు వచనం :** యిర్మీయా 21:14 – "మీ క్రియల ఫలములను బట్టి మిమ్మును దండించెదను...."





బబులోను చెర

2 దిన. 36:15-19- "వారి పితరుల దేవుడైన యెహోవా తన జనులయందును తన నివాసస్థలమందును కటాక్షము గలవాడై వారి యొద్దకు తన దూతలద్వారా వర్తమానము పంపుచువచ్చెను. ఆయన పెందలకడనే లేచి పంపుచూ వచ్చినను వారు దేవుని దూతలను ఎగతాళి చేయుచు, ఆయన వాక్యములను తృణీకరించుచూ రాగా, నివారింప శక్యము కాకుండ యెహోవా కోపము ఆయన జనుల మీదికి వచ్చెను. ఆయన వారి మీదికి కల్దీయ రాజును రప్పింపగా అతడు వారికి పరిశుద్ధ స్థలముగా నున్న మందిరములోనే వారి యువకులను ఖడ్గము చేత సంహారించెను. అతడు యౌవనులయందైనను, యుతులయందైనను, ముసలివారి యందైనను, వెరసిన తలవెండ్రుకలుగల వారియందైనను కనికరింపలేదు. దేవుడు వారినందరిని అతని చేతికప్పగించెను. మరియు బబులోను రాజు పెద్దవేమి చిన్నవేమి దేవుని మందిరపు ఉపకరణములన్నిటిని, యెహెూవా మందిరపు నిధులలోనిదేమి రాజు నిధులలోనిదేమి , అధిపతుల నిధులలోనిదేయు, దొరికిన ద్రవ్యమంతయు బబులోనుకు తీసికొని పోయెను. అదియు గాక కల్దీయులు దేవుని మందిరమును తగులబెట్టి, యెరూషలేము ప్రాకారమును పడగొట్టి దాని యొక్క నగరులన్నిటిని కాల్చివేసిరి. దానిలోని ప్రశస్తమైన వస్తువులన్నిటిని బొత్తిగా పాడుచేసిరి"

**కాలము:** క్రీ.పూ. 586

**భౌగోళిక స్థలం :** పాలస్తీనా, బబులోను.







ఈ విభాగం యూదయ ప్రాంతం ఏ విధంగా చెరపట్టబడిందో దానిమీద దృష్టినిలపాలి. దక్షిణ రాజ్యమైన యూదయ ఒక దేశంగా ఉత్తర రాజ్యం అష్షూరు దేశానికి చెరపట్టబడిన 150 సంవత్సరాల వరకు కొనసాగింది. చివరికి బబులోనుచే చెరపట్టబడింది. యూదయ రాజ్యాన్ని 20 మంది రాజులు ఏలారు. అందులో కేవలం 8 మంది మాత్రమే భక్తిగలవారు.

అనేక మంది ప్రవక్తలచే అనేక మారులు హెచ్చరింపబడినప్పటికీ, దక్షిణ రాజ్యం దేవుని నుండి వైదొలగి అన్య దేవతలను ఆరంభించుటకు పూనుకుంది. అయితే అప్పుడప్పుడు అక్కడక్కడ ఉజ్జీవం కలిగినప్పటికీ ఎక్కువ కాలం నిలువలేదు. చివరికి బబులోను నుండి తీర్పు రానేవచ్చింది, ఆ కాలంలో బబులోను సామ్రాజ్యం ప్రపంచ శక్తి గా ఎదిగి శాషిస్తుండెను. క్రీ.పూ 605లో బబులోను యూదయమీద దాడిచేసి దానియేలుతో సహా అనేక మందిని చెరకొని పోయెను (దాని. 1:1–6). క్రీ.పూ. 597లో యెహోయాకీము బంధిగా చెరపట్టబడెను (2 దిన. 36:5–6). మూడు మాసాల, పదిరోజుల తరువాత యెహోయాకీము, ఇతర రాజ కుటుంబ

సభ్యులతో పాటు చెరపట్టబడిరి (2 దిన. 36:9–10) 2 రాజులు 24:15–17). చివరికి, క్రీ.పూ. 586లో ఒకటిన్నర సంవత్సరాల స్వాధీనం అనంతరం యెరూషలేము ఆక్రమించబడి ధ్వంసం చేయబడింది. దేవాలయములోని పరికరములతో పాటు అనేక మంది చెరపట్టబడిరి. నిరుపేదలే విడిచిపెట్టబడిరి (2 రాజులు 25).

70 సంవత్సారాల తరువాత దేవుడు తన ప్రజలను వారి స్వదేశానికి వెళ్లుటకు అనుమతించెను (యిర్మీ 25:12, 20:10). క్రీ.పూ 516లో కొరేషు ఏలుబడిలో కొంతమంది యూదులకు అనుమతినిచ్చాడు. అయితే బబులోను చెర యూదుల మీద చిరకాలం నిలిచిపోయే ప్రభావాన్ని చూపించింది. ఒక్క విషయములో, విగ్రహారాధన జోలికి నేటికి వెళ్లలేదు. వారు వ్యాపార లావాదేవీలో విశిష్టమైనవారిగా ముద్ర వేసుకున్నారు. గుత్తాధిపత్యానికి దూరంగా వున్నారు. యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించ పోయినప్పటికీ, దేవుడు తన ఎంపిక జనులుగా వారిని కాపాడుతూ దీవిస్తూనే ఉన్నాడు.

# యిర్మీయా - ఆఖరు అవకాశం

**శీర్షిక:–** యిర్మీయా

**రచయిత:** యిర్మీయా 66 సంవత్సరాలు ప్రవక్తగా ఉన్నాడు

**రచన కాలం:** యూదయ, ఐగుప్తు

**కాల పరిమాణం** – క్రీ.పూ. 826–560

**ఎవరికోసం వ్రాయబడింది** – యూదయు, యెరూషలేములోని యూదులు




**యిర్మీయా - ఆఖరు అవకాశం**

**ముఖ్యవచనాలు :** 21:17, 14 – "అటు తరువాత నేను యూదా దేశపువాడైన సిద్కియాను, అతని ఉద్యోగస్తులను, తెగులును ఖడ్గమును క్షామమును తప్పించుకొని శేషించిన ప్రజలను బబులోను రాజైన నెబుకద్నేజరు చేతికి అప్పగించెదను. అతడు వారియందు అనుగ్రహించకయు, వారిని కనికరింపకయు, వారి యెడల జాలిపడకయు వారిని కత్తివాత హతము చేయుము... మీ క్రియల ఫలమును బట్టి మిమ్మును దండించెదను, నేను దాని అరణ్యములో అగ్ని రగుల బెట్టదను, అది దాని చుట్టూ నున్న ప్రాంతములన్నిటిని కాల్చివేయును, ఇదే యెహోవా వాక్కు".

**ముఖ్యపదాలు :** అతిక్రమము /పాపం/ 53 సార్లు "చెర" 51 సార్లు, చెదరగొట్టుట – 14 సార్లు "కీడు" 81 సార్లు

**ఉద్దేశము :** యూదయ పాపం బబులోను చెరకుకారణమైంది అని చూపించుట

**అంశం :** పశ్చాత్తాపపడి, పాపం నుండి మరలుకొని తీర్పు నుండి తప్పించుకొనుటకు ఆకరి మనవి.... విశ్వంలో దేవుడు నిర్మించిన మారజాలని నియమం గురుత్వాకర్షణ శక్తి. పైకి వెళ్లిన ప్రతిది క్రిందికి రావలసిందే. పర్యవసావాలు లేకుండా నియముల ఉల్లంఘన జరుగదు. దేవుడు ఏర్పాటు చేసిన ప్రతినియము మీరినప్పుడు పర్యవసాణలను తప్పించుకోలేము.

భౌతిక నియమాలలాగే అధ్యాత్మిక నియమాలు కూడ ఉన్నవి. అందులో ఒకటి పాపము తీర్పును తీసుకఇని వస్తుంది. పాపం చేసి ఈ నియమాన్ని ఉల్లంఘించి

చూడు తప్పక పర్యవసానాలను ఎదుర్కోవలసి వస్తుంది. దురదృష్టవశాత్తు ఈ నిరుములను ఉల్లంఘించి పర్యవసానాలను భరిస్తాము. యూదయలో పిలుస్తున్న యూదుల ఈ పాఠాన్ని కఠినంగా నేర్చుకున్నారు. వారిని హెచ్చరించుటకు దేవుడు యిర్మీయాను పంపించాడు గాని వారు వినుటకు ఇష్టపడలేదు. చివరికి తీర్పును ఎదుర్కొనవలసి వచ్చింది. యిర్మీయా : చిన్న ప్రాయంలో ఉండగానే ప్రవక్తగా పిలువబడ్డాడు. భయంకరమైన సమయంలో ఉన్నందున్న వివాహం చేసుకోకూడదని చెప్పాడు. యూదయ ప్రాంతాన్ని పరిపాలించిన చివరి 5గురు రాజులు కాలములో 66 సంవత్సరాల పాటు పరిచర్య చేశాడు ఆయన సందేశం హృదయాన్ని బ్రద్ధలుచేసింది. ఆయన ప్రకటిస్తుండగా తరుచుగా ఏడ్చేవాడు అందుకే ఆయనకు 'ఏడ్చే ప్రవక్త' గా పేరు పెట్టబడెను. ఆయన సందేశం ఎంతగానో ఆయనను గాయపరచేది, ప్రకటించకుండా మానేయాలనుకున్నాడు. అయితే దేవుడు ఆయనను విడచి పెట్టలేదు. ఎంతో కాలం పరిచర్య చేసిన ఒక్కడంటే ఒక్కడు కూడా మారుమనస్సు పొందలేదు. తిరస్కరించబడ్డాడు, ద్వేషానికి గురెయ్యాడు, బంధించబడ్డాడు. చెరలో వేయబడి – కొట్టబడెను, నిందల పాలయ్యెను. బబులోనువారు యెరూషలేమును ఆక్రమించుకొన్న తరువాత్ స్వేచ్ఛకోసం ఐగుప్తుకు పారిపోయిన యూదులలో యిర్మీయా కూడా ఐగుప్తుకు బలవంతంగా వెళ్లెను. అక్కడే యిర్మీయా రాళ్లతో కొట్టబడి చంపబడెను.

**యూదులకు ఆఖరు అవకాశం : (1-45 అధ్యా)** – రాబోయే వినాశాన్ని గురించి యిర్మియా ద్వారా దేవుడు యూదులను హెచ్చరిస్తాడు. వారు దుష్టత్వముతో మునిగిపోయారు. జాతి మొత్తం పశ్చాత్తాపడడే సమయం దాటి పోయింది, అయితే వ్యక్తులు పశాత్తాపపడి రక్షించబడవచ్చును అయితే ఆలాగు ఎవ్వరు చేయలేదు. పాపం యొక్క తీవ్రతను వారు గ్రహించక పోయిరి. యిర్మియా మరియు కొంత మంది శేషం మాత్రమే పాపాన్ని పాపంగా గుర్తించి పశ్చాత్తాపపడుటకు ముందుకొచ్చారు. దేవుని ప్రజలు వేషదారులు, గర్విష్టులు, దేవుని విషయాల పట్ల నిర్లక్ష్యదోరణి గలిగిన వారు. బాహ్యంగా వారు విజయవంతమైన, సమృద్ధిగల జీవితాన్ని అనుభవిస్తున్నారు గాని అంతరంగంలో మాన్యత,అవినీతి దాగివుండి. యిర్మియా తన మాటలు, చేష్టల ద్వారా ప్రజలలో వున్న పాప భూయిష్ఠతను గురించి చూపించుటకు ప్రయత్నించాడు. ఆయన పెండ్లి చేసుకోలేదు, విందులకు, వినోదాలకు, పండుగలకు దూరంగా ఉన్నాడు. తాను రూపొందించిన వేగం మీద దేవుని

స్వారభౌమత్వపు అధికారాన్ని చాటి చెప్పుటకు మట్టి కుండను బ్రద్ధలు కొట్టి చూపించాడు యిర్మీయా. మరోసారు కట్టతో చేసిన కాడిని ఆధరించి అతి త్వరలోనే బంధకాలతో చెరపట్టబడబోవుచున్నారని చూపించాడు.

అయినా తీర్పులో కూడా నిరీక్షణ కిరణం ఉంది. 70 ఏండ్ల చెర అనంతరం తిరిగి యెరూషలేముకు వచ్చుటకు అనుమతి నిశ్చయించబడును. అంతేగాక దేవుడే దావీదు సింహాసం మీద కూర్చొని ఏలబోయే భవిష్యత్ గలదు. నిరాశ జనక పరిస్థితిలో ఈ శుభ నిరీక్షణను దృష్టిలో ఉంచుకొని యిర్మీయా కొంత స్థలాన్ని పట్టణ ప్రాకారాలను అనుకొని కొన్నాడు. బబులోను వారు వారిమీద దాడి చేసి బంధించి చెరగొనిపోతారని తెలిసికూడా ప్రజలు పశ్చాత్తాపపడలేదు. ఎంతో గర్విష్టులును, కఠిన హృదయులైరి. బబులోను వారు వచ్చి అనేకులను చంపి, పట్టణాన్ని ఆక్రమించుకున్నప్పటికీ, వారు దేవుని వైపు మరలలేదు. పాపం తప్పక తీర్పు తీర్చబడును అనేది దేవుని నియమం, దానికి తిరుగలేదు.

**అన్యులకు చవిరి అవకాశం (46-51) -** ఏది విత్తుతామో దానే కోస్తాం అనే సూత్రం కేవలం యూదులకు మాత్రమే వర్తించదు, అన్ని దేశాలవారికి, జాతులకు వర్తిస్తుంది. ఎవరైతే పశ్చాత్తాపపడరో వారికి తీర్పు తీర్చబడును. తన ప్రజలకే మొదట దేవుడు తీర్పుతీర్చుతాడు (1పేతు. 4:17), అంతిమంగా అందరికి తీర్చబడను. ఎవరు తప్పించుకోలేరు.

**నేడు ఇంకా దేవుడు పాపానికి తీర్పుతీర్చును :** దేవుడు తన సూత్రాన్ని మార్చుకున్నాడు అని ఎవరు భావించకూడదు. సిలువవైపు చూడుము పాపం పట్ల దేవుని వైఖరిని సిలువ ఋజువుపరచును. తన ఆధిక్యతను కుమారుని మీద పాపం యొక్క తీర్పును తీర్చుటకు ఇష్టపడ్డాడు. అలాంటప్పుడు మనకు తీర్పు తీర్చబడదని ఎలాగనుకుంటావు? వాస్తవానికి మన పాపం నుండి బయపడుటకు ఒకే ఒక మార్గం సిలువ. మన పాపానికి దేవుని తీర్పును అంగీకరిస్తూ యేసు మన కొరకు చేసిన బలియాగాన్ని అంగీకరించితే మనకు పాపక్షమాపణ, నిత్యజీవం దొరుకును. యేసు మన పాప పర్యవసానాలను తన మీదికి తీసుకున్నాడు, ఆయన రక్షణ వరాన్ని ఉచితంగా స్వీకరించాలి. అలా చేయకపోతే మన పాపాల తీర్పు తీర్చబడతాయి. పరిశుద్ధుడైన దేవుడు పాపాన్ని పట్టింకోకుండా ఉండడు. ఒకవేళ ఆయన పాపానికి తీర్పు తీర్చకపోతే దేవుడు దేవుడేకాడు, అలాంటి వాడిని మనంక్షమించలేము,

ప్రేమించలేము. ఒక రోజున, ముందో, వెనుకో దేశ పాపలకు తీర్పుతీర్చుతాడు, ఎందుకనగా, యిర్మీయా కాలంలో వలె మానవుడు నేడు దేవుడు పాపాన్ని తీర్పు తీర్చుతాడనే నియమాన్ని నమ్మట లేదు. మన పాపాలకు అపరాధ రుసుమును ఆయన చెల్లించాడని మనం నమ్మినట్లయితే మనం నిత్య జీవాన్ని పొందగలము. ఆయన ఎంతటి దయగల, కరుణగల దేవుడో గదా! యేసు రక్తంతో నీ ప్రతి పాపం కప్పివేయబడునట్లుగా చేయును!

**యిర్మీయా సంక్షిప్త వివరణ :**

పీఠిక, యిర్మీయా పిలుపు - 1

**1. యూదులకు ఆఖరు అవకాశం - 2-45**

ఎ) యూదయ ఖండన 2-25

1) యూదయకు తీర్పు తీర్చబడును 2-6

2) యూదయ విగ్రహారాధన 7:10

3) యూదయ తిరుగుబాటు 11-15

4) యూదయ పాపం 16-20

5) యూదయ చెర - 21-25

బి) యిర్మీయా పరస్పర విరుద్ధత 26-29

సి) యిర్మీయా నుండి ఉపశమనం - 30-33

డి) యిర్మీయా నిలకడతనం - 34-45

1) పతనానికి ముందు యెరూషలేము - 31-33

2) పతనసమయంలో యెరూషలేము - 37-39

3) పతనానాంతరం యెరూషలేము 40-45

**2. అన్యులకు చివరి అవకాశం 46-51**

ఐగుప్తు, పిలిస్తీయా,మోయాబు, అమ్మోను, ఏదోము, దమస్కు, అరేమియా, ఏలాము, బబులోను

**అనుబంధం** : యెరూషలేము పతనం - 52

# విలాపవాక్యములు : పాపం విచారాన్ని తెస్తుంది

**శీర్షిక :** సప్టైజింట్ నుండి, యిర్మీయ ఏడ్పు

**రచయిత :** యిర్మీయా

**రచన తేది :** క్రీ.పూ. 586

**రచన స్థలం :** యెరూషలేము

**రచన కాలం :** యెరూషలేము పతనం – క్రీ.పూ. 586




**ఎవరికోసం వ్రాయబడింది :** యూదయ మరియు యెరూషలేము అలాగే యెరూషలేము పతనాన్ని చూచిన వారికి.

**ముఖ్యవచనము :** 1:1 – "జనభరితమైన పట్టణము ఎట్లు ఏకాకియై దు:ఖాక్రాంతమాయెను? అది విధవరాలి వంటిదాయెను. అన్యజనులలో ఘనతకెక్కినది సంస్థానములో రాజకుమైర్తెయైనది ఎట్లు పన్ను చెల్లించునదైపోయెను"

ముఖ్యపదాలు : సియోను (యెరూషలేము 15 సార్లు); యెరూషలేము (7సార్లు) ; ఏకాకి (7 సార్లు)

**ఉద్దేశము :** పాపాన్ని బట్టి యెరూషలేము నాశనం పట్ల యిర్మీయా దు:ఖాన్ని చూపించుట

**అంశం :** యెరూషలేము నాశనంపై విలపించుట

ఇలాంటి దుస్థితిలో నీకు నీవు ఒక క్షణం ఆలోచించుకొనుము. ఎవరో ఒకరు నిన్ను కొద్దిరోజులుగా గాయపరుస్తున్నారను కొనుము. ఆ కారణంగా నిన్ను ఇబ్బంది పెడుతూ విమర్శిస్తున్నారు. నీగురుంచి అనేక అబద్దాలను నీ స్నేహితులతో చెబుతూ నీమీద భౌతిక దాడికూడా ప్రయత్నించారు. రానురాను మితిమీరిపోతున్నాయి వారి ఆగడాలు. తరువాత వారికి ప్రమాదం జరిగి కాళ్లు చేతులు విరిగాయని విన్నారు. నీ స్పందన ఎలాగుంటుంది? నీ అంతరంగంలో ఎలాంటి భావనకలుగును? వారికి కలిగిన అపదను బట్టి రోదిస్తావా? యిర్మీయా అలాంటి పరిస్థితిలోనే ఉన్నాడు. ఆయనను చిత్రహింసపెట్టి ఆయనను చంపడానికి ప్రయత్నించిన ప్రజలు ఇప్పుడు ఆపదల్లో ఇరుక్కొని పోయారు. వారు తన ప్రజలే, తన జాతివారే కాబట్టి వారిని బట్టి రోధిస్తూన్నాడు. అందుకే ఆయనను "విలపించే ప్రవక్త" అంటారు.

**విలాపములు :** "విలపించుట" అనగా దు:ఖంతో అంగలార్చుట, గట్టిగా విచారించుట. ఇందులో 5 సమాధి విలాపాలు ఉన్నవి. బైబిలు అంతటిలో దు:ఖంతో నిండిన గ్రంథం ఇది. క్రీ.పూ. 586లో ఇది వ్రాయబడింది. అప్పటి నుండి క్రీ.పూ. 946 వరకు యూదులు తమ భూభాగాన్ని పాలననే లేదు. నీ దేశాన్ని చైనా ఆక్రమించుకొని పట్టణాలను, పంటలను ద్వంసం చేస్తూ ప్రజలను చంపటమో లేదా బానిసలుగా కొనిపోవడమో చేస్తే, కరువుకాటకాలు రాజ్యమేలుతాయి. ప్రజలు ఆకలితో అలమటిస్తూ దేన్నైనా తినడానికి ఇష్టపడతారు. చివరికి వారి పిల్లలను చంపుకొని తినేందుకు కూడా వెనుకాడరు. మృతకళేబరాలు రోడ్డు మీద పడి కంపుకొడుతున్నాయి. ఎండవేడికి కుతకుత ఉడికిపోతున్నారు, ఉబ్బిపోయి పిగిలిపోతున్నారు. బ్రతికిన వారు బానిసలుగా చెరపట్టబడ్డారు.

యూదయ, యెరూషలేముకు ఇలాంటి గతే పట్టింది. ఇలాంటి దుర్గతి పడుతుందని యిర్మీయా ముందే ఎరిగి 40 సం॥లుగా జనులను హెచ్చరిస్తూ వచ్చాడు ఎవ్వరు కూడా ఆయన మాటను విన లేదు. వినాశనాన్ని కండ్లార చూచి యిర్మీయా ఐదు పద్య కావ్యాలు, విలాప వాక్యాలుగా వ్రాశాడు. ప్రతి దానిలో 22 వచనాలు ఉంటాయి, మధ్య అధ్యాయంలో మాత్రం 66 వచనాలు ఉంటాయి. ప్రతి పద్యం దేవునికి చేసే ప్రార్థనతో ముగిస్తుంది.

**యెరూషలేము : ఏకాకిగా మారింది (1)** – ఒంటరిగా ఉన్నా విధవరాలితో యెరూషలేము పోల్చబడింది. సానుభూతి, ఓదార్పు కోసం విలపిస్తుంది గాని ఎవ్వరూ దగ్గరకు రావడం లేదు. ఆమె గర్వం, స్వార్థంతో ఈ స్తితికి చేరుకుని దీనంగా రోధిస్తుంది. ఆమె విచారాన్ని మొదటి అధ్యాయం వర్ణిస్తుంది. ప్రజలు పాపాన్ని బట్టి యెహోవా కోపగించుకున్నాడు రెండవ అధ్యాయంలో వివరించబడింది. అందుకే వారు శ్రమపడుచున్నారు. పాపాం విచారాన్ని తెస్తుంది. ఇంకా దేవుడు కరుణగలవాడు, ఆయన క్షమించి పునరుద్ధరిస్తాడు (3 అద్యా). యిర్మీయా ఏ విధంగా నిరీక్షణ కలిగివున్నాడు సుదీర్ఘంగా వివిరిస్తున్నాడు. శ్రమలనుభవిస్తున్న ప్రజలతో తన్నుతాను గుర్తుంచుకొను చున్నాడు. పాపం విచారాన్ని తెస్తుందని యూదలు నేర్చుకుంటున్నారు. కఠిన శ్రమలలో ప్రతి ఒక్కరు కఠిన శ్రమల గుండా వెళ్తూ ఈ పాఠాన్ని నేర్చుకోలేమో అనిపిస్తుంది. ఆ సూత్రానికి మినహా యింపు లేదు, ఇంతరుల పాపాన్ని బట్టి అమాయకులు బలిఅవుతారు అయినా, యిర్మీయా దేవునియందే

నిరీక్షించాడు.

మరలా, విషాదం 4 అద్యాయాలో వర్ణించబడింది. యెరూషలేము ఏవిధంగా ఓటమికి గురైందో, ఒకప్పుడు ఎట్లుండెనో, ఇప్పుడు ఎట్లానుందో చెప్పబడింది. ఒకప్పటి సంపద, ఘనత ఇప్పుడు కరువు కాటకాలుగా మారిపోయాయి. ఇదంతయు ప్రజలు,నాయకుల పాప ఫలితమే ఇలాగు జరుగుతుందని కలలో కూడా వారు ఊహించలేదు, 150 సంవత్సరాల క్రింద తమ పొరుగున వున్న ఇశ్రాయేలు దేశానికి జరిగినప్పటికీ.

ఆఖరు ఆధ్యాయంలో ప్రజలో ఆనందం ఆచూకి లేదు. యిర్మీయాలో వారి బాధను, ఇబ్బందిని పరచుకొని సహాయం చేయమని మనవి చేశారు. ఆకరుగా శక్తి వంతమైన ప్రార్థన చేశారు, వారిని పునరుద్ధరించమని వారు దేవుని సార్వభౌమత్వాన్ని గుర్తించాడు. ఈ గ్రంథం వ్యదితో కూడిన మాటతో ముగిస్తుంది. “నీవు మమ్మును బొత్తిగా విసర్జించి యున్నావు. నీ మహాగ్రత మా మీదికి వచ్చినది” ఈ గ్రంథం యొక్క సందేశము సుస్పష్టం : పాపం విచారాన్ని తెస్తుంది. ఏదోనుతోటలో మొదలైంది నేటి వరకు కొనసాగుతూనే ఉంది. మనం పాపం చేసే పశ్చాత్తాపడపడమని ఆయన వత్తిడి చేయదు, గాని పాపం యొక్క పర్యవసానాలను మనమే భరించాల్సి ఉంటుంది. గుర్తుంచుకొనుము, పాపం దు:ఖాన్ని తెస్తుంది!

**విలాప వాక్యములు సంక్షిప్త వివరణ :**

**1. నిస్పృహ 1-2**

ఎ) యెరూషలేము ఏకాకి మారింది 1

1. ప్రజలు ఏకాకిగా మిగిలిపోయారు 1:1-11
2. సానుభూతి కరువాయే 1:12-22

బి) యెహోవా కోపగించుకున్నాడు 2

1. కోపపడిన దేవుడు 2:1-10
2. విలపించే ప్రవక్త 2:11-19

3. పతనమైన పట్టణం 2:20–22

**2. నిరీక్షణ 3**

ఎ) యిర్మీయా బాధలు 3:1–18

బి) యిర్మీయా నిరీక్షణ 3:19–39

సి) యిర్మీయా ప్రార్థన 3:40–66

**3. కృత నిశ్చయత 4–5**

ఎ) యెరూషలేము ఓటమి 4

1. దాడికి గురైన పట్టణం 4:1–11

2) పరువు కోల్పోయిన పట్టణం 4:12–22

బి) ఆనందం ఆచూకి లేదు 5

1) “మమ్ములను జ్ఞాపకం చేసికొనుము” 5:1–16

2) “మమ్ములను పునరుద్ధరించుము” 5:19–22

# 19. దానియేలు





**ముఖ్య సంఘటనలు :** బబులోనులో దానియేలు చెర

**ముఖ్య ప్రజలు :** దానియేలు,హననీయ, అజరహ్యా మిశాక్

**బైబిలులోని గ్రంధాలు :** దానియేలు, యెహెజ్కేలు

**బైబిలు వచనాలు** దానియేలు 6:10-11 - "ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తన ఇంటికి వెళ్లి, యథాప్రకారముగా అనుదినము ముమ్మారు మొకాళ్లుని, తన ఇంటి పైగది కిటికీలు యెరూషలేము తట్టునకు తెరువబడి యుండగా తన దేవునికి ప్రార్ధన చేయుచు ఆయనను స్తుతించుచువచ్చెను ఆ మనుష్యులు గుంపుకూడి వచ్చి దానియేలు తన దేవుని ప్రార్ధనచేయుటయు ఆయనను బతిమాలుకొనుటను చూచి..."



**కాలము :** క్రీ.పూ. 605 – 536

**భౌగోళిక స్థలం –** పాలస్తీనా, బబులోను

బైబిలు విహారా వీక్షణతో దానియేలు గుర్తుంచుకోవడం విశేషం. యూదులు బబులోనుకు చెరపట్టబడిన కాలంలో దానియేలు జీవించెను. దానియేలు ప్రార్థన పరుడు, భక్తిపరుడు. దేవుని నుండి ఎన్నో అద్భుత ప్రత్యక్షతలు పొందెను. క్రీ.పూ 605లో బబులోనుకు చెరగొని పోబడెను. (దాని. 1:1–6). దేవునికి మహిమ తెచ్చే విధంగా జీవించెను. క్రీ.పూ. 597లో యెహెజ్కేలు కూడా బబులోనుకు చెరపట్టబడెను. మన విహార నిరీక్షణలో ఇది మరో విచారకమైన ఘట్టం. అయితే దీని ద్వారా దేవుడు కొందరిని తనవైపు మళ్లించుకొనగలిగాడు. ఐగుప్తు చెరగొనిపోబడిన విధంగా ఇది ఉంటుంది. అయితే ప్రజలు దేవునికి నమ్మకంగా ఉన్నట్లుయితే ఇలాంటి చెరపట్టబడటాలు ఉండేవి కావు.

# దానియేలు - సార్వభౌమత్వము



దానియేలు - సార్వభౌమత్వము

**శీర్షిక :** దానియేలు 'దేవుడే నా న్యాయమూర్తి"

**రచయితి :** దానియేలు

**రచన తేది :** క్రీ.పూ. 605 - 525

**రచన స్థలం :** బబులోను

**కాలప్రమాణం :** 80 ఏండ్లు (605-525 క్రీ.పూ.)

**ఎవరికోసం వ్రాయబడింది :** బబులోనులో వున్న యూదులకు

**ముఖ్య వచనాలు :** 7:13-18 - "రాత్రికలిగిన దర్సనములను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారుడుడై మనష్యకుమారుని పోలిన యొకడు వచ్చి,ఆ మహావృద్ధుని సన్నిధిని ప్రవేశించి,ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులను రాష్ట్రములును ఆయా బాషలు మాటలాడు వారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు అధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడు లయము కాదు. నాకు కలిగిన దర్శనములు నన్ను కలువరపరచుచున్నందున దానియేలను నేను నా దేహములో మనో దు:ఖముగల వాడనైతిని. నేను దగ్గర నిలిచి యున్నవారిలో ఒకని యొద్దకు పాతూ - ఇందును గూర్చిన నిజమంతయు నాకు చెప్పమని అడుగగా, అతడు నాతో మాటలాడి ఆ సంగతుల భావము నాకు తెలియజేసెను. ఎట్లనగా ఈ మహాజంతువులు నాలుగై యుండి లోకమందు ప్రభుత్వము చేయబోవు నలుగురు రాజులను సూచించుచున్నవి. అయితే మహోన్నయాని పరిశుద్ధులే రాజ్యధికారము నొందుదురు, వారు యుగయుగములు యుగాంతముల వరకు రాజ్యమేలుదురు"

**ముఖ్య పదాలు :** "రాజు" (183 సార్లు); "రాజ్యము" 55 (సార్లు); "దానియేలు" 74

**ఉద్ధేశ్యం:** భవిష్యత్తు కోసం దేవుని ప్రణాళికలో, గొప్పతనాన్ని బోధించుట

**అంశం:** ప్రజలనుంచి, దేశాల మీద దేవుడు సార్వభౌముడు.

**దానియేలును కలుసుకుందాం :**

ఒకవేళ ఈ రాత్రి శత్రు దేశం మన దేశం మీద దాఢికి దిగి, ఓడించి అక్కడ ఆ రాజు సేవనిమిత్తం) నిన్ను నీ కుటుంబం నుండి చెరగా కొనిపోతే నీవు ఏమనుకుంటావు? నీవేమిచేస్తావు? నీకేమనిపిస్తుంది. దానియేలు సరిగ్గా ఈ విధంగానే జరిగింది. యూదయ రాజ్యం ఓడిపోతునప్పుడు దానియేలు 145 ఏట బబులోనుకు యెరూషలేము నుండి చెరపట్టబడెను (దానియేలు 1:1-2)

**చెరలోకి (14వ ఏట) :** దానియేలు అనే పేరుకు "దేవుడు నా న్యాయమూర్తి" అని అర్థం. దానియేలు భక్తిగల తల్లిదండ్రులు ఆయనను భక్తి మార్గంలో పెంచారు. ఉత్తర రాజ్యం ఇస్రాయేలు చాలారోజుల క్రితమే అష్షూరు సామ్రాజం వారి చెరకు గురైంది. యూదయ రాజ్యంలో వున్న వారనేకులు మాకు అలాంటి గతిపట్టదు అనుకున్నారు. అయితే దానియేలు తల్లిదండ్రులు అందుకు భిన్నంగా ఆలోచించారు, రాబోయే పరిస్థితిని ముందే ఊహించి విశ్వాసంలో దృడంగా ఉండేలా దానియేలును పెంచారు. అయినా కుటుంబాన్ని, పుట్టిన స్థలాన్ని స్నేహితులను, బంధువులను విడిచి వెళ్లినప్పుడు ఎలా అనిపిస్తుంది, అయితే దేవుడు ఇంకా పరిస్థితులను తన ఆధీనంలోనే ఉంచుకొని యున్నాడని దానియేలుకు తెలుసు అందుకే అతడు ఎంతో నిశ్చంతగా ఉన్నాడు.

**రాజు శిక్షణా కార్యక్రమము - (15వ ఏట)** బబులోను రాజుకు సేవ చేయుటకై దానియేలుకు ప్రత్యేకమైన శిక్షణ ఇయ్యబడింది మంచి జీవితాన్ని సుదీర్ఘకాలం జీవించుటకు ఇదో గొప్ప అవకాశం లేనియెడల బానిసలా యుక్తవయస్సులోనే చనిపోవలసి వస్తుంది. ఇలాంటి అవకాశం అందరికి రాదు. ఈ అవకాశం వస్తే ఇంకేముందు ఎగిరిగంతేయడమే. అయితే దానిలో ఒక తిరకాసుంది అదేమిటంటే,ఆ శిక్షణలో పాల్గొనాలంటే దేవుని నియమాన్ని ఉల్లంఘించి కలుషితమైన ఆహారాన్ని భజించాలి అనగా చంపిన జంతువుల మాంసాన్ని భుజించాలి. ఆ ఆహారం తినకపోతే, బానిసగా ఉండుటకు పంపబడే అవకాశం ఉందని ఎరిగి కూడా దానియేలు అలాంటి ఆహారాన్ని ముట్టనని చెప్పాడు. లక్ష్య సిద్ధి ముఖ్యం కాదు దానిని ఎలాగు సాధించాము అన్నది కూడా ముఖ్యం దానియేలు విశ్వాసం విషయంలో నిష్ఠంగా ఉన్నాడు. దాని పర్యవసానాలను దేవునికే వదలివేశాడు అయితే దేవుడు దానియేలును అన్ని విధాల వర్ధిల్లచేసెను. దేవుని నామానికి మహిమ కలుగును గాక !

**నెబుకద్నేజరు (18వ ఏట) –** కొద్ది కాలానికే మరో సమస్య ఎదురైంది. నేబుకద్నేజరు

రాజు భయంకరమైన కల గన్నాడు. ఆ కలేమిటో ఎవరికి చెప్పలేరు, చెబితే ఎవరికి ఇష్టమొచ్చిన భావన వారు చెప్పుతూ వస్తారు. కలను చెప్పకుండానే, దానిని తెలుసుకొని, దాని భావాన్ని చెప్పాలని రాజాజ్ఞ విడుదలాయెను. అయితే ఆ దేశాంలో వున్న జ్ఞానులు ఎవరూ కూడా రాజు కనిన కలను గాని దాని భావమును గాని చెప్పలేకపోయిరి గనుక రాజు వారినందరిని హతం చేసేను. దేవుడు తన కృప చేత దానియేలుకు ఆ కలను, దాని భావము ఎరుకచేసెను. దానియేలు ఆ విధంగా రాజుకు కలను దాని భావాన్ని చెప్పగానే, దేవుని నామం ఘనపరచబడింది. ఆ కల ఏమిటనగా ఒక పెద్ద విగ్రహం. దాని బంగారు శిరస్సు – బబులోనుకు, వెండి ఛాతి మాదీయ పారసిక మరియు ఇత్తడి తొడలు గ్రీకు మరియు ఇనుప కాళ్లు రోమా సామ్రాజ్యానికి సూచికలు. ప్రపంచ చరిత్ర సంక్షిప్త వివరణ.

**విగ్రహారాధన (20వ ఏట) :** కల భావంను బట్టి నెబుకద్నేజరు ఎంతో ప్రభావితుడై ఒక పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్నాడు. తన రూపంలో ఒక బంగారు ప్రతిమను ఏర్పాటు చేసి దానికి అందరు మ్రొక్కాలి అని ఆజ్ఞాపించాడు. ఆ సమయంలో ఏదో పనిమీద వెళ్లినందున దానియేలు అక్కడ లేడు. అయితే అతని స్నేహితులు షద్రకు,మిషేక్,అబేద్నగోలు మాత్రం ఆ ప్రతిమకు మ్రొక్కమని శపథం పూనారు. మరణ శాసనము ఉందని తెలిసి కూడా వారు రాజు ఆజ్ఞను దిక్కరించారు. ప్రతిమకు మ్రొక్కని వారు మండుచున్న అగ్నిలో పడద్రోయబడతారు. అయినా వారు భయపడక ప్రతిమకు మ్రొక్కలేదు. ఆజ్ఞ ప్రకారం వారిని బందించి మండుచున్న అగ్ని గుండంలో పడవేసిరి. అయితే దేవుడు వారిని అద్భుతంగా అగ్ని నుండి కాపాడారు. వారిని బంధించిన త్రాడు మాత్రం మంటలకు కాలిపోయింది. అగ్నిని వలన వారికి బంధ విముక్తి కలిగిందే తప్ప వారికి ఏ హాని జరుగలేదు. దేవునికి స్తుతి కలుగును గాక! ఆయన సార్వభౌమత్వపు నియంత్రణలో సమస్తం జరిగింది.

**దర్శనం 1 (53వ ఏట) :** తన కాలం నుండి యూగాంతం వరకు రాబోయే ప్రపంచ సామ్రాజ్యాలను గురించి వివరణ దానియేలుకు దర్శనం రూపంలో తెలియచేశాడు. రాబోయే సామ్రాజ్యలను వివరించుటకు ప్రతిమను కాకుండా జంతువులను వాడాడు. : బబులోను కోసం సింహాన్ని, మాదీయ పారసీకం కోసం ఎలుగుబంటిని, గ్రీకు కోనం చిరుతపులిని , రోమ్ కోసం మృగమును వాడెను (దాని 7 అధ్యా). భవిష్యత్ చరిత్ర మీద దేవుని సార్వంభౌమత్వపు అధికారాన్ని స్పష్టంగా బయలుపరచెను

(దిన 2911). "మా దేవుడు ఆకాశమందుండి, తన కిచ్చువచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు" (కీర్తనలు 115:3). ఆయనను గురించి, ఆయన చేస్తున్న పనులను గురించి మనం తెలుసుకోజాలము (యెష. 55:8). ఆయన సార్వభౌమత్వపు ఎంపిక ప్రకారం జరుగును (ప్రకటన 4:11). ఆయన దేవదూతలను, ప్రకృతిని, గత చరిత్రను, భివిష్యత్ చరిత్రను, మానవజాతి సంతతిని నియంత్రిస్తాడు.

**దర్శనం 2 (54 ఏట) :** కొద్దికాలం తరువాత, మధ్య రెండు సామ్రాజ్యాలను గురించి మరింత సమాచారాన్ని ఇచ్చాడు (దాని 8 అద్యా). దేవునికి ఇష్టం కలిగించేవి ఆ రెండు సామ్రాజ్యాలు. ఈ దర్శనంతో పొట్టేలు (మాదీయ పారసీక), మేక (గ్రీకు) వాడబడెను. దృష్టంత వీరి శత్రువుల మీద నిలుపబడింది. అలేగ్జాండర్ ది గ్రేట్ మరియు అంటియోకస్ ఎఫిపానస్ గురించి సవిరణంగా చెప్పబడింది దేవుడు ప్రతి దేశాన్ని,దేశంలో వున్న ప్రతి వ్యక్తిని నియంత్రిస్తున్నాడు. దానియేలు దేవుని బిడ్డ ఎంతో సాత్వీకుడై దేవుని యెదుట నిలువబడెను. ఎందుకనగా ఎవరైనా దేవుని గురించి ఆలోచించితే తప్పక దీనుడై ఉండాల్సిందే.

**నెబుకద్నేజర్ గర్వం అణచబడింది (76వ ఏట)** అందరు సార్వభౌముడైన దేవునిచే అణచివేయబడుదురు నెబుకద్నేజర్ గర్విష్ఠి, పోగరుబోతు, దేవుని సహాయం లేకుండానే బబులోను మహా నగరాన్ని కట్టానని విర్ర వాగాడు. అయితే దేవుడు ఆయనను హెచ్చరించెను (దాని 4:29-31) అయినా దీనుడగుటకు ఇష్టపడలేదు. సహాయం కోసం దేవుని దగ్గరవచ్చి నిడుదల కోసం ప్రాధేయపడేదాక ఏడు సంవత్సరాలు జంతువుగా జీవించుటకు ప్రయత్నించుటకు దేవుడు అనుమతినిచ్చెను. ఎప్పుడైతే దేవునికే సమస్త మహిమను, ఘనతను ఆపాదించాడో అప్పుడు దేవుడు నెబకద్నేజరును పునరుద్ధరించెను.

**గోడమీద చేవ్రాత (86వ ఏట)** బెల్షాజర్ తన తండ్రికి బదులుగా రాజాయెను. అతడు కూడా గర్వంతో దేవుని ఎగతాళిచేసేవాడు. యెరూషలేములోని దేవాలయంలో వాడబడే పాత్రలను ద్రాక్షారసం త్రాగుటకు వాడుట వలన అతడు దేవుని వ్యతిరేకంగా పాపంచేసెను. తీర్పు రాబోవుచున్నదని దేవుడు గోడమీద వ్రాసెను. (5 అద్యా). ఏమి వ్రాయబడిందో ఎవ్వరూ చదువలేకపోయినందున వారి కోసం భావాన్ని తెలుపుటకై దానియేలును పంపారు. ఆ వ్రాతలో చెప్పబడిన ప్రకారమే మాదీయ పారసీక రాజైన దర్యావేషు బబులోను పట్టణాన్ని, రాజ్యాని చేజిక్కించుకొనెను.

**సింహాల గుహ (బోను) : (93వ ఏట)** ఇంతకు ముందు రాజుల వలెనే దర్యావేషు కూడా గర్విష్టుడే గనుక తనను మాత్రమే ఆరాధించాలి, మరే ఇతర దేవతలను ఆరాధించకూడదని మీరజాలని శాసనాన్ని విడుదల చేసెను. దానియేలు రాజునకు మ్రొక్కకుండా, నిషేందించబడినప్పటకి తన దేవునికే ప్రార్థించుచుండెను. అయితే దర్యావేషు చేసిన శాసనం రద్దు పరచబడదు గనుక దానియేలును కాపాడాలని దర్యావేషుకు అనిపించిన నిస్సహాయతను వ్యక్తం చేశాడు. చివరికి దానియేలు సింహపు బోనులోకి త్రోయబడెను. తన గదిలో బంధిగా విశ్రాంతి తీసుకున్నట్లు, సింహాలు గల బోనులో దానియేలు ఎలాంటి అపాయం లేకుండా నెమ్మదిగా ఉండేలా దేవుడు ఏర్పాటు చేశాడు. దేవుని సార్వభౌమత్వాన్ని దర్యవేషు రాజు గుర్తించి, ఆయననే ఆరాధించుటకు తీర్మానం చేసెను. తన రాజ్యంలో ఉన్న వారందరు దానియేలు ఆరాధించే దేవున్నే ఆరాధించాలని శాసనం చేసెను.

**దర్శనం 3 - (94వ ఏట)** - తనకు బయలుపరచినభవిష్యత్‌లో జరుగబోయే విషయాలు నిమిత్తం దానియేలు దేవునికి ప్రార్థించుచుండెను. 70 ఏండ్ల చెర అనంతరం యూదులు బబులోను విడిచి వెళ్తారు అని అతనికి తెలుసు (యిర్మీ 25:11-12, 29:10). ఆ అతరువాత ఏం జరుగుతుంది! వారి భవిష్యత్తు 70-7 ఏండ్ల కాలం ఉంటుంది. యెరూషలేము తిరిగి వచ్చినప్పటి నుండి మెసెయ్యను తిరస్కరించేంతరకు దాని 9) 483 ఏండ్లు. కొంత కాలం తరువాత 7 సంవత్సరాలా కాలం మెస్సయా వచ్చి దావీదు సింహాసాన్ని స్థాపించుటకు ముందుంటుంది. ఏలాంటి దేవుడు! యెహోవా యెహోవాయే నిత్యాశ్రయ దుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనండి. (యెష 26:4)

**దర్శనం 4 (95వ ఏట).** మూడు వారాలు ఉపవాసముండి, ప్రార్థించగా, దేవుడు దానియేలుకు మరో దర్శనాన్ని ఇచ్చెను. దానియేలు ప్రార్థనలకు జవాబులు మోసికొని వచ్చే దేవదూతను సాతాను శక్తులు ఆపివేశాయి (10 అధ్యా). పరలోకంలో ఈ ఆధ్యాత్మికపోరాటంలో గెలుపుకోసం బలంగా పోరాడాల్సి వచ్చింది దానియేలుకు దేవుడు భివిష్యత్‌ను గురించిన మరింత సమాచారాన్ని ఇచ్చెను. మరీ విశేషంగా రాబోయే క్రీస్తు విరోధి మరియు ఆర్మిగిద్దోను.

దేవుడు సమస్తాన్ని తన ఆదీనంలో ఉంచుకున్నాడు. “ఆయినను మనలను

ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయమును పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవివైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరియ ఏదైనను మన ప్రభువైన క్రీస్తేసు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను. (రోమా. 8:37-39).

ఏదీ జరిగినా, దేవుని యందు నమ్మకం ఉంచుము ఇదే ఆయన నుండి నీకు వచ్చే సందేశము. ఏలీ ఈ విధంగా చెప్పెను "సెలవిచ్చినవాడు యెహోవా, తన దృష్టికి అనుకూలమైన దానిని ఆయన చెయును గాక!" (1 సమూ. 3:18). యోబు ఈ విధంగా అన్నాడు – "...యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొనిపోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక" (యోబు 1:21) యేసు తానే ఈ విధంగా అన్నాడు – "నా చిత్తము కాదు, తండ్రీ, నీ చిత్తము నెరవేరును గాక!" నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తం నెరవేరును గాక అని ప్రార్థించమని బోధించాడు. నీ ప్రార్థన కూడా ఆ విధంగా ఉండేలా చూసుకొనుము. దేవుడు అన్నివేళల అన్నిచోట్ల నియంత్రణ కలిగి ఉన్నాడనే వాస్తంమీద నమ్మకం ఉంచుకొనుము. ఏది ఏమైనా ఆయన యందే నమ్మకం ఉంచుము "అంజూరపు చెట్టు పూయకుండిన ద్రాక్ష చెట్లు ఫలింపక పోయినను ఒలివ చెట్లు కాపు లేక యుండినను చేనులోనిపైరు పంటకు రాకపోయినను గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను నేను యెహోవా యందు ఆనందించెదను. నా రక్షణ కర్తయైన నా దేవునియందు సంతోషించెదను. ప్రభువగు యెహోవాయే నాకు బలము ఆయన నా కాళ్లను లేడి కాళ్లవలె చేయును ఉన్నతస్థలముల మీద ఆయన నన్ను నడవచేయును" (హబక్కూకు 3:17-19).

## దానియేలు సంక్షిప్త వివరణ

**1. అన్యుల మీద దేవుని సార్వభౌమత్వం 1-7**

ఎ) నమ్మకమైన కొందరు(15)

బి) అద్భుతమైన రూపం (18) 2

సి) మండుచున్న అగ్నిగుండం (20) 3

డి) పతనమైన దుర్మార్గుడు (76) 4

ఈ) భవిష్యత్‌కు తెలిపే వేళ్లు (86) 5

యఫ్) తోకముడుచుకున్న శత్రువులు (93) 6

జి) బయపట్టే జంతువు - (53)

**2. యూదుల మీద దేవుని సార్వభౌమత్యాలు : 8-12**

ఎ) మృగాల దర్శనం (దానియేలు - 54 ఏండ్లు) - 8

బి) వరాల దర్శనం (దానియేలు 94 ఏండ్లు) 9

సి) ఇశ్రాయేలు శత్రువులు, మరియు భవిష్యతను గురించిన దర్శనం (95 ఏండ్లు) - 10-12

1) సాతానుకు వ్యతిరేకులు 10

2) క్రీస్తు విరోధి వ్యతిరేకులు 11

3) ఇశ్రాయేలు విడుదల 12

# యెహెజ్కేలు : దేవునియొక్క మహిమ




**శీర్షిక :** యెహెజ్కేలు

**రచయిత :** యెహెజ్కేలు – "దేవుడు బలపరచును"

**రచన తేది :** క్రీ.పూ. 592 – 570 వరకు

**రచన స్థలం :** యూదయ, బబులోను

**కాల పరిమాణము :** క్రీ.పూ. 592–57–22 సం॥రాలు

**ఎవరికోసం వ్రాయబడింది :** బబులోను నున్న యూదులకు.

**ముఖ్య వచనాలు :** 36:17–19, 24–28 – "నరపుత్రుడా, ఇశ్రాయేలీయులు తమ దేశములో నివిసించి, దుష్ప్రవర్తన చేతను దుష్ క్రియలచేను దానిని అపవిత్రపరచిన, వారి ప్రవర్తన బహిష్టమైన స్త్రీ యొక్క అపవిత్రతవలె నా దృష్టికి కనబడుచున్నది. కాబట్టి దేశములో వారు చేసిన నహహత్య విషయమైనను, విగ్రహాములను పెట్టుకొని, వారు దేశమును అపవిత్రపరచిన దాని విషయమైయును నేను నా క్రోథమును వారి మీద కుమ్మరించి వారి ప్రవర్తనను బట్టియు వారి క్రియలను బట్టియు వారిని శిక్షించి, నేను అన్యజనులలోనికి వారిని వెళ్లగొట్టగా వారు ఆయా దేశములకు చెదరిపోయిరి. నేను అన్యజనులో నుండి మిమ్ములను ఆదుకొని, ఆయా దేశములలో నుండి మిమ్మును ఆదుకొని, ఆయా దేశములలో నుండి సమకూర్చి, మీ అపవిత్రత యావత్తు పావునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లిదను, మీ విగ్రహములవలన కలిగిన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతి గుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెన, మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడలననుసరించు వారిని గాను నా విధానాలను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను. నేను మీ పితరుల కిచ్చిన దేశములో మీరు నివసించెదరు. మీరు నా జనులై యుందురు నేను మీ దేవుడనై యుందును!"

**ముఖ్యపదాలు:** – "నేను యెహోవానని మీరు తెలుసుకొందురు" (70 సార్లు); "నరపుత్రుడా" (79 సార్లు)

**ఉద్దేశము :** దేవుడు పాపానికి తీర్పు తీర్చుతాడు. అయితే తన మహిమలో వారిని

నింపుటకు ఆయన ఒకరోజున ఇశ్రాయేలును పునరుద్ధరించును.

**అంశం :** దేవుని మహిమ తొలిగిపోయింది గాని ఒక రోజున తిరిగి వస్తుంది.

దేవుడు తన మహిమను విశాల విశ్వాంలోను, సూక్ష్మ జీవులలోను, అణువులలోను, జీవకణాలలోను ప్రత్యక్ష పరచుకున్నాడు. ఇదంతయూ ఆయన ఎంత ఘనుడో మనకు చూపించు కొనుటకే (కీర్తనలు 19:1, ప్రక. 4:11). ఆయనను నమ్మి ఆయనను స్తుతించగలుగుటకు (కీర్తన 8:1) ఆయన చేసే ప్రతి పని ఆయన మహిమను బయలుపరచును. ఆయన ప్రజలు ఓటమిపాలై చెరగొనిపోవుటవలన కూడా ఆయన మహిమను ప్రచురం చేసిరి. ఆయన ప్రజలు ఆయనను సేవించుట ద్వారా ఆయన ఘనతను చూపించకపోతే, భయంకర శిక్షవిధిని అనుభవించినప్పుడు చూపిస్తాడు. పాపం ఎంత తీవ్రమైనదో వారికి చూపించేందుకే బబులోను చెర, కనీసం అట్లనైనా ప్రజలు ఆయన వైపు తిరుగుతారేమో అనుకున్నాడు. మహాశ్రమల ఉద్దేశం కూడా అదే, శ్రమలలో ప్రజలు దేవుని వైపు మళ్ళాలని ప్రస్తుత కాలం తరువాత, ఒకరోజున దేవునికి, తన జనులకు మధ్య ఉండే నూతనమైన ఆలోచనలును యెహెజ్కేలు ద్వారా దేవుడు చూపిస్తున్నాడు. ఆయన వైపు మళ్లి ఆయన మహిమను చూచుటకు మనకు బోధ, శ్రమల మార్గం కూడా పయనించాల్సి వస్తుంది కొన్నిసార్లు అయితే అలాంటి ఇబ్బందుల పాలు కాకుండానే దేవుని వైపు మళ్లితే బాగుంటుంది. అయి సహజంగానే మనం నిర్లక్ష్యం వహిస్తాము. యెహెజ్కేలు సందేశం ఇదే.

**యూదయ పతనం వలన దేవుని మహిమను చూడగలిగాము:** క్రీ.పూ. 595–587, 1 అధ్యా 1–24 – యెరూషలేము ఆక్రమణకు ముందు). యెహెజ్కేలు సమకాలికుడు దానియేలు దర్శనం రీతిగా, ప్రకటన గ్రంథంలో వున్నట్లుగా యెహెజ్కేలు గ్రంథం కూడా దేవుని మహిమను చూపిస్తుంది. ఈ గ్రంథంలో అనేకమైన దర్శనాలు, దేవతూతలు దేవుని పరిశుద్ధతను కాపాడేందుకు ఏ విధంగా నియమింపబడ్డారో వివరించబడింది. ఇవన్నియు దేవుని సార్వభౌమత్వపు మహిమ మరియు పరిశుద్ధతను ప్రతిబింబింప చేస్తాయి. పరిశుద్ధుడైన దేవుడు వారి పాపాన్ని తీర్పు తీర్చుతాడని మాటల ద్వారా, క్రియలద్వారా యెహెజ్కేలు ప్రజలను హెచ్చరించాడు. ఆయనకు విధేయత చూపుట ద్వారా వారు ఆయన మహిమను గర్తుంచి, ప్రతిబింబించకపోతే ఆయన క్రమశిక్షణకు గురికాక తప్పదు.

**దేవుని మహిమ యూదయ బాధలో కనబడుతుంది** (యెరూషలేము ఆక్రమణ కాలంలో 586-క్రీ.పూ. 25-32 వరకు). దేవుడు తన ప్రజలను తీర్పు తీర్చడమే కాకుండా, ఆయనను మహిమ పరచని వారందరికి తీర్పు తీర్చుతాడు. తీర్పు దేవుని ప్రజలలోనే ఆరంభ మవుతుంది (1 పేతు 4:7). అయితే అది అక్కడే ముగించబడదు. అమ్మోనీయులు, మోయాబీయులు, ఏదోమీయులు, యూదయ పతనాన్ని చూసి సంతోషించారు, దేవుని సేవించుటకు తిరస్కరించారు. తూరు, ఏదోము, ఐగుప్తు కూడా తీర్పుతీర్చబడును.

**దేవుని మహిమ యూదయ భవిష్యత్‌లో చూడగలము** – (33-48- క్రీ.పూ. 585-570 యెరూషలేము ఆక్రమణ తరువాత) ఇప్పుడు యెరూషలేము పతనమైంది, భవిష్యత్ వైపు చూసి మంచిరోజులు వస్తాయని ఆశించాలి. అంధకార సమయాల్లో దేవుడు ఎల్లప్పుడు నిరీక్షణను ఆరాధిస్తాడు. పాపం పర్యవసానాలను కలిగిఉంటారని, అయితే దేవుని మహిమ మనలను దానిని నుండి దాటించుటకు ఎల్లప్పుడు ఉంటుంది. యూదుల తమ భూబాగంలో పనరుద్ధరించబడతారు అని యెహెజ్కేలు ద్వారా దేవుడు సూచిస్తున్నాడు (3:1-14). ఈ ప్రవచనం మన కాలంలోనే నెరవేరింది. ఆ తరువాత ఆధ్యాత్మిక ఉజ్జీవం మరియు నూత్నీకరణ, దేవాలయ నిర్మాణము,దేవుని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించే సమయం రోబోవుచున్నది. మహాశ్రమల కాలంలో ఇది జరుగు బోవుచున్నది. మనకోసం అది భవిష్యత్. చరిత్ర అంతటిలో మహిమ పరచాల్సింది పోయి మహాశ్రమల కాలం అనంతరం రోబోయే వెయ్యేండ్ల కాలంలో అందరూ దేవుని ఆత్మతో సత్యముతో ఆరాధించి ఆయనను మహిమ పరచుదురు. సమస్త భూమి దేవుని మహిమను గుర్తించే రోజు రాబోవుచున్నది ఆయన తానే తన ప్రజల మధ్యలో నివాసం చేయబోవుచున్నాడు.

**దేవుని మహిమ నీ ద్వారా, నా ద్వారా కనబడును** – మనం చేసే సమస్తాన్ని బట్టి మనం నేడు దేవునికి మహిమను తేవలసిఉంది (1 కొరింథీ. 6:20, రోమా 9:23). అందుకే దేవుడు మనలను సృజించాడు కీర్తనలు 96:7-8, 2 దిన. 16:28-29). నేడు మనిషిని మనిషే మహిమ పరచుకుంటున్నాడు (రోమా 1:25). మనం దేవుని ఏ విధంగా మహిమమరచాలి? ఆయన మన కోసం చేసిన సమస్తాన్ని బట్టి, మన అనర్హత, లోటుపాటులను బట్టి (1 కొరింథీ. 1:29-31), ఆయనకు విధేయత చూపుతూ పరిశుద్ధ జీవితాన్ని జీవించుట చేత (యోహాను 15:8, 1 కొరింథీ 10:31).

ఆయనను ఆరాధిస్తూ స్తుతిస్తూ (కీర్తనలు 50:23, 89:12,-91:1). ఆయనను మహిమ పరచగలము. ఆయనే సమస్త మహిమకు అర్హుడు (రోమా 11:36, 16:27, గలతి 1:5, 1 తిమోతి 1:17, ఎఫెసీ 3:21), నిత్యము, ఆమెన్.

**యెహెజ్కేలు సంక్షిప్త వివరణ**

**1. దేవుని మహిమను యూదయ పతనం చూచుటకు యెరూషలేము ఆక్రమణ ముందు** 1-24 (కీ.పూ. 592-597)

ఎ) తీర్పు నిర్ణయించబడింది - 1-3

బి) తీర్పు ప్రదర్శించ బడింది (సూచికలచే) 4-7

సి) తీర్పు ప్రకటించబడింది (సందేశాలచే) 6-7

డి) తీర్పు కోరబడింది (దర్శనాలచే) 12-19

ఈ) తీర్పు తగినది 20-24

**2. యూదయ భాదలచే దేవుని మహిమ గనబరచబడింది. 25-32**

యెరూషలేము ఆక్రమణ కాలంలో అమ్మోను, మోయాబు, ఏదోము, ఫిలిష్తీనా, తూరు, సీదోను, ఐగుప్తు.

**3. యూదయ భవిష్యతలో దేవుని మహిమ చూడబడింది (33-48)** యెరూషలేము ఆక్రమణ అనంతరం (కీ.పూ. 585-57)


ఎ) ఇశ్రాయేలు కోసం క్రొత్త కాపరి 33-36

బి) ఇశ్రాయేలు కోసం క్రొత్త జీవం - 37-39

సి) ఇశ్రాయేలుకోసం క్రొత్త దేవాలయం 40-43

డి) ఇశ్రాయేలుకోసం క్రొత్త ఆరాధన 44-48

# 20. ఎజ్రా (తిరిగి వచ్చుట)




**ముఖ్య సంఘటనలు :** యూదులు ఇశ్రాయేలుకు తిరిగి వచ్చుట


**ముఖ్యమైన వ్యక్తులు :** జెరూబ్బాబేలు, ఎజ్రా, నెహెమ్యా

**బైబిలులోని గ్రంథాలు :** ఎజ్రా, ఎస్తేరు, హగ్గయి,జకర్యా, నెహెమ్యా, మలాకి

**బైబిలు వచనం :** ఎజ్రా 7:6 – "ఈ ఎజ్రా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అనుగ్రహించిన మోషే యొక్క ధర్మశాస్త్రమందు ప్రవీణతగల శాస్త్రి. ఎస్తేరు 4:15-16– "అప్పుడు ఎస్తేరు మొర్దకైతో మరల ఇట్లనెను – నీవు పోయి షూషను నందుకనబడిన యూదులందరిని సమాజమందిరమునకు సమకూర్చి, నా నిమిత్తము ఉపవాసముండి మూడు దినములు అన్నపానములు చేయకుండుడి' ప్రవేశించుట న్యాయవ్యతిరిక్తముగా ఉన్నప్పటికీ నేడు రాజునొద్దకు ప్రవేశించుదును. నేను నశించినను నశించెదను"

**కాలము:** క్రీ.పూ. 550.




**ఈ కాలంలో ప్రపంచ సంఘటనలు :** సిద్ధార్థ నుచే బౌద్ధ మతం స్థాపించబడింది.
మహావీర జైన్‌చే జైన మతము స్థాపితం, పారసిక దేశం పాకిస్తాన్‌ను అక్రమించింది. చైనాలో కనష్యూసియస్

**భోగోళిక స్థానం :** బబులోను, పాలస్తీనా.

బబులోను 70 ఏండ్ల చెర అనంతరం, కొంతమంది యూదులు బబులోను నుండి తిరిగి తమ ఇంటికి వచ్చుటకు దేవుడు అనుమతినిచ్చాడు, ఈ విషయాన్ని యిర్మీయా ప్రవచించాడు కూడా (యిర్మీ 25:12, 29:10). జెరూబాబేలు నాయకత్వంలో కొంత మంది, ఎజ్రా నాయకత్వంలో కొంత మంది, చివరికి నెహెమ్యా నాయకత్వంలో కొంతమంది తిరిగి వచ్చారు. అయితే అధికశాతం యూదులు బబులోను సంపద, సౌఖ్యాని విడిచి వచ్చుటకు ఇష్టపడక బబులోను లోనే నిలిచి పోయారు. అయితే దేవుడు వాగ్ధానం చేసిన వాగ్ధాన భూమిని చేరుటకు ఇష్టపడలేదు. తిరిగి వచ్చిన వారు తమ విగ్రహారాధనను విడిచిపెట్టి దేవునికి నమ్మకంగా ఉండిరి. వారు దేవునికి నమ్మకంగా ఉండుటకు, కఠిమైన పరిస్థితులను ఎదుర్కొనుటకు వారి విశ్వాసం, దేవునియందలి నమ్మకం వారికి దోహదం చేసింది. దేవాలయాన్ని పునర్నిర్మించాలి పట్టణపు ప్రాకారాలను నిర్మించాలి. అంతరంగ పోరాటంతో పాటు వారి చుట్టూ నివాసం చేస్తున్న అన్యులనుండి కూడా వ్యతిరేకతను ఎదుర్కోవలసివస్తుంది. అయితే వారు వాటినన్నింటిని సహించారు. అయినప్పటికీ వారిలో చాలా మంది దేవునికి నమ్మకంగా ఉండకుండా పాపంలోకి జారిపోయారు. ఆయన ఆరంభం నుండి చేస్తున్నట్లుగా వారిని హెచ్చరించి, దేవునివైపు మంలించుటకు దేవుడు దైవజనులను పంపించాడు.

**నెహేమ్యాను కలుసుకుందాం :** ఆయన పేరు నెహెమ్యా. ఆయన యూదుల నాయకుడు. నాయకుడుగా ఉండడం చాలా కష్టం అని కొందరు భావిస్తారు. అయితే చాలా తేలికే, నీకు కావలసిందల్లా అంతులేని ఓపిక, కచ్చితమైన దృష్టి, నిశ్చయమైన స్థిరత్వం, దృడ నిశ్చయత, సరైన నిర్ణయం, ఓటమి ఎరుగని శారీక దారుధ్యం, ప్రభావితం చేసి ఆత్మ మరియు ప్రజలపట్ల అమితమైన ప్రేమ. ఇవన్నియు నెహెమ్యాలో లేవు గాని దేవుడే వాటిని సమకూర్చాడు.

నీవు నాయకుడవైతే, ఆయన నుండి నీవు నేర్చుకోగలిగినది ఎంతో వుంది. నీకొక ఉద్యోగం ఉంటే, కుటంబం ఉంటే, లేదా ఒక స్నేహితుడుంటే, నీవు నాయకుడవే. తానెక్కడికి వెళ్తున్నాడో ఎరిగి తనతో పాటు ఇతరులను తీసుకొని పోయే వాడే నాయకుడు. నాయకుడంటే చేసేపనిని బట్టి కాదు, అతడేమై ఉన్నడో దానిని బట్టి తెలియబడును. నాయకత్వం ఒక బిరుదుకాదు, పని. నెహెమ్యాకు ఈ విషయం బాగా అర్థమైంది.

యెరూషలేము బబులోను వారిచే ఆక్రమణకు గుర్తైయ్యాక నెహెమ్యా బబులోనులో జీవించెను. నెహెమ్యా పుట్టక ముందు 100 ఏండ్ల ముందే బబులోనులో కథ ఆరంభమైంది. యూదయ రాజైన యెహోయాకీము మనువడు జెరుబాబేలు కొంతమంది యూదులను యెరూషలేముకు తీసుకొని వచ్చాడు. బబులోను సుఖజీవనానికి అలవాటుపడిన యూదుల శిధిలావస్థలోను, క్రుంగిన స్థితిలో వున్న యెరూషలేముకు వచ్చుటకు ఇష్టపడలేదు. దానియేలు అప్పటికే 60 ఏండ్లు నిండిన వాడై యెరూషలేముకు రాలేకపోయెను. జెరుబ్బాబేలు 15000 మందిని యెరూషలేముకు తీసుకొని వచ్చాడు. ఆ కాలంలో హగ్గయి, జెకర్యా ప్రవక్తలు దేశాలను పునర్నిర్మాణం నిమిత్తం ప్రజలను స్థిరపరచారు. అయితే వారు పనిని పూర్తి చేయలేకపోయారు, 20 ఏండ్ల ఆటంకం కలిగింది. చివరికి ఆ పని ముగించబడింది. ఈ కాలంలోనే హదస్సా అనబడే ఎస్తేరు, దేవునిచే వాడబడి యూదులు నాశనంకాకుండా (పారసీక దేశంలోను, పాలస్తీనాలోను) కాపాడింది.

జెరుబ్బాబేలు 85 ఏండ్ల అనంతరం, ఎజ్రా నాయకత్వంలో మరికొంతమంది యూదులు యెరూషలేముకు వచ్చారు. యెరూషలేము పతనమైనప్పుడు వున్న ప్రధాన యాజకుని మనవడు ఎజ్రా. ఆయన రాష్ట్ర న్యాయదర్శి హోదాలో ప్రభుత్వంలో పనిచేయుచుండెను. పాత నిబంధన గ్రంథం కంఠస్థం చేశాడు ఎజ్రా. ఎజ్రా, ఎజ్రా గ్రంథాన్ని, దినవృత్తాంత గ్రంథాలను, కీర్తన 119ను వ్రాసెను. అంతేగాక ద్వితియోపదేశం, యెహోషువ గ్రంథాలను పూర్తిచేశాడు. దేవాలయానికి దూరంగా ఉన్న యూదులను సమైక్యపరచేందుకు సమాజ మందిరాలను ఏర్పాటు చేశాడు. యూదుల వ్యవహారాలను చూచుటకు డెబ్భై మందితో సన్హెడ్రిన్ సభను ఏర్పాటు చేశాడు. ఇక్కడ కూడా కేవలం 1500 మంది మాత్రమే ఎజ్రాను అనుసరించారు. ఆయన వారికి బైబిలును బోధించి, దేవుని అనుసరించాలి అని ప్రోత్సహించెను. అయితే అంతమంచి స్పందన రాలేదు.

15 ఏండ్ల తరువాత నెహెమ్యా వంతు వచ్చింది. క్రీ.పూ. 445లో ఆయన కథ ఆరంభమైంది. ఆయన బబులోనులోనే జన్మించాడు. అతని తాత యెరూషలేము పతనమైనప్పుడు బబులోనుకు చెరగొని పాబడెను. అర్తెహసస్తకు ముఖ్య సలహాదారునిగా ఉండెను. అనుకోనిరీతిలో దేవుడు నెహెమ్యాను వాడుకొనెను. నెహెమ్యా జీవితం నుండి కొన్ని స్పష్టమైన నాయకత్వ లక్షణాలను మనం నేర్చుకోగలం.

**నాయకుడనేవాడు ప్రార్థించేవాడు :** యెరూషలేములో వున్న భయంకరమైన పరిస్థితులను విని తెలుసుకున్నాక ఎవరినైన అక్కడికి పంపించి సహాయం చేయుమని దేవునికి ప్రార్థించాడు. దేవుడు ఎవరిని పంపాడో తెలుసా? నెహెమ్యానే,(నెహెమ్యా 1:1-4) - దేవుడు నెహెమ్యాను వాడుకున్నాడు ఎందుకంటే అతడు దేవునితో ఎక్కువ సమయాన్ని గడిపాడు.

**సిద్ధపడేవాడే నాయకుడు :** నెహెమ్యా యెరూషలేముకు చేరుకున్నాక, అక్కడ వున్న వారందరు ఎంతో నిరుత్సాహంతో క్రుంగిపోయి ఉన్నట్లుగా చూశాడు (నెహెమ్యా 2:11-12). ఇక లాభం లేదనుకున్నాడు. కావలసినంత సమచారాన్ని సేకరించి దేవునితో మొఱ్ఱపెట్టుకున్నాడు. కొంతమంది నమ్మకమైన సలహాదారులతో సంప్రదించి దీర్ఘకాల ప్రణాళికలను ఏర్పాటు చేశాడు. ఆ తరువాత లఘు లక్ష్యాలను కూడా ఏర్పాటు చేసి అవసరమైన పని జరిగేలా శ్రద్ధ తీసుకున్నాడు. నెహెమ్యా (2:4-8). సరైన సమయంలో తన యొద్ద నున్న ప్రణాళికను ఇతరులతో పంచుకున్నాడు. వారు ఈ పనిలో పాల్గొనేలా ప్రోత్సహించాడు (నెహెమ్యా 2:17-18). అందరికి వారి వారి సామార్థ్యాన్ని నిపుణులును బట్టి పనులను కేటాయించెను. శత్రువులు వారి మీద దాడి చేయుటకు పూనుకున్నప్పుడు భయపడక పనిని కొనసాగించారు (నెహెమ్యా 4:3-9). నెహెమ్యా ప్రార్థించాడు తమను కాపాడమని దేవుని యందు నమ్మకం ఉంచాడు. సంరక్షకులను ఏర్పాటు చేశాడు. ప్రార్థించాలి, పనిచేయాలి అప్పుడే మంచి నాయకుడుగా ఎదగగలుగుతారు. సమస్తం దేవుని మీద ఆధారపడినట్లుగా ప్రార్థించాలి, సమస్తం మనమే చేయాలి అన్నట్లుగా పని చేయాలి.

**నాయకుడనేవాడు ముందుకు కొనసాగేవాడై ఉండాలి:** ఆహార కొరత ఎంత తీవ్రంగా ఉన్నందున వారికున్న పిల్లలో కొంతమందిని అమ్మి మిగతావారికోసం ఆహారం కొనుకో వలసిన దుస్థితి వారికుండెను. ఎక్కువ మొత్తం వడ్డీ రేటుతో డబ్బు అప్పుగా పుట్టేది, ద్రవ్యోల్బనం 50%, అంతేగాక అంతరంగ సమస్యలు బాహ్య సమస్యలకంటే బలంగా మన మీద వత్తిడిని పెంచుతాయి. సత్యము కోసం నిలువబడి, ప్రజలు మెచ్చుకునేలా వ్యవహారించాడు (నెహెమ్యా 5:9-11). శత్రువులు తమ దాఢిని తీవ్రతరం చేసినప్పటికీనీ,భయపడకుండా,పనిని ఆపకుండా ముందుకు కొనసాగించాడు. చంపుతామని బెదిరించినప్పటికీ, నెహెమ్యా జంకలేదు (నెహె 6:1-4) భయపెట్టి నాయకుని ప్రభావితం చేయలేరు.

**నాయకుడు పాపాన్ని కడిగివేసుకుంటాడు** – నాయకుడైన వాడు తన అనుచరులతో వున్న పాప మరకలను తుడిచివేసి దుష్క్రియలను ఖండిస్తాడు. ఎజ్రా ప్రసంగిస్తూ ఉండగా దేవుడు ఆ మాటలను వాడి ఉజ్జీవాన్ని తీసుకొనివచ్చాడు. జీవితాలు మార్చ బడ్డవి, బైబిలు చెప్పినట్లు ప్రజలు విధేయులైయ్యారు. నెహెమ్యా తరువాత కొంత కాలానికి బబులోనుకు వెళ్ళెను. కొంతకాలం అక్కడ ఉండి తిరిగివచ్చే సరికి, ప్రజలు తిరిగి పాపంలో మునిగితేలుతున్నారు – ఇప్పుడు మరింత ప్రకటించాల్సిన అవసరముంది. దైవభక్తిగల నాయకుడు ప్రార్థిస్తూ ఉంటాడు, సిద్ధపడుతూ ఉంటాడు, సంరక్షిస్తూ ఉంటాడు, శుద్ధిచేస్తూ ఉంటాడు నిరంతరం. అవి ఎల్లప్పుడు ఆస్వాదించగలగినవి కావుగాని కచ్చితంగా అవసరం. నీవు వీటిలో దేనిని ఎక్కువగా అభ్యాసం చేయల్సివుంది? కొన్ని లక్ష్యాలను ముందు ఉంచుకొని నేడు పని చేయుటకు పూనుకొనుము. నీవు నాయకునిగా ఉండకుండ ఉండలేవు. నీవు నాయకుడవే. అయితే నీవేలాంటి నాయకుడవో నీవే నిర్ణయించుకోవాలి.

# ఎజ్రా - తిరిగివచ్చుట

**శీర్షిక :** ఎజ్రా

**రచయిత :** ఎజ్రా (శాస్త్రి)

**రచన తేది :** క్రీ.పూ. 456

**రచన స్థలం :** యెరూషలేము

**కాల పరిమాణం :** 81 ఏండ్లు (క్రీ.పూ. 538–457)




**ఎవరికోసం వ్రాయబడింది** – చెర తరువాత యూదులకు

**ముఖ్యవచనాలు :** ఎజ్రా 7:6–10 – "ఈ ఎజ్రా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అనుగ్రహించిన మోషే యొక్క ధర్మశాస్త్రమంతటిలో ప్రవీణతగల శాస్త్రీ మరియు అతని దేవుడైన యెహోవా హస్తము అతనికితోడుగా ఉన్నందున అతడు ఏ మనవి చేసిన రాజు అనుగ్రహించును. మరియు రాజైన అర్తహషస్త ఏలుబడి యందు ఏడవ సంవత్సరమున ఇశ్రాయేలీయులు కొందరును యాజకులు కొందరును లేవీయులను గాయకులను ద్వారపాలకులును నెతనీయులును బయలుదేరి యెరూషలేము పట్టణమునకు వచ్చిరి. రోజు ఏలుబడియందు ఏడవ సంవత్సరము అయిదవ మాసమున ఎజ్రా యెరూషలేమునకు వచ్చెను. మొదటి నెల మొదటి దినమందు అతడు బబులోను దేశమునుండి బయలుదేరి, తన దేవుని కరుణాహస్తము తనకు తోడుగా ఉన్నందున అయిదవ నెల మొదటి దినమున యెరూషలేమునకు చేరెను. ఎజ్రా ధర్మశాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడుచుకొనుటకు, ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధిలను నేర్చుటకును దృఢనిశ్చయము చేసికొనెను".

**ముఖ్యపదం:** "పైకివెళ్లుము, యెరూషలేము" (47 సార్లు)

**ఉద్దేశము :** చెరనుండి వారు తిరిగి వస్తుండగా ఇశ్రాయేలు చరిత్రను చూపించుట మరియు తిరిగి పునస్థాపంచబడుట.

**అంశం :** ఆయనకు దూరంగా ఉన్నప్పుడు దేవుని తట్టు తిరిగి వచ్చుటలోని ప్రాముఖ్యత.

ఒకరోజున రిచర్డ్ 3 రాజు రాత్రివేళ తన సైన్యం మధ్యలో నడుచుకుంటూ

వెళ్లెను. అక్కడ ఒక సైనికుడు కాపలకాస్తూ గాఢనిద్రపోయాడు అది చూసిన రాజు ఒక కత్తితో ఆ సైనికుని గుండెలోకి గ్రుచ్చాడు. అతని అంగీకి ఒక చీటి వ్రాసి పెట్టాడు –“ అతడు నిద్రపోతూ ఉండెను, నేను నిద్రపోనిచ్చాను” అయితే ఆధ్యాత్మికంగా వారు నిద్రమత్తులై ఉన్నప్పుడు మన రాజు తన ప్రజలకు ఆ విధంగా చేయడు. అయితే వారిని తట్టి లేపుటకు ప్రయత్నిస్తాడు ఎజ్రా గ్రంథం ఈ ఆధ్యాత్మిక సత్యాన్ని విశదపరచును

**పునరుద్ధరణ :** చెరలో వున్నప్పుడు యూదులు విగ్రహారాధనలో మునిగి తేలారు. అయినా దేవుడు వారికి ఉద్ధరించుటకు పనిచేస్తూనే ఉన్నాడు. విగ్రహారాధన వైపు మరలకూడదని వారిని క్రమశిక్షణలో పెట్టెను. దేవుడు వారిని భౌతికంగా ఆశీర్వదించాడు. ఇంతకు ముందు వారు వ్యవసాయం చేస్తూ, పశువులను పెంచుతూ ఉండేవారు. గాని ఇప్పుడు బబులోనులో వారు వ్యాపారం చేయడం నేర్చుకున్నారు. అన్నింటిలో రాణించారు. దేవుడు కోరేషు రాజు హృదయంలోను, ఆధ్యాత్మికంగా నాయకుల హృదయాలలో పనిచేస్తూ వారు తిరిగి తమ భూభాగానికి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తున్నాడు. తప్పిపోయిన కుమారుని తండ్రివలే, కుమారుని రాకకై ఎదురుచూస్తూన్నట్లు, యూదులు తనవైపు మరలి రావాలని ఎదురుచూస్తున్నాడు. ఆయన రెండవ అవకాశాన్నిచ్చే దేవుడు. తిరిగి రావాలని జెరుబాబేలు పిలుపు నిచ్చునప్పుడు 50,000 మంది యూదులు స్పందించ్చారు. బబులోనులో వున్న యూదులలో ఇది కొద్దిశాతం మాత్రమే. తనకిచ్చిన భూభాగంలో తన ప్రజలు జీవించాలి అని దేవుని చిత్తము గాని వారు లోకంలోనే జీవించుటకు ఎంచుకున్నారు. కొద్ది మంది అంకిత భావం గల విశ్వాసులు మాత్రమే తిరిగి వచ్చుటకు ముందుకు వచ్చారు. అందులో కొంత మంది మాత్రమే యేసు అందించే ఉచిత రక్షణ వరాన్ని స్వీకరించారు. అందులో కొంత మంది మాత్రమే వారి అనుదిన జీవితాలలో యేసుకు మొదటి స్థానమిచ్చి ఘనపరస్తున్నారు.

వారి వాగ్దాన భూభాగాలను తిరిగి రాగానే జెరుబ్బాబేలు దేవాలయాన్ని పునర్నిర్మించుటకు పూనుకున్నాడు. సమరయులు ఈ పనిని వ్యతిరేకించారు గనుక 15ఏండ్ల పాటు పని ముందుకు సాగలేదు. ఈ కాలంలో హగ్గయి, జెకర్యా ప్రవచించారు. చివరికి మందిరం నిర్మించాక చూస్తే సొలొమోను దేవాలయంతో పోల్చినప్పుడు ఇది అంత ప్రభావంగా కనబడలేదు. అందుకే చాలామంది పాత

జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకొని విలపించారు.

**ఎస్తేరు :** ఎజ్రా గ్రంథం 7, 8 అధ్యాయాల ముఖ్య 58 ఏండ్ల అంతరం ఏర్పడింది. ఈ మధ్య కాలంలోనే ఎస్తేరు సంఘటనలు చోటుచేసుకున్నవి.

**సంస్కరణ:** జెరుబ్బాబేలు అంతరం 80 ఏండ్లకు ఎజ్రా సేవలోకి వచ్చాడు. ఎజ్రా రెండవ గుంపును బబులోను నుండి వాగ్దన భూభాగానికి తీసికొని వచ్చాడు. ఎజ్రా ఒక యాజకుడు, శాస్త్రీ ( బైబిలు చేతిప్రతిని వ్రాశాడు). పాతనిబంధనను కంఠస్థం చేసిన వాడు. యూదుల వివాదాలను తీర్చుటకు సన్హెడ్రిన్ సభకు ఏర్పాటు చేశాడు. సమాజ మందిరాలను ఏర్పాటు చేసి యూదులలో సామాజిక స్పృహను తీసుకొనివచ్చెను. ఎజ్రా 1, 2 దినవృత్తంతములను, ఎజ్రా, కీర్తన 119 వ్రాసెను. పాత నిబంధన గ్రంథాలను సేకరించి సంపుటను ఏర్పాటు చేసెను. ఎజ్రా కున్న లోతైన బైబిలు జ్ఞానాన్ని దేవుడు వాడుకొనేలా ఎజ్రా 7:10) ఎజ్రా దేవుని వాగ్ధానాన్ని అధ్యయనం చేసాడు, ఆచరించాడు, బోధించాడు. దేవుని వైపు తిరిగి వచ్చుటకు బైబిలే కీలకం. ఉద్వేగాలు కావు, దోషభావంకాదు. దేవుని విశ్వాసం కోసం దేవుని ప్రజలు ఆకలిగొని లేకపోతే, వారికి ఉజ్జీవం అవసరం ఉందనుటకు అది గుర్తు. ఆకలి మందగించడం వ్యాధి గుర్తు. దేవుని వాక్యపు సమతుల ఆహారాన్ని ఎజ్రా భుజించి ఇతరులకు పెట్టాడు.

ఆయనతో 1514 మంది మాత్రమే ఎజ్రాతో తిరిగి వచ్చుటకు సిద్ధపడ్డారు. 4 నెలలు ప్రయాణం చేసి యెరూషలేము చేరుకున్నారు. అక్కడికి వచ్చిచూస్తే ప్రజలు దేవుని నుండి దూరంగా వైదొలగినట్లు కనబడింది. మతాంతర వివాహాలు ఎక్కువైపోయాయి. అవిశ్వాసులైన భార్యలు తమ తమ ఇండ్లకు పంపివేయడ్డారు. అప్పుడు ప్రజలు దేవుని వైపు మరలారు. పాపం దు:ఖాన్ని తెస్తుంది.

తిరిగివచ్చుట 1: జెరుబ్బాబేలు క్రీ.పూ. 536

తిరిగివచ్చుట 2: ఎజ్రా క్రీ.పూ. 458

తిరిగివచ్చుట 3: నెహెమ్యా క్రీ.పూ. 445.

## ఎజ్రా సంక్షిప్త వివరణ

**1. పునరుద్ధరణ - జెరుబ్బాబేలు - క్రీ.పూ. 538-516** 1-6

ఎ) దేవుని ప్రజలను తిరిగి కట్టుట

1) పున:రుద్ధరణ - 1

2) నమోదు - 2

3) పునర్నిర్మాణం - 3

బి) దేవుని ఆలయ పునర్నిర్ణాం 4-6

1) వ్యతిరేకత 4

2) పున: ఆమోదం 5

3) పున:ప్రతిష్ఠ 6

ఎస్తేరు గ్రంథం (483-473)

**2. సంస్కరణ ఎజ్రా 458-457-7-10**

ఎ) దేవుని యాజకత్వాన్ని పున:నిర్మించుట

1) పునరుద్ధరణ - 7

2) నమోదు - 8

3) తిరిగి వచ్చుట -


బి. దేవుని ఆరాధనను పున:నిర్మించుట 9-10

# ఎస్తేరు -సమకూర్చే శ్రద్ధ

**శీర్షిక :** ఎస్తేరు

**రచయిత :** తెలియదు (బహుశా మొర్దెకయి కావొచ్చును)

ఎస్తేరు -సమకూర్చే శ్రద్ధ




**రచన తేది :** క్రీ.పూ. 473

**రచన స్థలం :** షూషను, బబులోను

**కాల ప్రయాణం :** 10 ఏండ్లు (క్రీ.పూ. 483–473) ఎజ్రా గ్రంథం మధ్యకాలంలో జరిగింది)

**ఎవరికోసం వ్రాయబడింది** : పారసీకసామ్రాజ్యంలో చెల్లాచెదరిన యూదులు

**కీలక వచనం** :4:14–"నీవు ఈ సమయమందు ఏమియు మాటలాడక మౌనముగానున్న యెడల యూదులకు సహాయమును విడుదలయు మరియొక దిక్కునుండి వచ్చునుగాని, నీవును నీ తండ్రి ఇంటి వారును నశించుదురు. నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుము"

**ముఖ్య పదాలు:** యూదులు (51సార్లు) యూదులు మరియు పండుగ

**ఉద్దేశము :** ఎస్తేరు చేయూదులు అంతంకాకుండా ఏవిధంగా కాపడబడిరో అధ్యయనం చేయుట

**అంశం :** దేవుని సమకూర్చే శ్రద్ధ.

ఒక క్రైస్తవుడు వేలాది చెట్లుగలతోటను నాటించాడు. తన కుటుంబం మొత్తం ఆహారం కోసం ఈ తోటమీద ఆధారపడి ఉంది. ఒకరోజున తోటను పరీక్షిస్తున్న సమయంలో అప్పుడే కాస్తున్న ఆపిల్‌ను ఒక పురుగు తినేయడం చూశాడు. అంతేగాక ఆ చీడ ప్రతి చెట్టుకు అంటుకుంది. కుటుంబమంత కలిసి ప్రార్థించారు. తరువాత ఆ పురుగులను ఏరి కూర్చారు. అయితే వాటిని తొలగించి లేనంతంగా అతివేగంగా విస్తరించాయి. ఇక తమ వల్లకాదని ఎరిగి, అలసిపోయి ప్రార్థించి, నిద్రపోయారు. తెల్లారి లేచి చూసే సరికి వేలాది వింత పక్షులు చెట్ల కొమ్మలపై వేసిన పురుగులను తినివేయడం ఆరంభించాయి. ఆ విలువగల పండ్లపై వున్న చీడపురుగులను మాత్రమే

తిన్నాయిగాని పండ్లకు ఎలాంటి హాని చేయలేదు. మూడు రోజులు ఆ పక్షులు అక్కడే ఉండి ఆ తరువాత ఎగిరిపోయాయి. చీడపురుగులు అన్ని మటుమాయమైయ్యాయి. పంట చేతికి దక్కింది. ఇది కేవలం కాకతాళీయమా? కాదు. మన సార్వభౌముడైన దేవుని సమస్తాన్ని తన నియంత్రణలో ఉంచుకొనియున్నాడు. తన ప్రజలకు కావలసిన వాటిని సమకూర్చి శ్రద్ధచూపే దేవుడు దురదృష్ట వశాత్తు ఆ విషయాన్ని మనం మరచిపోతాం. అలా మరచిపోయినప్పుడు ఎస్తేరు గ్రంథాన్ని చదవాలి!

**దేవుని ప్రజలకు అపాయము** (ఎస్తేరు1-3) 1 అధ్యాయంలో కథయే తెరలేపబడింది. షూషను అనే గొప్ప పారసీక పట్టణం రాజైన అహష్వరోషు తన కోటలో తన అధికారులందరికి ఏడు రోజులు విందు చేయించెను. ఆ తరువాత చివరి రోజున వారందరికి వష్తి సౌందర్యమును కనబరచవలెనని పిలువనంపెను. అయితే పదిమందిలో తన సౌందర్యాన్ని కనబరచుటకు ఆమె నిరాకరించినందు వలన రాజు ఆగ్రహం చెంది ఆమెను మహారాణిగా ఉండకుండా తొలగించెను. తరువాత రాణి కోసం ప్రపంచవ్యాప్తంగా వున్న కన్యకలను వెదకనారంభించెను.

మొర్దెకయి అనే యూదుడు రాజభవనంలో ఒక చిరుద్యోగి, అతనికి ఎస్తేరు అనే చెల్లెలు ఉండెను. (పినతండ్రి కుమార్తె) ఆమెను మహారాణి పోటీకి పంపించాడు. అందులో ఎస్తేరు ఎన్నికయింది. అయితే ఈ సమయంలో యూదులు పారశీకదేశంలో ఉండాల్సిన అవసరంలేదు. వారు ఎజ్రా లేదా నెహెమ్యాతో యెరూషలేములో వున్న కష్టాలకు కరువులకు భయపడి పారసీక రాజ్యంలో వున్న సంపదను సుఖాన్ని మరిగి ఇక్కడే ఉండిపోయారు. ఆ విధంగా వారంతా దేవుని చిత్తం బయట ఉన్నారు. అందుకే ఎస్తేరు గ్రంథంలో దేవుని పేరుగాని, ప్రార్థనగాని, బలుల గురించి ప్రస్తావన లేదు. అయిన దేవుడు వారిని సంరక్షించుటకు తన వాగ్దానాన్ని నిలువబెట్టుకున్నాడు.

ఎస్తేరు రాణిగా నియమింపబడిన తరువాత, రాజును హత్యచేయాలనే కుట్రను మొర్దెకై విని ఆ విషయాన్ని ఎస్తేరుకు తెలియజేశాడు (ఎస్తేరు 3 అధ్యా). ఆ కుట్ర భగ్నం చేయబడింది. రాజు బ్రతికిపోయాడు. అది దేవుని ప్రణాళికలో ఒక భాగం ప్రధానమంత్రి మరియు రాజుకు ప్రీతిపాత్రుడైన హామాను రాజ్యంలో వున్న యూదులనందరిని సంహరించాలి అని శాసనాన్ని తీసికొని వచ్చాడు. హామాను

మొర్దెకైని ద్వేషించాడు కారణం, అతనికి సలాము చేయలేదని అందుకే అతని మీద పగబట్టాడు. దేవుని విడుదలకు ఇది మార్గం సుగమం చేసింది. ఆమె జాతిని సంరక్షించేందుకు మొర్దెకై ఎస్తేరును వాడాడు. అలాగే అర్తెహసస్తును ప్రేరేపించి నెహెమ్యా యెరూషలేము వెళ్లుటకు ప్రాకారాలను పునర్నిర్మించుటకు అనుమతినిచ్చేలా చేసింది.

**దేవుని ప్రజల విడుదల (4-10) అధ్యా)** - యూదులనందరిని సంహరించాలి అనే శాసనం గురించి మొర్దెకై విన్నప్పుడు, అతడు ఎంతో కలవరపడి, తన ప్రజల పక్షాన విజ్ఞాపన చేయుమని ఎస్తేరుకు కబురునంపాడు. ఆజ్ఞ రాకముందే రాజు యొక్క సముఖమునకు వెళ్తే, మరణదండన తప్పదన్న సంగతి తెలిసికూడా అలాగే చేసెను. ఎస్తేరు ఎంతో ధైర్యంగా ఆ పని చేసి, రాజును, హామానును తాను ఇచ్చే విందుకు రమ్మని ఆహ్వానించింది (ఎస్తేరు 5).

ఈ మధ్యకాలంలో, మొర్దెకై పై వున్న ద్వేషం హామానును కలచివేసింది. మొర్దెకైని ఉరితీయుటకు ఉరికంబాన్ని ఏర్పాటు చేసి ఉరేసి చంపితే అప్పుడు నీ కోపం చల్లారునని అతని భార్య సలహా ఇచ్చింది. హామాను భార్య చెప్పినట్లు చేశాడు. ఒక రోజు రాత్రి రాజుకు నిద్రపట్టలేదు (దేవుడు ఇలాంటి చిన్న విషయాలనే కీలకమైన మలుపుకోసం వాడుకుంటాడు) దినవృత్తాంత గ్రంథాన్ని తెప్పించి చదివించాడు. అందులో రాజును హత్య చేయాలనే కుట్ర నుండి మొర్దెకై ఏ విధంగా తప్పించాడో ఆ విషయం వ్రాయబడింది. ఆ పని చేసినందుకు మొర్దెకైకి ఎలాంటి బహుమానం ఇవ్వబడలేదని గ్రహించి, తగిన విధంగా సన్మానించాలని రాజు అనుకున్నాడు.

తరువాత రోజున గర్వంతో విర్ర వీగుతూ, స్వార్థపేక్షగల ప్రధానమంత్రియైన హామాను రాజు వొద్దకు రాగా, రాజు ప్రశంసలు పొందిన వ్యక్తిని ఏవిధంగా సన్మానించాలి అని విచారించాడు. అయితే రాజు తననే దృష్టిలో పెట్టుకొని అడుగుచున్నాడని భావించి, ఘనంగా సత్కరించాలి అని రాజుకు మనవి చేశాడు. అయితే ఈ సన్మానం తన శత్రువైన మొర్దెకై కోసం ఉద్దేశించిందని ఎరిగి నాలుకకరచుకున్నాడు. అంతేగాక మొర్దెకైని సన్మానించాల్సింది ప్రధానమంత్రి హోదాలో హామానే. చూడండి, కథ ఎలాగు మలుపుతిరిగిందో!

తరువాత రోజున హామాను ఎస్తేరు రాణి ఇచ్చే విందుకు హాజరైయ్యాడు. యూదులనందరిని ఏ విధంగా మట్టుపట్టాలని శాసనం తీసుకొని రాబడిందో ఆ

విషయమై ఎస్తేరు రాజుతో చర్చించింది. హామాను తనను ఏ విధంగా మభ్యపెట్టి శాసనాన్ని తీసుకొని వచ్చాడో తెలుసుకొని రాజు కోపంతో ఊగిపోయి అక్కడినుండి వెళ్లి పోతాడు. హామాను ఎస్తేరు రాణి కాళ్లమీద పడి బ్రతిమాలాడు తుండగా రాజు చూశాడు. వెంటనే రాజు హామానును బంట్రోతులకు అప్పగించి, ఉరితీయించాడు. మొర్దైకైని ఉరి తీయాలని ఏర్పాటు చేసిన ఉరికొయ్య మీదే హామాను ఉరితీయబడెను. అంతేగాక ఎవరైతే తమను నాశనం చేయాలని పథకం వేశారో వారినందరిని యూదులు సంహరించారు. అంతేగాక మొర్దైకై రాజు ముఖ్యసలహాదారునిగా రాజ్యంలో పదోన్నతిపొందెను. ఆ విధంగా కథ సుఖాంతమైంది.

పూరీముల పండుగను ఈ విడుదలను పురస్కరించుకొని నేటికి యూదులు జరుపుకొంటారు ఒకరినొకరు బహు మతులను ఇచ్చుకుంటూ, కలసి సంబరాలు జరుపుకుంటారు (మనం క్రిస్మస్) పండుగను జరుపుకుంటున్నట్లు) కచ్చితంగా ఇది దేవుని సార్వభౌమ్యాధికారానికి ఆయన సమకూర్చే శ్రద్ధకు ఇదొక అద్భుతమైన జ్ఞాపిక వారు ఆయన చిత్తానికి బయట ఉన్నప్పటికి మనకు ఎంతగొప్ప దేవుడు ఉన్నాడో!

## ఎస్తేరు సంక్షిప్త వివరణ :

**1. దేవుని ప్రజలకు అపాయం (శ్రమలు)1-3**

ఎ) వష్తిరాణి విడాకులు -1

బి) ఎస్తేరును కనుగొనుట -2

సి) మొర్దైకై భక్తి 2

డి) హామాను శాసనం 3

**11. దేవుని ప్రజల విడుదల (నమ్మకం, విజయం)4-10**

ఎ) మొర్దైకై కృంగుదల 4

బి) ఎస్తేరు నిర్ణయం 5

సి) హామాను తీర్మానం 6

డి) హామాను ఓటమి 7

ఇ) అర్తహసస్తు శాసనం 8

ఎఫ్) ఇశ్రాయేలు విడుదల 9ఎ

జి) పూరీము పండుగ 9బి

హెచ్) మొర్దెకై గౌరవం 10

# నెహెమ్యా - నూత్నీకరణ



నెహెమ్యా - నూత్నీకరణ

***శీర్షిక :*** ముఖ్యపాత్ర - నెహెమ్యా పేరున

***రచయిత :*** నెహెమ్యా

***రచన స్థలం :*** *క్రీ.పూ. 420*

***రచన స్థలం :*** *యెరూషలేము*

***కాలప్రయాణం :*** *30 ఏండ్లు(కీ.పూ.445-415)*

***ఎవరికికోసం వ్రాయబడింది :*** *తిరిగి వచ్చిన యూదులకు*

***కీలక వచనం :*** *1:2-4* "నా సహోదరులలో హనానీయను ఒకడును యూదులలో కొందరును వచ్చిరి. చెరపట్టబడిన శేషములో తప్పించుకొనిన యూదులను గూర్చియు, యెరూషలేమును గూర్చియు నేను వారినడుగగ వారు -చెరపట్టుబడిన వారిలో శేషించినవారు ఆ దేశములో బహుగా శ్రమను నిందను పొందుచున్నారు. మరియు యెరూషలేము యొక్క ప్రాకారము పడద్రోయబడినది; దాని గుమ్మములు అగ్నిచేత కాల్చబడినది అని నాతో చెప్పిరి. ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి ఏడ్చి, కొన్ని దినములు దు:ఖములో ఉపవాసముండి, ఆకాశమందలి దేవుని ఎదుట విజ్ఞాపన చేసితిని."

***ముఖ్య పదాలు :*** *"ప్రాకారములు" (32సార్లు) "కట్టబడెను" (23సార్లు)*

***ఉద్దేశము :*** నెహెమ్యా నాయకత్వంలో *యెరూషలేము ప్రాకారము ఏ విధంగా కట్టబడెనో* చెప్పుట

***అంశము :*** *ఉజ్జీవానికి మెట్లు*

"ఉజ్జీవం" అనేమాటను విన్నప్పుడు మీ మనస్సులో ఎలాంటి ఆలోచనలు తలెత్తుతాయి? ప్రత్యేకమైన కూడికలు, ఉద్వేగభరిత బోధలు ఇదేనా? నిఘంటువు ప్రకారం మత విశ్వాసం నీరసించిపోయినప్పుడు మరల పులికొల్పబడి బహిరంగంగా పాపాలను ఒప్పుకొని విశ్వాసంలో బలపడడమే ఉజ్జీవం. ఉజ్జీవం అనగా తిరిగి ప్రాణం పోయడం, దేవుని దూరంగా వెల్లిన వారిని తిరిగి దేవుని యొద్దకు తెచ్చుటే ఉజ్జీవం' సౌవార్తీకరణ అనగా అవిశ్వాసులు విశ్వాసులుగా మార్చుటకు చేసే విన్నపం, ఉజ్జీవం కోల్పోయిన వారి రక్షణ పోదుగాని విశ్వాసం చల్లబడిపోయి, దేవునితో

సంబంధం ఉత్తేజభరితంగా లేనప్పుడు ఉజ్జీవం అవసరం, ఆయా సమయాల్లో దేవుడు తన ప్రజలలో ఉజ్జీవాన్ని తీసికొని వచ్చాడు. నెహెమ్యా కాలంలో కూడా ఉజ్జీవం వచ్చింది.

**నేపథ్యం :** ఎజ్రాకాలంలో కొంతమంది యూదులు మాత్రమే తమ స్వంత పట్టణానికి తిరిగి వచ్చారు. మిగతా వారు బబులోను సుఖవంతమైన, సమృద్ధియైన జీవన విధానానికి అలవాటుపడిపోయారు. ఎజ్రా అనంతరం 15 ఏండ్లకు నెహెమ్యా యెరూషలేమునకు వచ్చిచూస్తే ఇంకా శిథిలావస్థలోనే ఉంది (నెహెమ్యా 1). బబులోను 1500 మైళ్ల దూరంలో నెహెమ్యా ఇంతకాలం ఉన్నాడు. అతడేమి చేయగలడు? అయినా...

**1. ఉజ్జీవం ఒక భక్తిపరుడైన వ్యక్తితో ఆరంభమౌతుంది –** నెహెమ్యా ప్రార్థనలో దేవునికి మొఱపెట్టాడు, ఉపవాసమున్నాడు, తన పాపాలను ప్రజల పాపాలను ఒప్పుకున్నాడు. తనకు తాను పూర్తిగా దేవునికి సమర్పించుకున్నాడు. దేవుడు అర్తహసస్త హృదయాన్ని కరిగించి నెహెమ్యా మీద దయదలచేలా చేసి, కావలసిన వాటిని సమకూర్చి పంపించేలా చేశాడు. యెరూషలేముకు తిరిగి వచ్చుటకు అనుమతి లభించింది.

**2. ఉజ్జీవం సిద్ధంగా ఉన్న కొందరికి అంటుకొని విస్తరిస్తుంది–** అగ్ని రాజుకోవాలంటే, నిప్పు మరియు కాలుటకు సిద్ధంగా వున్న కలప కావాలి. నెహెమ్యా నిప్పు రవ్వ, యెరూషలేములో కొంతమంది దేవుని పని చేయుటకు సిద్ధంగా ఉన్నవారు కట్టెపుల్లలు, ఇంకేమి మంట రాజుకుని మండుతూనే ఉంది. పచ్చికట్టెలు మండవు, ఎండిన కట్టెలే బాగా మండుతాయి. ఉజ్జీవం వచ్చుటకు ఒక గుంపు అవసరం ఉంది. వారి నుండి ఇతరులకు అది అంటుకుంటుంది గాని, ప్రాకారాలను పున:నిర్మించకముందే, త్వరలోనే ఇతరులు ఆ దర్శనాన్ని పంచుకున్నారు.

**3. ఉజ్జీవం విస్తరించుటకు విశ్వాసుల మధ్య ఐక్యత అవసరం –** ప్రాకారాలను నిర్మించుటకు నెహెమ్యా ప్రజలను నియమించాడు. ఎవరి ఇంటి ముందు వారే పనిచేయాలి. అయితే ఆశించిన విధంగానే వ్యతిరేకత ఎదురైంది అయినా అందరు ఐక్యంగా నిలువబడి సాధించారు. ఉజ్జీవం విస్తరించుటకు ఐక్యత అవసరం క్షమాపణరాహిత్యం, కోపము, అసూయ లాంటివి ఉజ్జీవం మీద నీళ్లు చల్లుతాయి.

**4. ఉజ్జీవం దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం మీద ఆధారపడి ఉండాలి–** నెహెమ్యా ప్రజలనందరిని ఒక చోటికి చేర్చాడు. ఎజ్రా దేవుని వాక్యాన్ని చదివి వినిపించాడు. ప్రతిరోజు ఉదయం వారికి బోధించాడు. మధ్యాహ్నం కూడా వాక్యాన్ని బోధించమని వారు కోరారు. తత్ఫలితంగా వారు తమను తాము తగ్గించుకొని దేవుని ఆరాధించారు. మరుసటి రోజు మళ్లి తిరిగివచ్చి దేవుని గురించి మరింతగా తెలుసుకోవాలని కోరాడు. ఉజ్జీవం రావాలంటే దేవుని వాక్యం కోసం ఆకలి అత్యవసరం. వారు వాక్యాన్ని నేర్చుకోవడమే కాదు వారు దానికి విధేయత చూపారు. వారు నేర్చుకున్నవాటిని ఆచరణలో పెట్టారు.

**5. ఉజ్జీవం అనగా ప్రార్థనలో పాపాలను ఒప్పుకొనుట –** ప్రజలు తమంతట తామే పాపాలను ఒప్పుకొని ప్రార్థించారు, దేవుని గొప్పతనాన్ని అంగీకరించారు (9 అధ్యా). పాపాన్ని ఒప్పుకుంటే చేసే ప్రార్థన ఉజ్జీవానికి తప్పనిసరి.

**6. ఉజ్జీవం వచ్చినప్పుడు పునరంకితం అవుతారు –** దేవునిలో తమ నిబంధనను పునరుద్ధరించుకొన్నారు ప్రజలు. దేవుని తప్పక అనుసరిస్తామని బహిరంగంగా తీర్మానం చేశారు. అవిశ్వాసులను వివాహమాడబోమని (నెహమ్యా 10) విశ్రాంతి దినాన దేవుని ఆరాధిస్తామని, దశమభాగం చెల్లిస్తామని, ప్రాకారాల నిర్మాణానికి సహాయం చేస్తామని యాజకులను, లేవీయులకు సహాయం చేస్తామని మాట ఇచ్చారు.

**7. ఉజ్జీవం ఫలితంగా జీవితాలు మారాయి –** తత్ఫలితంగా ప్రజలు యెరూషలేములోనికి వెళ్లిరి, ఇతర పట్టణాలు కూడా సిరిసంపదలలో తులతూగాయి. యెరూషలేము పట్టణం ప్రాకారాలు దేవునికి ప్రతిష్టింపబడినది. మలాకీ కూడా ఈ కాలంలో పరిచర్య చేశాడు.

**8. అసలైన ఉజ్జీవం చాలా కాలం ప్రభావాన్ని చూపుతుంది –** నెహెమ్యా, ఎజ్రా నాయకత్వంలో 12 ఏండ్లు అంతా సవ్యంగా జరిగింది. అయితే నెహెమ్యా ఒక సంవత్సరకాలం నిమిత్తం బబులోనుకు తిరిగిరావలసి వచ్చింది. ఒక సంవత్సరం తరువాత తిరిగి యెరూషలేముకు వెళ్లి చూస్తే, మళ్లీ మొదటికి వచ్చింది. పరిస్థితి. అవిశ్వాసులైన వారిలో వివాహ సంబంధాలను కలిగి ఉన్నాయి. దేవాలయం గురించి శ్రద్ధ చూపుట లేదు మళ్లీ నెహెమ్యా, ఎజ్రాలు ఉజ్జీవం కోసం పిలుపు నివ్వగా ఉజ్జీవం మళ్లీ వచ్చింది.

దీనితో పాతనిబంధన చరిత్ర ముగించబడింది. 400 ఏండ్ల నిశ్శబ్దకాలం తరువాత (బైబిలు గ్రంథాలు వ్రాయబడలేదు, మక్కబీయులు ఈ కాలంలో జీవించారు) బాప్తిస్మమిచ్చు యోహాను తెరపైకి వచ్చాడు– మెసయ్యా కోసం మార్గం సిద్ధపరుస్తూ, దీనితో నూతన నిబంధన ప్రారంభం–ఉజ్జీవం కోసం మరో పిలుపు. నీవెక్కడ ఉన్నావు? ఉజ్జీవం నీకు అవసరం ఉందా! నీ ఆధ్యాత్మిక జీవితం ఎలాగుంది? చల్లబడిపోయిందా? ఉజ్జీవం అవసరం ఉందంటే నెహెమ్యా మెట్లను అనుసరించుట వలన, దేవుని చిత్తమైతే, నీ చుట్టూ వున్నవారిలో ఉజ్జీవం కలుగుతుంది.

## నెహెమ్యా సంక్షిప్త వివరణ

**1. ప్రాకారాల నూత్నీకరణ (పౌర సంస్కరణ) 1–7**

ఎ) యెరూషలేముకు తిరిగివచ్చుట 1–2

బి) ప్రాకారాలను పునిర్నిర్మించుట 3–6

సి) ప్రజలను పునసమీకరించుట 7

**2. నిబంధన నూత్నీకరణ (మత సంస్కరణ) 8–10**

ఎ) ధర్మశాస్త్ర పఠనం 8

బి) ప్రజల స్పందన

సి) ప్రజలు పశ్చాత్తాపం 9

డి) నిబంధన నూత్నీకరణ 10

**3. జాతి నూత్నీకరణ –(రాజకీయ సంస్కరణ) 11–13**

ఎ) పట్టణాలను ప్రజలచే నింపుట 11–12

బి) ప్రాకారాలను పున:ప్రతిష్ఠించుట

సి) ప్రజలను ఉజ్జీవింపచేయుట 13

# హగ్గయి : ప్రాధాన్యతలు




**శీర్షిక :** హగ్గయి

**రచయిత :** హగ్గయ ('నా పండుగ')

**రచన తేది** : క్రీ.పూ. 520, ఆగస్టు–డిసెంబర్

**రచన స్థలం** : యెరూషలేము

**కాల ప్రమాణం** : క్రీ.పూ. 520, ఆగస్టు–డిసెంబర్

**ఎవరికోసం వ్రాయబడింది** : చెరనుండి తిరిగి వచ్చినవారికి

**ముఖ్యవచనం :** 1:4 "ఈ మందిరము పాడైయుండగా మీరు సరాబీ వేసిన ఇండ్లలో నివశించుటకు ఇది సమయమా?"

2:9 "ఈ కడవరి మందిరము యొక్క మహిమ మునుపటి మందిరము యొక్క మహిమను మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఈ స్థలమందు నేను సమాధానము నిలుపననుగ్రహించెదను ; ఇదే సైన్యము కధిపతియగు యెహోవా వాక్కు"

**ముఖ్యపదం** : 'దేవుని ఇల్లు' (8 సార్లు), "పరిగణించుము" (5 సార్లు)

**ఉద్దేశము** : దేవాలయాన్ని పునర్నిర్మించుటకు ప్రజలను ప్రోత్సహించుట కొరకు

**అంశం :** దేవునికే అధిక ప్రాధాన్యత నివ్వాలి.

నీవు ముగించిన పని ఏదైనా మొదలు పెట్టావా? అలాంటి సందర్భం అందరికి వస్తుంది. అదెందుకలా? ఆసక్తి సన్నగిల్లడమో, సమయం లేకపోవడమో ఏదో ఒక కారణం ఉంటుంది. ముఖ్యమైన కారణం మన ప్రాధాన్యతలను మార్చుకుంటాం. ముందు ప్రాముఖ్యమనుకున్నది ఇప్పుడు అంత ప్రాముఖ్యమైనదిగా కనబడదు. ఈ కారణం చేత దురదృష్టవశాత్తు జీవితంలో అనేక మంచి కార్యాలు ముగించబడుట లేదు. అర్థాంతంగా మూలనపడిపోతున్నాయి. మనస్సులో ప్రాధాన్యతనిస్తే సరిపోదు, దానికి మనం సమయాన్ని కేటాయించాలి, అప్పుడే అది సాధ్యమౌతుంది. బైబిలు నేర్చుకోవడం చాలా ప్రాముఖ్యమని తెలుసుకున్నంత మాత్రాన

సరిపోదు. ప్రాధాన్యతనిచ్చి పఠించి, అధ్యయను చేసినప్పుడే అది నెరవేరుతుంది.

**హగ్గయి ప్రవేశం** : వారు చెరనుండి తిరిగి వచ్చినప్పుడు యూదులు ఈ విధంగా ఉండడాన్ని హగ్గాయి చూశాడు, బబులోను నుండి పాలస్తీనాకు తిరిగివచ్చుటకు ఆరంభించిన 14 ఏండ్లకాలంలో, ఎజ్రాకాలంలో హగ్గయి జీవించాడు. దేవాలయాన్ని పునర్నిర్మించుటకు పునాదులు వేయుట ద్వారా ప్రారంభించారు గాని దానిని ముగించలేకపోయారు. హగ్గయి ప్రజలకు పిలుపునిస్తూ, దేవుని కొరకు ఆరంభించిన పనిని ముగించమన్నాడు.

**పున:నిర్మించుటకు పిలుపు**:(1)- దేవాలయు నిర్మాణాన్ని ఎందుకు పూర్తిచేయలేకపోవుచున్నారంటే, ఏదో ఒక సాకు చెబుతూ వచ్చారు. ప్రజలు తీరకలేదని, సమయం దొరకడం లేదని, వారి ప్రాధాన్యతలు తప్పు వారి జీవితాలు తప్పుడు ప్రాధాన్యతలను చూపిస్తున్నాయి. అసంతృప్తి, నిష్పృహ, ఎంతో కష్టపడి పనిచేస్తున్నారుగాని అనందం లేదు. జెరుబ్బాబేలు (గవర్నర్) యెహోషువా (ప్రధానయాజకుడు) ప్రజలను పశ్చాత్తాపంలోకి నడిపించి, దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేయమని ప్రోత్సహించారు.

**చూడమని పిలుపు (2:1-9) :** 7 వారాల అనంతరం, దేవాలయ నిర్మాణం పూర్తి కావొస్తున్న సమయంలో, వయస్సు మళ్లినవారు నిరుత్సాహానికి గురైనారు కావచ్చు ఈ దేవాలయం సొలోమోను దేవాలయం అంత వైభవంగా కనిపించుటలేదు (బబులోను వారు ధ్వంసం చేశారు). అయితే హగ్గయి అంటున్నారు – మీరు గతంలో జీవించవచ్చు (గతం గత:) ఇతరులకు దేవుడిచ్చిన దానితో మీకివ్వబడిన దానిని పోల్చకూడదు. దేవుని ప్రజలు ఒకరితో ఒకరు పోటీ పడకూడదు – నేటి సంఘానికి మంచి సందేశం. బాహ్య రూపం అసలు సంగతిని చూపించదు. దేవుడు మనిషి హృదయాన్ని చూస్తాడు, మందిర పరిమాణాన్ని కాదు. దేవుడు నిత్యమైన విలువలను చూస్తాడు. భౌతిక విషయాలను కాదు.

**సత్ప్రవర్తనకు పిలుపు** : (2:10-19) రెండవ సందేశం ఇచ్చిన రెండు మాసాలకు మూడవ సందేశాన్ని హగ్గయి ఇచ్చాడు. హృదయాలు దేవునికి దూరంగా ఉండగా బాహ్యమైన ఆడంబరాలపై దృష్టిని నిలుపడం భావ్యం కాదు. గతానుభవం నుండి నేర్చుకోండి, గతంలో వేషధారణను బట్టే చెరపట్టబడ్డారని తెలుసుకొనుడి అన్నప్పుడు

వారు పశ్చాత్తాపపడి దేవునికి ప్రాధాన్యతనిచ్చారు.

**విశ్వాసముంచమని పిలుపు :** (2:20-23) అదే రోజు హగ్గయి నాలుగవ సందేశాన్ని ఇచ్చాడు. భవిష్యత్తు మీద దృష్టిని నిలిపి అనుదినం జీవించాలని వారిని ప్రోత్సహించెను. నేడు సరైన ప్రాధాన్యతను కలిగి ఉండుటకు ఇదే ఏకైక మార్గం ఇశ్రాయేలులో మెస్సీయా వచ్చి పాలించునప్పుడు, నిత్యత్వం విషయాల మీద మీ దృష్టిని నిలుపడం నేడు సరైన ప్రాధాన్యతను కలిగి ఉండుటకు మార్గం.

నీ ప్రాధాన్యతలను నీవు ఏ విధముగా నిర్ణయిస్తావు? నీ జీవిత లక్ష్యాలు ఏవి? నీ జీవితకాలంలో ఏమి సాధించాలనుకుంటున్నావు? వాటిని సాధించుటకు రాబోయే సంవత్సరంలో నీవేమి చేయాల్సి ఉంది? ఇప్పుడు ఆ లక్ష్యాలను సాధించుటకు ప్రతి రోజూ ఏమి చేయాల్సి ఉంది?

| **లక్ష్యం** | **నా జీవితకాలంలో నేను ఏమి సాధించాలనుకుంటున్నాను** | **ఆ లక్ష్యాన్ని చేరుకొనుటకు నేనేమి చేయాల్సి ఉంది** |
|---|---|---|
| **ఆధ్యాత్మిక** | **1** | **1** |
| | **2** | **2** |
| **విద్యాపరంగా** | **1** | **1** |
| **వృత్తిపరంగా** | **2** | **2** |
| **సంబంధాలలో** | **1** | **1** |
| | **2** | **2** |

**హగ్గయి సంక్షిప్త వివరణ :**

**1. నిర్మించుటకు పిలుపు -(1 సందేశం -దేవాలయ నిర్మాణం) 1:1-15**

ఎ) దేవుని నుండి గద్దింపు1:1-6

బి) దేవుని నుండి పరిష్కారం 1:7-8

సి) దేవుని నుండి హెచ్చరిక 1:9-11

డి) ఇశ్రాయేలు నుండి ప్రతిచర్య 1:12-15

**2. చూడమని పిలుపు - 2 సందేశం -దేవునిలో ధైర్యం 2:1-9**

ఎ) దేవాలయంతో వ్యవహారం (ప్రస్తుతం) 25:1-3

బి) నిబంధనతో వ్యవహారం (గతం) -2:4-5

సి) మెస్సీయాతో వ్యవహారం (భవిష్యత్)

**3. ప్రవర్తించుటకు పిలుపు - 3 సందేశం (జీవితంలో శుద్ధత) 2:10-19**

ఎ) దీవెన కావాలి 2:10-14

బి) దీవెన ఆపబడింది 2:15-17

సి) దీవెన ఎదురుచూస్తుంది 2:18-19

**4. నమ్ముటకు పిలుపు 4-సందేశం (భవిష్యత్‌లో నమ్మకం) 2:20-23**

ఎ) దేవుడు తన శక్తిని ప్రదర్శిస్తాడు 2:20-22

బి) దేవుడు తన రాజకుమారుని ప్రదర్శిస్తాడు 2:23

# జెకర్యా : చరిత్ర

**శీర్షిక :** జెకర్యా

**రచయిత :** జెకర్యా ("దేవుడు జ్ఞాపకం చేసుకుంటాడు")

**రచన తేది** : యెరూషలేము

**కాలప్రమాణం** : క్రీ.పూ. 520 నిత్యత్వం వరకు

**ఎవరికోసం వ్రాయబడింది** : చెరనుండి తిరిగివచ్చినవారి కోసం




జెకర్యా : చరిత్ర

**ముఖ్య వచనం** : 9:9-10 "సీయోను నివాసులారా, బహుగా సంతోసించుడి, యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణ గలవాడును దీనుడునై, గాడిదను గాడిదపిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు. ఎఫ్రాయిములో రథములు ఉండకుండా నేను చేసెదను, యెరూషలేములో గుఱ్ఱములు లేకుండా చేసెదను, యుద్ధపు విల్లు లేకుండా పోవును, నీ రాజు సమాధాన వార్త అన్యజనులకు తెలియజేయును, సముద్రము నుండి సముద్రము వరకు యూఫ్రటీసు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు ఏలును"

**ముఖ్య పదము :** "ప్రభువు యొక్క వాక్కు"(14సార్లు)"సైన్యములకధిపతియగు ప్రభువు" (52 సార్లు)

**ఉద్దేశము** : దేవాలయాన్ని పునర్నిర్మించుటకు ప్రజలను ప్రోత్సహించుట మరియు భవిష్యత్ సంఘటనలను బయలుపరచుట

**అంశము :** చరిత్రను దేవుడు తన నియంత్రణలో ఉంచుకొనియున్నాడు.

'చాన్స్‌వరల్డ్' అనే ఒక చిన్నపిల్లల పుస్తకం ఒకప్పుడు ఉండేది. ప్రతీది యాదృచ్ఛితంగా జరిగిందని అందులో వ్రాయబడింది. సూర్యుడు ఉదయించవచ్చును లేక ఉదయముంచక పోవచ్చును. లేదా సూర్యుని సమయంలో చంద్రుడు రావొచ్చును. పిల్లలు పుట్టినప్పుడు ఒక తలతో పుట్ట వచ్చును ఒక డజను తలలతో పుట్టవచ్చును. భుజాలు ఉండవచ్చును. లేకపోవచ్చును ఒకడు గాలిలోకి ఎగురవచ్చును క్రిందికి

రావొచ్చును. లేక రాకపోవచ్చును. ప్రతిదీ గురుత్వార్షణ నియమానికి విరుద్ధంగా, ఎల్లప్పుడు మారుతూ ఎలాంటి నియమాలు లేని లోకం ఎలా వుంటుంది?

అదృష్ట వశాత్తు దేవుడు లోకాన్ని ఆ విధంగా చేయలేదు. ఆయన నిశ్చలమైన నియమాలను ఏర్పాటు చేసెను. ప్రతీ దాని వెనుక ఒక శక్తి ఉండి నడిపించే లోకంలో మనం జీవిస్తున్నాం. సమస్తాన్ని ఆ శక్తి నియంత్రిస్తూ నడిపిస్తుంది. ఇది కేవలం ప్రకృతికి మాత్రమే అన్వయించబడదుగాని కాలానికి కూడా అన్వయించబడుతుంది. దేవుడు చరిత్రకు కూడా కర్త. ఏదీ కూడా దానికదే సంభవింపదు. దేవుడు పథకం వేసినట్లు, దేవుడు నియంత్రించినట్లు జరుగుతూ ఉంటుంది. ఆయన సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొనియున్నాడు. ఈ సత్యాలు మనకు ఎంతో ఆదరణను కలిగిస్తుంది!

**జెకర్యా ప్రవేశం :** జెకర్యా యాజకుడు మరియు ప్రవక్త జెకర్యా తాత జెరుబ్బాబేలు బబులోను నుండి తిరిగి వచ్చాడు. జెకర్యా చిన్నప్పుడే ప్రవక్తగా పరిచర్య ఆరంభించెను. హగ్గయి సమకాలీకుడు జెకర్యా. ఈ కాలంలోనే ఎస్తేరు తన ప్రజలను కాపాడుకునేందుకు ఎంతో యాతనపడెను. ఇవన్నియు దేవుడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకొని ఉన్నాడని సూచిస్తున్నవి.

చిన్న ప్రవక్తల గ్రంథాలలో జెకర్యా గ్రంథం పెద్దది. నూతన నిబంధనలలో ప్రకటన గ్రంథంలాంటిది. దేవుని ప్రజలు కఠిన పరిస్థితులగుండా వెళ్తున్నప్పుడు వారిని ప్రోత్సహించుటకు భవిష్యత్తులో జరుగబోయే వాటిని తెలియజెప్పే గ్రంథం జెకర్యా గ్రంథం. ప్రకటన గ్రంథం, జెకర్యాగ్రంథం చరిత్ర అంటే ఆయన కథ అనే విషయాన్ని తేటపరుస్తాయి.

**చరిత్ర యొక్క లక్ష్యాలు –** మొదటి భాగం (8 దర్శనాలు). దేవుడు చరిత్రకు కర్తయని యెరూషలేములో తానే పరిపాలన చేయబోతున్నాను అనే విషయాన్ని చూపించుటకు 8 దర్శనాలు మొదటి భాగంలో ఉన్నవి. సల్మాన్ చేప గుడ్లుపెట్టుటకు బంక పదార్థం యొద్దకు వచ్చునట్లు, మానవుడు కూడా తన యొద్దకు తిరిగి వచ్చేలాగు దేవుడు ఏర్పాటు చేశాడు. అయితే మానవునికి స్వేచ్ఛా చిత్తం ఇవ్వబడింది. తన ఇష్టప్రకారం దేవుని యొద్దకు రావోచ్చు, దూరంగా వెళ్లొవచ్చు. అయితే దేవుడు మానవుని తిరుగుబాటును తన మహిమకోసం వాడుకుంటాడు. ప్రవచనం

నెరవేరునట్లు యోసేపు మరియలు బెత్లేహేముకు చేరేలా ఆగస్తు జనాభా లెక్కలను ఏర్పాటు చేసేలా చేశాడు (మీకా 5:2). ప్రకటన గ్రంథాన్ని వ్రాయుటకు యోహానును పత్మాసు ద్వీపానికి తీసుకొనిపోవుటకు 'డోమిషియన్' చక్రవర్తిని దేవుడు వాడుకున్నాడు. దేవుడు నిజంగా చరిత్రకు కర్త. స్పానిష్ ఆర్మాడాను ధ్వంసం చేయుటకు దేవుడు గాలిని వాడి సువార్తను వ్యాప్తిచేయుటకు ఇంగ్లాండుకు విడుదల కలుగజేశాడు. ఐరోపాను కాపాడుటకు, నెపోలియన్‌ను ఓడించుటకు చిన్న మంచు పురుగులను వాడాడు. యెహోషువా కాలంలో యూదులు తమ శత్రువులను ఓడించుటకు దేవుడు సూర్యుని నిలిపివేశాడు.

**చరిత్రనుండి పాఠాలు :** (4 సందేశాలు)- జెకర్యా ప్రజలకు 4 సందేశాలను ప్రకటించాడు. గత అపజేయాల నుండి నేర్చుకోవాలని ప్రోత్సహించాడు - చరిత్ర నుండి నేర్చుకోవాలి. అయితే ఎవరైనా ఈ విషయమై శ్రద్ధ చూపారా? ఉపవాసముండి దేవుని సేవించాలనే భావనతోనే ఉన్నందున వారు చెరపట్టబడ్డారు. ఇప్పుడు కూడా వారు అదే చేస్తున్నారు.

వారు ఆచారాలను పాటిస్తున్నారేగాని దేవుడు వారి హృదయాలలో లేడు. ఆయన కోసం జీవిస్తూ రాబోయే దినాలలో ఆయన సన్నిధిని అనుభవించుటకు పూర్తిగా పునరుద్ధరించబోవు జెకర్యా జనులకు సెలవిస్తున్నాడు.

**చరిత్ర లక్ష్యం - (2వ భాగం) - (2 భారాలు)** - రాబోయే రాజును గురించి వ్రాస్తున్నాడు. ఆయన మొదటి రాకడలో ఆయన తిరస్కరించబడతాడు, సిలువ వేయబడతాడు (9-11 అధ్యా) అనేకమైన వివరాలు ఇవ్వబడినవి. ముప్పది వెండినాణెల కోసం అప్పగించబడెను. గాడిదమీద యెరూషలేము ప్రవేశం, చేతులలో మేకులు దించబడినది. ఇతరులను రక్షించుటకు చనిపోయెను మొదలగున్నవి. ఆయన సేవకుడని (3:8), చిగురు అని (3:8), యాజకుడని (6:13), రాజు (6:13), అప్పగింపబడినవాడు (11:12,13), పొడవబడిన వాడు (12:10), ఊట (13:1), గొఱ్ఱెలకాపరి (13:7), దేవుడు (13:7-9) మరియు అందరికి ప్రభువు (14:5,9).

రెండవ భాగం : (12-14 అధ్యా). మెస్సీయా రెండవ రాకడ, భూమి మీద రాజ్యం స్థాపించబడి మెస్సీయారాజును ఆరాధించుటకు యెరూషలేము కేంద్రమవుతుంది. మెస్సీయా మొదటి రాకడ గురించి జెకర్యా చెప్పినట్లే

## జెకర్యా గ్రంథం సంక్షిప్త వివరణ

**1. చరిత్ర లక్ష్యం -1 (8 దర్శనాలు) 1-6**

ఎ) దేవుడు చూస్తాడు 1

1) ఇశ్రాయేలు వేదన 1:1-17

2) ఇశ్రాయేలీయుల తగ్గిన ప్రభావం 1:18-21

బి) దేవుడు మాట్లాడుతాడు 2-4

1) ఇశ్రాయేలు పునరుద్ధరణ 2

2) ఇశ్రాయేలు నీతి 3

3) ఇశ్రాయేలు ఉజ్జీవం 4

సి) దేవుడు పురికొల్పుతాడు 5-6

1) ఒప్పుకోలు 5:1-4

2) ఖండన 5:5-4

3) విజయం -6

**2 చరిత్ర నుండి పాఠాలు (4 సందేశాలు) 7-8**

ఎ) ప్రజల అపజయం -7

1) ప్రజల ఆచారాలు 7:1-7

2) ప్రజల తొలగింపు 7:8-14

బి) యెరూషలేము భవిత 8

1) యెరూషలేము పునరుద్ధరణ 8:1-17

2) యెరూషలేము ఉల్లాసం 8:18-23

**3. చరిత్ర లక్ష్యం 2 (2 భాగం) (2 భారాలు) 9-14**

ఎ) రాజు తిరస్కరించబడెను 9-11

1) రాజు రాకడ 9

2) రాజు పిలుపు 10

3) రాజు సిలువవేయబడుట 11

బి) రాజు పాలన 12-14

1) రాజు విడుదల -12

2) రాజు సంతోషం- 13

3) రాజు ఆధిపత్యం -14

# మలాకీ : పశ్చాత్తాపం

**శీర్షిక :** మలాకీ

**రచయిత :** మలాకీ (దేవుని సందేశకుడు)

**రచనకాలం :** క్రీ.పూ. 445-397)

**రచన స్థలం** : యూదయ




**కాల ప్రమాణం** : క్రీ.పూ.445-397 వరకు

**మలాకీ : పశ్చాత్తాపం**

**ఎవరికోసం వ్రాయబడినది** : బబులోను నుండి తిరిగివచ్చిన ఇశ్రాయేలు వారికి

**ముఖ్యవచనాలు :**3:9-10 -" ఈ జనలందరు నా యొద్ద దొంగలించుచునే వున్నారు; మీరు శాపగ్రస్తులైయున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు"

**కీలక పదాలు :** "మీరందరు" (11సార్లు), "శపింపబడిన వారు" (7సార్లు) "దేని విషయంలో" (6సార్లు)

**ఉద్దేశము :** దేవాలయాన్ని, ఆరాధనను నిర్లక్ష్యం చేసినందుకు హెచ్చరించుట

**అంశం :** మారుమనస్సు పొంది, దేవుని వైపు తిరుగుడి

అనగనగా ఒక యువకుడు ఒక యువతి ప్రేమలో పడ్డాడు - నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని ఆమెతో చెప్పాడు వారానికోసారి, సెలవు రోజును ఆ యువతిని కలుసుకునేవాడు. ఆమెకు సంగీతం అంటే ఇష్టం, మంచి పుస్తకాలను ఇష్టపడేది అయితే ఈ యువకునికి అలాంటి వేవి ఇష్టంలేదు. వాస్తవానికి ఆమె చెంత ఉన్నప్పుడు ఎంతో అసహనంగా, అస్థిరంగా ఉండేవాడు ఎంత తరచుగా కలుసుకుంటూ అంత బాగుండును, అలాగు ఎందుకు ఇతడు చేయడం లేదని ఆశ్చర్యపడుచుండెను. తరువాత తెలిసిన కారణం ఏమంటే ఈ యువకునికి మరో ప్రియురాలు ఉన్నది, ఆమెను వదిలించుకోవాలనుకున్నాడు గాని వీలుపడలేదు, ఇంకా వారానికి ఎన్నో గంటల సమయాన్ని ఆమెతో గడుపుచున్నాడు. వారిద్దరి అభిరుచులు ఒక్కటే; అయితే ఈ నూతన ప్రియురాలు వయస్సు మళ్లిన ప్రియురాలితో ఇంకెంత

మాత్రం సంబంధాన్ని కలిగి ఉండకూదని చెప్పింది.

నేను ఏమి చెప్పాలని సాదృశ్యాన్ని వాడుచున్నాను? ఆ కాలంలో దేవుడు ప్రజలైన యూదులు దేవునితో ఎలాగున్నారో చెప్పేందుకే. ఈ రోజుల్లో కూడా ఇదే మాదిరి జరుగుచున్నది. వాగ్దానాలు, ప్రమాణాలు చేసుకుంటారుగాని లోక ప్రభావానికి లొంగిపోతారు. మాటలు ఒకటి చెబితే చేతలు మరో విధంగా ఉంటాయి.

ఆట చివరి దశలోకి వచ్చింది. 50-0 స్కోర్‌లో ఉంది ఆట బ్యాటింగ్ చేయడానికి వచ్చిన చివరి ఆటగాడు మలాకీ, దేవుని కోసం ఆటను గెలివాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఆధ్యాత్మిక విశ్వాసనీయతకు ప్రజలను తిరిగి తెచ్చుటకు ప్రయత్నిస్తున్నాడు. దానిలో విజయం సాధించగలడా? నాయకుడైన నెహెమ్యా కాలంలో మలాకీ జీవించి, పరిచర్య చేశాడు. మలాకీ ప్రవక్తా, ప్రజలకు ప్రకటించెను. ఈ గ్రంథంలో 90% దేవుడు నేరుగా మాట్లాడెను. మారుమనస్సు పొందమని పిలుపునిస్తూ ఈ గ్రంథం ముగించబడింది. ఈ గ్రంథం పాత, క్రొత్త నిబంధనలనుకు కలిపే వారధి.

**కరుణ : 1:1-5** తన ప్రజలపట్ల దేవుని ప్రేమను ప్రకటిస్తూ ఈ గ్రంథం ప్రారంభమౌతుంది గాని వారు ఆ ప్రేమను సందేహించారు. “నీవు మమ్ములను ఏ విధంగా ప్రేమిస్తావు?” అని సందేహాత్మకంగాను, ఆత్మజాలితోను అడిగిరి. గతంలో తాను వ్యవహరించిన తీరే నా ప్రేమను నిరూపిస్తుంది. వారు చేసినా, చేయకపోయినా, దేవుడు ఇంకా వారిని ప్రేమిస్తున్నాడు తన ప్రజలు ప్రేమను ఆస్వాధించాలని, వారు కూడా తనను ప్రేమిస్తూ ప్రేమలో లీనమై పోవాలని దేవుడు కోరుతున్నాడు.

**ఫిర్యాదు 1:6-3:15** దేవుడు తన ప్రజల నుండి ఘనతను సంపూర్ణ గౌరవాన్ని కోరుకుంటాడు. అందుకు ఆయన తగినవాడు కూడాను. అయితే తరచుగా ఆయనకు అవి చెందదు లేదు. మలాకీ రోజుల్లో నాయకులు నమ్మక ద్రోహాన్ని బట్టి ప్రజలు దేవునికి దూరంగా వెళ్లిరి. బాహ్యంగా వారు దేవునికి చెందిన వారమైనట్లుగా ఉండి, అవిశ్వాసులను వారు వివాహం చేసుకొని అన్యదేవతలను ఇశ్రాయేలు వారి ఇండ్లలోకి తీసికొని వచ్చారు. ఆ దేశమంతట కుటుంబాలు విచ్ఛన్నమౌతూ వచ్చాయి. విడాకులు సాధారణమైపోయాయి. దేవుడు వారి జీవనశైలిని బట్టి తీర్పు తీర్చలేదు గనుక వారు చేస్తున్న వాటికి దేవుడు ఆమోదించాడని వారు భావించారు. వారు దేవునికి పనికి మద్దతు తెలుపలేదు, ఆర్థికంగా సహాయపడలేదు. గర్వంతో కఠినులైరి

వారికి మారుమనస్సు అవసర ముంది, వారు తమ వైఖరిని మార్చుకోవాలని వుంది. మారుమనస్సు పొందకపోతే వారు దేవుని తీర్పుకు గురి కావలసి వస్తుంది.

**ఖండన (3:16-4:6)** ఇశ్రాయేలులో నమ్మకమైన అల్పసంఖ్యాకులు ఉండిరి. మొత్తం దేవుని పట్ల అవిధేయతకు పర్యవసానాలను వారు కూడా భరించాల్సి వచ్చినప్పటికి దేవుడు వారిని జ్ఞాపకం పెటుకోనని వాగ్దానం చేశాడు. మెజార్టీగా ఉన్నావారు, పశ్చాత్తాపపడాల్సి వుంది, లేదా తీర్పును ఎదుర్కోవలసి ఉంది. దురదృష్టవశాత్తు మలాకీ ప్రకటించినప్పటికీ వారు పశ్చాత్తాపపడలేదు, ఆ తరువాత కూడా. దేవుని సేవకుని పశ్చాత్తాపం చెందాడనే సందేశాన్ని విని లోబడి మారుమనస్సు పొందితే తప్ప తీర్పును తప్పించుకోలేరు. మలాకీ 4:5-6- "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగా ఏలీయాను మీ యొద్దకు పంపదును. నేను వచ్చి, దేశమును శపింపకుండునట్లు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టుకుని పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును" మలాకీ ప్రవక్త ఏలీయాలాంటి ప్రవక్త. మలాకీ ప్రకటించినట్లుగా ఏలీయాకూడా మారుమనస్సు పొందుడనే సందేశాన్ని ప్రకటిస్తాడు. ప్రజలు పశ్చాత్తాపపడితే, క్షమించబడి పునరుద్ధరించబడతారు. తన మెస్సీయాను పంపిస్తానని దేవుడు సెలవిచ్చాడు. అయితే మెస్సీయాకంటే ముందు మార్గం సరళం చేయుటకు దూతను పంపిస్తానని దేవుడు చెబుతున్నాడు. (3:1-6). పశ్చాత్తాపపడుడనే పిలుపుతో, రాబోయే మెస్సీయాను గురించిన వాగ్దానంలో పాతనిబంధన ముగించబడింది. 400 సంవత్సరాల అనంతరం, మలాకీ ప్రవచనాన్ని నెరవేర్చిన యోహానుతో నూతన నిబంధన ప్రారంభమౌతాయి. యోహాను కూడా మారుమనస్సును గూర్చిన సందేశాన్ని ప్రకటించాడు.

నేడు కూడా దేవుని పశ్చాత్తాపపడుడనే సందేశం ప్రకటించబడుతూనే ఉంది. దేవుడు మనం సంపూర్ణంగా కావాలని కోరుతున్నాము. ఏదీ తక్కువగా ఉన్న పశ్చాత్తాపపడాలి, మార్చుకోవాలి. దేవుడు ఇంకా ప్రజలను ప్రేమిస్తున్నాడు, వారిని ఆహ్వానిస్తున్నాడు. పశ్చాత్తాపపడకుండా ఎంతకాలం మనం వాయిదా వేస్తే అంత ఎక్కువగా పశ్చాత్తాప పడాల్సి ఉంటుంది. ముందు చెప్పుకున్న కథలోని యువకునివలె ఉండకూడదు. తాను ప్రేమిస్తున్నాను అని చెబుతూ ఇంకొకరితో తిరుగినట్లు, నోటి మాటకు చేస్తున్న పనికి పొంతన లేక ఉన్నట్లు ఉండ కూడదు.

**మలాకీ సంక్షిప్త వివరణ :**

**1. దేవుని ప్రేమ తిరస్కరించబడింది 1:1-7**

ఎ) ప్రకటించబడింది 1:1-2

బి) సందేహించబడింది 1:2

సి) ప్రదర్శించబడింది 1:3-5

**2. దేవుని ప్రమాణాలు తిరస్కరించబడినవి :**

ఎ) మోసం -1:6-14

బి) అపనమ్మకం 2:1-9

సి) అన్యులతో వివాహాలు 2:10-12

డి) కుటుంబం విచ్ఛిన్నం 2:13-16

ఈ) అవిధేయత 2:17

యఫ్) బాప్తిస్మమిచ్చు యోహాను రాకడ ముందస్థు ప్రకటన 3:1-6

జి) దొంగతనం 3:7-12

హెచ్) ధిక్కారం 3:13-15

**3. దేవుని తీర్పు రాబోతుంది 3:16-4:6**

ఎ) భక్తిహీనులైన ప్రజలు 3:16-18

బి) దేవుని తీర్పు 4:1-6

# 21. 400 నిశ్శబ్ద సంవత్సరాలు



400 నిశ్శబ్ద సంవత్సరాలు

**ముఖ్య సంఘటనలు** : పాత, క్రొత్త నిబంధనల మధ్యకాలం

**ముఖ్య ప్రజలు:** మక్క బీయులు

**కాలము :** క్రీ.పూ. 430 –5

**ప్రపంచ సంఘటనలు** : అలెగ్జాండర్ ది గ్రేట్ భారతదేశాన్ని ఆక్రమించుకున్నాడు. రాజకీయంగా భారతలో చీకటియుగం కళలకు స్వర్ణయుగం–అశోకుడు భారత్‌లో చక్రవర్తి అయ్యాడు. గ్రీకులు – పారసీక, ఫెలోపోనేషియన్‌ల మధ్య యుద్ధం. గ్రీకులు –సోక్రటీస్ 1 ప్లాట్, యూరిపేట్ శాస్త్రీయత యుగం చైనాలో హాన్ సామ్రాజ్యం –రాజకీయం రోమా రిపబ్లిక్ ఆవిర్భావం – కార్తీజ్, గ్రీకు చిన్నాసియా, ఐగుప్తు ఆక్రమణ ఇశ్రాయేలులో మక్కుబీయులు తిరుగుబాటు చేసి సెల్యుసీడ్స్‌ను తరిమివేశారు. **భౌగోళిక స్థలం:** పాలస్తీనా




బైబిలు సంక్షిప్త వివరణ చరిత్రలో, పాతనిబంధనలోని ఆఖరు కాలాన్ని 400 'నిశ్శబ్ద ఏండ్లు' గా పిలుస్తారు. ఎందుకనగా ఈ కాలంలో బైబిలు గ్రంథాలు ఒక్కటి కూడా వ్రాయబడలేదు, యూదులు చాలా మట్టుకు దేవునికి దూరంగా మరలిపోయారు. అయితే మలాకీ నుండి మత్తయి మధ్యకాలంలో లోకంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. ఈ కాలంలో మూడు ప్రపంచ సామ్రాజ్యాలు కనుమరుగైయ్యాయి. పారసీక, గ్రీకు, రోమ్, అలాగ్జెండర్ ది గ్రేట్ ఈ కాలంలో జీవించి, మరణించారు. అతడు కూడా ఇశ్రాయేలు దేశాన్ని కొంతకాలం పాలించాడు. మక్కబీసు కుటుంబానికి చెందిన యూదులు గ్రీకుల నుండి కొంతకాలం ఇశ్రాయేలీయులకు స్వేచ్ఛనిచ్చారు గాని రోమ్ వారికి వారు లొంగిపోవలసి వచ్చింది. ఈ కాలంలో దైవ ప్రేరిత

గ్రంథాలు ఒక్కటి కూడా వ్రాయలేక పోయినా అపోక్రిఫ గ్రంథాలు కొన్ని వ్రాయబడినవి. ఈ ముఖ్యకాలంలో రోమన్‌కాథలిక్ చర్చ్ వాటిని లేఖనాలతో సమానంగా పరిగణించారు గాని 1500 ఏండ్లు కేవలం రచనలుగానే పరిగణించబడ్డాయి. వాటిలో కూడా చరిత్రకు సమాచారం ఉంటుంది. ఈ కాలంలో రాబోయే మెస్సీయా కోసం దేవుడు ప్రతి ఒక్కరిని వాడుకొంటుండెను.

## 400 నిశ్శబ్ద ఏండ్లు

(1899–1980) ఆల్‌ఫ్రైడ్ హిట్‌చకు సినిమా దర్శకుడు, ఒక ఉపమానాన్ని రాజుకు చెప్పెను. ఒక రాజుకు రెండు కోరికలు అనుగ్రహించబడినవి. మొదటిది, భవిష్యత్‌ను చూడడం. ముందుంచబడిన అందాన్ని, బాధను చూశాక, రెండవ కోరికను కూడా తీర్చమన్నాడు – ఈ సారి భవిష్యత్‌ను దాచమన్నాడు. రేపు అనేది ఏ వ్యక్తికి చెందినది కాదు. అది దేవునికే చెందింది, అందుకు నేను పరలోకానికి వందనం చెల్లిస్తున్నాను అని ప్రకటించాడు.

**చరిత్ర – దేవుని కథ** వాస్తవానికి చరిత్ర అంత దేవునికి చెందినది – గతం, క్రీస్తులా, భవిష్యత్, ప్రతి చిన్నసంఘటన కూడా ఆయన నియంత్రణలో ఉంది పక్షి భూమిమీద వాలడం కూడా (మత్త 10:29) ప్రపంచంలో శక్తి వంతమైన ప్రభువులో కూడా ఆయన ఆధీనంలోనే ఉన్నది (దాని 2:32–47; అ.కా. 4:45). లోకం నియంత్రణ కోల్పోయిందనుకుంటున్నప్పుడు దేవుడు సమస్తాన్ని తన ఆధీనంలో నియంత్రిస్తున్నాడనే సత్యం ఆదరణనిస్తుంది.

దీనికి యేసు భూమి మీదికి రావడమే శ్రేష్ఠమైన ఉదాహరణ. ఆయన తగిన సమయాన్ని ఎంపిక చేసుకుంటాడు. –"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీ యందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను." ఆయన చరిత్రను నియంత్రణలో ఉంచుకొని యున్నాడు. ఈ సమయం ఎందుకు విశేషమైనది!

యేసు మొదటి రాకడకు సిద్ధపరచుటకు మూడు గుంపుల ప్రజలు ఉండిరి. రాజకీయంగా (రోమ్), వేదాంతపరంగా (గ్రీకు) మరియు ప్రజలు (ఇశ్రాయేలు) అన్ని విధాలుగా సమయం అనుకూలమైనది.

గ్రీకు (వేదాంతం) పాలస్తీనా భూభాగాన్ని పారశీకుల నుండి క్రీ.పూ. 334 లో గ్రీకులు స్వాధీనపరచుకున్నారు. అలెగ్జాండర్ ది గ్రేట్ నాయకత్వంలో ఈయన 323లో చనిపోయాక టోలిమీస్ పాలించారు. క్రీ.పూ. 219లో సెల్యూసిడ్‌లు స్వాధీనపరచుకున్నారు. ఈ కాలంలో ఈ ప్రాంతమంత గ్రీకు సంస్కృతితో వేదాంతంలోను మరియు ఆలోచన ధోరణితో నిండిపోయింది.

ఈ నాటి న్యూఏజ్ ఆలోచనకను సరిపోయే మానవతావాదంతో అనేక మంది యూదులు ఈ భావజాలానికి లొంగిపోయి సద్దూకయ్యులు అనే తెగ ఏర్పడడానికి కారణమైంది.

రాబోయే మెస్సీయా కోసం ప్రజలను సిద్ధపరచుటకు దేవుడు గ్రీకు భాషను వాడుకున్నాడు. ఎందుకనగా గ్రీకు ఆలోచన కూడా జవాబుకోసం వెదుకుతూ ఉండెను ఎంతగా ప్రయత్నించినను ప్రజల హృదయాలను సంతృప్తి పరచే జవాబు దొరకలేదు. ఎపిక్యూరియన్లు, స్థోయిలు, పండితులు, విమర్శకులు, హేతువాదులు, జ్ఞానులు, వేదాంతులులు  ఉన్నారు. సోక్రటీస్, ప్లాటో, అరిస్టాటిల్ లాంటి వారు ప్రజలపై ప్రభావం చూపారు. దేవుడు కేవలం ఒక మేథాపరమైన అంశంగా వారు చూశారు. సామాన్య ప్రజల శ్రద్ధను, నమ్మకత్వాన్ని శాసించే దేవుళ్లుగాని, దేవతలుగాని లేరు. ప్రశ్నలు అడుగబడుచున్నవిగాని జవాబులు లేవు.

గ్రీకు భాష సార్వత్రిక భాషగా ఉన్నందున బైబిలు గ్రంథం ప్రపంచం మీద ప్రభావం చూపగల్గింది. ఆరంభసంఘం త్వరతగతిన విస్తరించుటకు అందరికి వచ్చిన భాష గ్రీకు ఎంతో దోహదపడింది. గ్రీకు భాష సార్వత్రిక భాష మాత్రమే కాదుగాని కచ్చితమైన అర్థాన్ని వ్యక్తం చేయగల పదాలుగల భాష ఇది. దైవజ్ఞాన పరమైన భావాన్ని కచ్చితంగా నిర్దిష్టంగా వ్యక్తం చేయగలదీ భాష తన వాక్యం కోసమే దేవుడు గ్రీకు భాషను సిద్ధం చేశాడు.

**ఇశ్రాయేలు (ప్రజలు)** పాలస్తీనా భూభాగంపై గ్రీకు భాష ఎంతో ప్రభావాన్ని చూపించింది. అయితే ప్రజల హృదయాలను జయించలేక పోయింది. అంతియొకయి ఎఫిఫానీస్ దేవాలయాన్ని ఎంతో నీచంగా అవిపత్రపరచాడు. అంతేగాక నమ్మకంగా తమ మతాన్ని అవలంభించే యూదులను హతమార్చాడు. ఆ కాలంలో బైబిలులోని వాక్యాన్ని ఉటంకించడం కూడా మరణాన్ని కొని తెచ్చుకొనే పరిస్థితి హస్‌మోనియన్ కుటుంబం నాయకత్వంలో మక్కబీస్ తిరుగుబాటు యూదులకు స్వేచ్ఛను తెచ్చి

పెట్టడమే కాకుండా దేవాలయాన్ని డిసెంబర్ 25 క్రీ.పూ. 164లో పున:ప్రతిష్ఠచేశారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే హష్మోనీయాలు కూడా అణచివేతను అవలంభించారు. యూదులలో ఒక వర్గం. సనాత యూదులు దేవుని కోసం పాటుపడాలనే ఉద్దేశంలో పౌర యుద్ధానికి తెరలేపారు. వారినే పరిసయ్యులు అంటారు. ఈ వ్యూహంకూడా బెడిసికొట్టింది. తత్ఫలితంగా గ్రీకులను ఓడించి రోమా వారు పాలస్తీనాను క్రీ.పూ. 63లో తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఈ కాలంలో యూదులు ప్రపంచ నలుమూలలా చెదరిపోయారు. ఆ విధంగా చెదరిపోవడం వలననే సువార్త వ్యాప్తి చెందింది. బైబిలులో ప్రత్యక్షపరచబడిన అధ్వితీయ దేవుని ప్రపంచవ్యాప్తంగా ప్రకటించారు. అంతేగాక పరిశుద్ధ జీవనం యొక్క ఆవశ్యకతను నొక్కిచెప్పారు. యేసే మెస్సీయా అనే సువార్తను ప్రకటించుటకు ఆ కాలంలో నెలకొల్పబడిన సమాజమందిరాలు ఎంతో దోహదపడ్డాయి.

ఈ కాలంలోనే సెప్టూజింట్ (ఎల్ఎక్స్‌వై) అనువదించబడింది. గ్రీకుభాషలో యూదులు బైబిలును చదువుకోగలిగారు. సువార్త వ్యాప్తికి ఇదెంతో దోహదపడింది. దేవుడు వీటన్నింటిలో తన ప్రమేయాన్ని చూపిస్తూనే ఉన్నాడు. రోమ్ (రాజకీయ) : గ్రీకులు మానవ మేధస్సులను ప్రభావితం చేస్తే, రోమ్ వారు వారి శరీరాలను నియంత్రించారు. రోమ్ సామ్రాజ్యం ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకుంది. ఎన్నో సంవత్సరాల కాలం నిలిచే ప్రపంచశాంతిని నెలకొల్పింది. అనగా ఎక్కడికైన సురక్షితంగా ప్రయాణం చేయవచ్చును. రోమా వారు ప్రయాణానికి సహాయపడే చక్కటి రహదారులు ను నిర్మించారు. సముద్ర ప్రయాణం కూడా సురక్షితం. శాంతి భద్రతలు నెలకొని ఉండెను. ఆహార కొరత లేదు. ప్రజలు పట్టణాలలో నివాసం చేయుటకు, వివిధ వృత్తులలో స్థిరపడుటకు సువార్ణావకాశం దొరికింది. అందుకే పౌలు మరియు ఇతర అపోస్తులులు పట్టణాలకు వెళ్లి సువార్తను చెప్పుటకు అవకాశం దొరికింది. ఒక పొలం నుండి మరో పొలానికి వెళ్లేదానికంటే ఒక పరిశ్రమ కేంద్రానికి వెళ్తే చాలా మందికి సువార్తను చెప్పే అవకాశంముండెను.

అంతేగాక రోమా సామ్రాజ్యం మతపరమైన స్వేచ్ఛను ఇచ్చెను. పట్టణ జీవితం వలన కొన్ని ఇబ్బందులు ఎదురైయ్యాయి. పాపం పెచ్చుమీరిపోయింది. త్రాగుడు, జూదం, లైంగిక అనైతికత, నేరాలు, ఘోరాలు, రాజకీయం అవినీతి మితిమీరిపోయాయి. జీవితంలో శాంతిని సంతృప్తినిచ్చే వాడొకడు వస్తే బాగుండునని

ప్రజలు ఎదురుచూడసాగిరి యేసు సందేశానికి సర్వం సిద్ధం చేయబడెను గలతీ 4:4- అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీ యందు పుట్టి ...ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను. దేవుడు చరిత్రను తన ఆధీనంలో ఉంచుకొనియున్నాడు. యేసు మొదటి రాకడకోసం తాను ఏ విధంగా సమస్తం సమకూడాలను కున్నాడో ఆ విధంగా సర్వం ఏర్పాటు చేయబడెను. ఈనాడు కూడా ఆయన అలాగే చేస్తున్నాడు. ఇది ఆయన లోకం యేసు రాకడ కోసం సిద్ధం చేస్తున్నాడు. జరుగుచున్నదేమిటి ఆయన ప్రమేయం లేకుండా జరుగుట లేదు.

ఆయన నామమునకే స్తుతియు మహిమ కలుగును గాక!

# 22. యేసు




**ముఖ్య సంఘటనలు:** యేసు జననం, జీవితం, మరణం, పునరుత్థానం

**ముఖ్య ప్రజలు** : యేసు, ఆయన అనుచరులు

**బైబిలు గ్రంథాలు**: మత్తయి, మార్కు , లూకా , యోహాను

**బైబిలు వచనం:** యోహాను 3:!6– "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచిన ప్రతివాడు నశింపక నిత్యజీనము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

**కాలం:** క్రీ . పూ 4 నుండి క్రీ.శ 30 వరకు


**ఈ కాలంలో ప్రంపచ సంఘటనలు:** రోమా సామ్రాజ్యం ప్రపంచాన్ని ఏలుచున్నది

**భౌగోళిక స్థలం:** పాలస్తీనా

బైబిలు చరిత్రలో ఈ దశతో మనం పాత నిబంధనను విడిచి కొత్త నిబంధనలోకి అడుగెడుతున్నాం.

ఇంత వరకు మనం మానవుని అపజయం మరియు ఆతనికి రక్షణ అవసరత

**యేసు జీవితంయొక్క కాలరేఖ**




మత్తయి మార్కు లూకా యోహాను

ఉందనే విషయాన్ని చూశాం. ఇప్పుడు ఆ అవసరాన్ని తీర్చే దేవుని పరిష్కారాన్ని చూస్తాం. దేవుడు తానే పరలోకాన్ని విడిచి, మన స్థానంలో సిలువలో మరణించుటకు , తిరిగి బ్రతికి లేచుటకు వచ్చెను. ఆ విధంగా మరణాన్ని, పాపాన్ని జయించానని నిరూపించెను.

యేసు జీవితాన్ని నాలుగు కోణాలలో నాలుగు సువార్తలు చూపిస్తాయి. ఆది 3:15లో దేవునికి, సాతానుకు మధ్య యుగాలనుండి జరుపుచున్నా పోరాటాన్ని గురించి ముందే తెలియజేశాడు. పాపాన్ని, సాతానును ఓడించుటకు ఈ లోకానికి వస్తానని ఆయనే సెలవిచ్చాడు. ఈ విషయాన్ని యేసు నెరవేర్చాడు. ఆది 3:15లుని ప్రవచనం ఆ విధంగా నెరవేరింది. నజరేతువాడైన యేసు జీవితం, మరణం, పునరుత్థానం బైబిలు అంతటిలోనూ మరియు చరిత్ర అంతటిలోను అది ప్రాముఖ్యమైనది. ఎన్నడు జరుగని అతి ముఖ్యమైన సంఘటన ఇది. ఆయనకు ముందున్న సమస్త చరిత్ర ఆయన మొదటి రాకడను సూచిస్తుంది. ఆయన ఆరోహణం తరువాత చరిత్రలో సమస్తం మరియు బైబిలు ఆయన చేసిన దాని మీద ఆధారపడి వుంది. ఆయనే కేంద్ర బిందువు, చరిత్రకు, సర్వ జీవులకుి ఆయనే మూలం. అలాగే మన జీవితాలలో కూడా ఆయనే కేంద్రమై ఉండాలి.

## ఆయన పుట్టుకకు ముందు యేసు

యేసు పుట్టుక సమయంలో జీవిస్తున్న యూదుడవు నీవైతే, రాబోయే మెస్సీయాను గురించి నీవు ఏమి తెలుసుకొని ఉండేవాడివి ? దేవుడు భూమి మీదికి రావడాన్ని ఏ విధంగా అర్థం చేసుకొని ఉండేవాడివి? ఇవి ఆసక్తికరమైన మరియు ఆలోచనను రేకెత్తించే విషయాలు. యేసులా భూమిని దర్శించ బోయే దేవుని గురించి విషయాలు యూదులు ఏ విధంగా అర్థం చేసుకున్నారనే విషయం యేసు జీవితాన్ని అర్థం చేసుకొనుటకు ప్రాముఖ్యం.

**త్రిత్వం:** ఆదిమ సంఘం ఈ విధంగా సిద్దాంతీకరించింది –“ దేవుడు ఒక్కడే, ఆయితే దేవునిలో ముగ్గురు నిత్య దైవ సమాన హెుదా కలిగిన వ్యక్తులు ఉన్నారు. స్వభావం విషయములో ఒకే విధంగా ఉన్నప్పటికి వ్యక్తిత్వంలో భిన్నమైనవారు.” తండ్రియైన దేవుడు (యోహాను 6:27 ; ఎఫేసీ 4:6); కుమారుడైన దేవుడు (హెబ్రి 1:8) ; పరిశుద్ధాత్మ దేవుడు (అ కా 5:34). ఈ ముగ్గురు కూడా ఏక దేవుడే

(మత్తయి 28:19 ;2 కొరింథీ 13:4). తండ్రియైన దేవుని ఎక్కడనూ, ఎపుడూ చూడలేదని బైబిలు చెబుతుంది (యోహాను 1:18 ; 1యోహాను 4:12). పరిశు దాత్మ పాత్ర తనకు తాను చూపించుకొనుటకు కాదు గాని కుమారుని మీద దృష్టినిలుపుట (యోహాను 16:13-14). కాబట్టి బైబిలులో, పాత,కొత్త నిబంధనలలో ఎప్పుడు కూడా కుమారుడైన దేవుడే కనిపిస్తాడు.

**థియోఫోనీస్** దేవుడు మానవునకు ప్రత్యక్షమైన సందర్భాలు పాత నిబంధనలలో పేర్కొనబడినవి. 'యెహోవా దూత' అని పేర్కొనబడిన ప్రతి సారి అది దేవుని కుమారుని గురించి చెప్పబడినది (ఆయన పుట్టుక ముందు యేసు -ఆది 6:13 , 22:15-18 ; 24:7; 32:24-32; హోషేయ 12:4). కాబట్టి యేసు కాలంలో బైబిలును ఎరిగిన యూదులు గతంలో దేవుడు ప్రత్యక్షమైనట్లే ఇప్పుడు ప్రత్యక్షమగును అని ఎరుగుదురు. కేవలం దేవుడు మానవునికి ప్రత్యక్షమగుట ఒక్కటే కాదు మరింత సమాచారం కూడా అందులో ఉంది.

**సాదృశ్యాలు** పాత నిబంధనలలో దేవుని గురించి చెప్పిన వాస్తవాలకంటె అధికంగా సాదృశ్యరూపకంలో చెప్పినవే ఎక్కువగా ఉంది (లూకా 24:27). ఆయనను గురించిన చిత్రాలు కూగా ఉన్నవి. ఈ చిత్రాలను సాదృశ్య రూపకాలు అంటాం, ఛాయలు వ్యతిరేకంగా చెప్పినవి. ఛాయలు ముందు చూస్తాం (పాత పరీక్ష) తరువాత వాస్తవాలు చూస్తాం. ఊదాహరణకు దావీదు యేసుకు సాదృశ్యం, వారిరువురి మధ్య ఎన్నో పోలికలు ఉన్నవి. దావీదు జీవితం చాలా మట్టుకు యేసును గురించి చూపిస్తుంది.స్తంభంపైనున్న వున్న సర్పం తనకు సాదృశ్యం ఉందని యేసు తానే సెలవిచ్చెను (యోహాను 3:14) అదే విధంగా యోహాను కూడా (మత్తయి 12:40). పత్యక్షగుడారం , యాజకత్వం , అర్పణల వ్యవస్థ, పరిశుద్ధ దినాలు మున్నగు విషయాలను అధ్యయనం చేసినట్లైతే యేసును గురించిన ఎంతో సమాచారమును మనము నేర్చుకోవచ్చును.

**ప్రవచనాలు** పాత నిబంధనలు 456 మెస్సీయాకు సంబంధించిన ప్రవచనాలు ఉన్నట్లు రబ్బీలు పేర్కొన్నారు. కుమారుడైన దేవుడు మరియు ఆయన భూమి మీదికి రావడం గురించి కచ్చితమైన సమాచారాన్ని ఇవి ఇస్తాయి. ఉదాహరణకు, బైబిలు ఈ విధంగా చెబుతుంది : ఆయన స్త్రీ సంతానం నుండి వస్తాడు (ఆది 3:15); కన్యకకు జన్మిస్తాడు (యెష 7:14); అబ్రాహాము సంతానం (ఆది 12:37:17:7 ;

22:18); యూదా గోత్రం నుండి ( ఆది 49:10) దావీదు గృహం (కీర్త 132 :11 ; 2 సమూ 7:12-13; యిర్మీయా 23:5); ఇస్సాకు సంతానం (ఆది 21:12) బెత్లెహేములో పుడతాడు (మీకా 5:2 ); ఇమ్మానుయేలు అని పిలువబడును (యెషయా 7:14); ఐగుప్తునుండి పిలువబడును (యోషేయా 11:1); బాప్తిస్మమిచ్చు యోహాను ముందుగా పంపబడుతాడు (మలాకీ 3:1; యెష 40:3) ఇంకా అనేకమెన ప్రవచానాలు ఆయన జీవితం ,వ్యక్తిత్వం , పరిచర్య, బోధ , క్రియలు, మరణం, పునరుత్థానం గురుంచి ఉన్నవి. కాకతాలీయంగా ఇన్ని ప్రవచనాలు నెరవేర్చబడడం అసంభవం. దేవుడే వాటిని ముందుగా తెలియజేసి నెరవేర్చెను.

**దేవుని కుమారుడు మానవునిగా :** మానవ శరీరం ధరించినప్పటికీ (గలతీ 4:4; లూకా 2:52; 1యోహాను 1:11; మత్త 26:12) ఆయన పాపరహితుడు (హెబ్రీ 4:15); ఆయనకు మనలా ప్రాణాత్మలుండెను (మత్తయి 26:38 ; లూకా 23:46). మానవునిలా ఆయనకు ఆకలి వేసింది (మత్త 4:2); దాహం గొన్నాడు (యోహాను 19:28 ); అలసి పోయాడు (యోహాను 4:6); విచారించాడు (యోహాను 11:35) మరియు శోధింపబడెను (హెబ్రీ 4:15). ఆయనకు మానవ పేర్లు ఉండెను (మత్తయి 1:21), మానవునిగా చనిపోయెను.

**<u>దేవుని కుమారుని దైవత్వం</u>** ఆయన దేవునిగా పిలువబడెను (హెబ్రీ 1:8 మత్త 16:16 ; 26:61-64); ఆయన సర్వ శక్తిమంతుడు (మత్త 28:18 ); సర్వజ్ఞాని (యోహా 1:48) ; సర్వాంతర్యామి (మత్తయి 18:20); మార్పు లేని వాడు (హెబ్రీ 13:8); ఆయన జీవం (యోహా 1:4); సత్యం (యోహా14:6); దేవుని క్రియలను ఆయన చేసెను : సృష్టిని చేశాడు (యోహా 1:3); ప్రకృతిని కొనసాగించాడు ( కొలా 1:17); పాపాన్ని క్షమించుటకు అధికారం ఉంది (లూకా 7:48); చనిపోయిన వారిని బ్రతికించి లేపెను (యోహాను 5:25); పాపానికి తీర్పు తీర్చును (యోహా 5:27); పరిశుద్ధత్మాను పంపించెను (యోహాను 15:26); మనుష్యుల ఆరాధనంగీకరించెను (మత్త 14:33); దేవ దూతల ఆరాధనను అంగీకరించెను (హెబ్రీ 1:6); దేవునితో సమానంగా ఎంచుకొనెను (యోహాను 14:23; 10:30); దేవునిచే పంపబడ్డాను అని పదే పదే చెప్పుకొన్నాడు (యోహాను4:23;5:37; 7:16; 7:28-29; 8:16;8:26; 9:4; 11:42; 14:24; 16:28;17:18; 17:23).

**క్రీస్తు వ్యక్తిత్వంలో భిన్నత్వాలు :** యేసు దేవుడు మానవుడు కూడాను . ఆయన ఆకలిగొన్నాడు (మత్త4:!2) అయినా ఆయన అనేక జనసమూహాలకు భోజనం పెట్టాడు (యోహా 6:1-14); ఆయన దప్పిగొన్నాడు (యోహా 19:28-29) అయినా అలసట చెందాడు (యోహాను 4:26) అయినాఅందరికి వి(శ్రాంతినిస్తాడు ( మత్త 11:28) ఆయన (ప్రార్థించాడు ( మత్త 14:23) అయినా ఆయన (ప్రార్థనలకు జవాబిస్తాడు (యోహాను 14:3 -14) ఆయన 30 వెండి నాణెములకు అమ్మబడెను ( మత్త 26:14-15) అయినా లోకాన్ని విమోచిస్తాడు ( 1 పేతురు 1:18-19; 1 యోహాను 2:2); తల దాచుకొనుటకు స్థలం లేదు ఆయనకు ( మత్తయి 8:20) ఆయినా సమాస్తాన్ని ఆయనే సృష్టించాడు (యోహాను 1:3 ) ఆయన చనిపోతాడు ఆయినా ఆయన జీవనాన్నిస్తాడు (యోహా 6:51,44).

ఆయన చంపబడెను (హెబ్రీ 2:14 ) ఆయినా ఆయన మరణాన్ని నాశనం చేస్తాడు (1 కొరింథీ 15:26-54); ఆయన తన (ప్రాణాన్ని పెట్టాడు తరువాత దానిని తిరిగి తీసుకున్నాడు (యోహాను 10:17-18). యేసు పుట్టినప్పుడు నీవు ఉ ండి వుండే నీవు తీర్మానం చేయాల్సి ఉంది: దేవుడు యేసులా తానే భూమి మీదికి వచ్చాడు తనే విషయాన్ని నీవు నమ్ముతావా? (ప్రవచనాలు చెప్పినట్లు ఆయన తిరిగి వస్తాడా? నీవు ఆయనను నీ జీవములో (ప్రభువుగా దేవునిగా చేసుకొని ఆయనను ఆరాధిస్తావా? దేవునిగా , మానవునిగా - దైవ మానవునిగా మెస్సీయాలా నీవు ఆయనను గుర్తిస్తావా? ఆ కాలంలో జీవించిన అనేకులు ఆయనను తిరస్కరించారు. ఇంకా చాలా మంది ఆయనను తిరస్కరిస్తూనే ఉన్నారు. నీ సంగతి ఏమిటి? వాస్తవాలు నీ ఎదుట ఉంచబడినవి, అవి మారలేవు ఆయన ఒక వేళ దేవుడైతే , విశ్వంలోవున్న సమస్తం ఆయన ఆధీనంలో ఉన్నది - నీ, నా జీవితంతో సహా. ఆయన విశ్వానికి రాజు , (ప్రభువులకు (ప్రభువు, రాజులకు రాజు ((ప్రకటన 19). ఆయన దేవుడు రాజు ఆయన నీకు కూడా రాజై ఉండేలా చూసుకొనుము.

**యేసు దేవుడు అనుటకు ఋజువులు**

2000 ఏండ్ల (క్రితం యేసు తనే వ్యక్తి పాలస్తీనాలో జీవించాడు. ఆ విషయంలో సందేహమే లేదు లౌకిక చరి(త్రకారులెందరో ఆ విషయంలో సందేహించలేదు. ఎందుకనగా చరి(త్రలో అది ఋజువు పరచబడిన వాస్తవం. యేసుకాలంలో ఉన్న అనేకమంది చరి(త్రకారులు ఆయనను గురించి (వ్రాశారు.

అయితే చర్చ ఏ విషయంలో అంటె, యేసు దేవుడా? కాడా? మనల్లాంటి మానవుడేనా లేదా ఆయన నిజంగా దేవుడా ? లేదా నేను దేవుడనని తానే చెప్పుకుంటున్నాడా? లేదా ఆతని ఆనుచరులు ఆయనను దేవునిగా చూపించుటకు వారి రచనలు చేశారా? ఈ ప్రశ్నలకు జవాబులు ప్రభావం ఎంతో గొప్పది. క్రైస్తవుల మూలంగా యేసు దేవుడని ఏ విధంగా నిరూపించగలం? ఆయన దైవత్వాన్ని సూచించే కొన్ని బైబిలులోను మరియు బాహ్యంగా లభించే ఆధారాలను చూద్దాం.

## ప్రభువు, పిచ్చివాడా లేదా అబద్ధికుడా?

మొదట, యేసు దేవునిగా తానే చెప్పుకున్నాడు. ఆయన జీవితం మొత్తం ఈ విషయాన్నే తెలియజేస్తుంది. అనేకసార్లు నేను దేవుడనని మాట రూపంలో తెలియపరిచాడు (యోహా 8:58; 10:30;17:5) తాను దేవుడనన్నట్లుగా ఆరాధనను స్వీకరించాడు. పాపాన్ని క్షమించే ఆధికారం తనకుందని చెప్పాడు (మార్కు 2:5). తనకు తానే దేవుడనని చెప్పుకున్న వ్యక్తిని మనం ఏమందాం? నీ పొరుగువాడు నేను దేవుడని చెబితే నీ వేమి చేస్తావు? ఆ వ్యక్తిని గురించి మూడు విషయాలలో ఏదో ఒకటి సరైనదౌతుంది: పిచ్చివాడైన అయి ఉండాలి, తాను దేవుడను కానని తనకు తెలుసు అయినా అందరిని నమ్మించుటకు ప్రయత్నిస్తున్నాడు. అయితే అతడు దేవుడు కాడు ఆతడు అబద్ధికుడున్నమాట. లేదా నిజంగా దేవుడైనా అయి ఉండాలి అంతేకాని మంచి వ్యక్తి , మంచి బోధకుడు , నీతి బోధకుడు ఇలాంటి మాటలతో సరిపెట్టుకోకూడదు. ఒక వేళ అతడు పిచ్చివాడైతే , అబద్ధికుడైతే మంచి వాడు అని పిలుచుకోలేడు. అంతకంటె అధికమైన హెూదాకు తగిన అర్హతగలవాడు యేసు. ఆ విధంగా ఆయన ఆరాధనకు పాత్రుడైన దేవుడైన కావాలి లేదా పట్టించుకోనవసరంలేని ప్రగల్భాలు పలికేవాడైనా కావాలి.

## నెరవేర్చబడిన ప్రవచనాలు

ఆయన ప్రభువు అని నిరూపించుకొనుటకు ప్రవచనాలను తెరవండి , ఆయన మరణించిన తర్వాత వ్రాయబడిన అయన చేసిన అద్భుతాలను తెలిపే భాగాలను కాదు. పాత నిబంధన ప్రవచనాలను తీయండి. ఈ క్రింద పాత నిబంధన పేర్కొబడిన మెస్సీయాను గురించిన ప్రవచనాలు ఇవ్వబడినవి. వాటితో పాటు క్రొత్త నిబంధన నెరవేర్పులు కూడా ఇవ్వబడినవి.

1. స్త్రీ సంతానం - ఆది 3:15 ( గలతీ 4:4 : మత్త 1:20)
2. కన్యకకు పుట్టెను - యెషయా 7:14 (మత్తయి 1:18,24,25;లూకా 1:26-35)
3. దేవుని కుమారుడు - కీర్తనలు 2:7; 1దిన 17:11-14; 2 సమూ 7:12-16 (మత్త 3:17;16:16 (మార్కు 9:7; లూకా 9:35)
4. అబ్రాహాము సంతానము- ఆది 22:18 ; 12:2-3; మత్తయి 1:1 ; గలతీ 3:15)
5. ఇస్సాకు కుమారుడు- ఆది 21:12 (లూకా 3:23 ,34 మత్త 1:2)
6. యాకోబు కుమారుడు - సంఖ్యా 24:17; ఆది 35:10 లూకా 3:23,24; లూకా 1:33)
7. యూదా గోత్రము- ఆది 49:10 ( లూకా 3:23-33 , మత్తయి 1:2; హెబ్రీ 7:14)
8. యెష్షయా మొద్దు చిగురు- యెష 11:1,10; (లూకా 3:23 , 32 ; మత్తయి 1:6)
9. దావీదు ఇల్లు - యిర్మీ 23:5; 2 సమూ 7:12-16; కీర్తనలు 132:11 (లూకా 3:23,32,మత్త 1:13; 9:27)
10. బెత్లెహేములో పుట్టుక - మీకా 5:2; (మత్తయి 2:1; యోహాను 7:42; మత్తయి 2:4-8; లూకా2:4-7
11. పుట్టినప్పుడు బహుమతులు ఇచ్చారు - కీర్త 72:10 యెషయా 60:6 మత్త 2:16)
12. హేరోదు చిన్న పిల్లలను చంపించెను - యిర్మీ31:15 మత్తయి 2:16
13. ఆయన నిత్యత్వం - మీకా 5:2; యెష 9:6-7; కీర్తనలు 102:25(కొల 1:17; యోహా 1:1-2 ;8:25; ప్రకటన 1:17)
14. ఆయన ప్రభువుగా పిలువబడ్డాడు - కీర్త 110:1; యిర్మీ 23:6 (లూకా 2:11; 20:41-44
15. ఆయన ఇమ్మానుయేలు-(దేవుడు మనకు తోడు) -యెష 7:14; మత్త 1:23 ; లూకా 7:16
16. ఆయన ప్రవక్త - ద్వితి 18 :18 (మత్త 21:16; లూకా7:16; యోహాను 4:19; 6:14;7:40

17. ఆయన యాజకుడు- కీర్తన 110:4 ; హెబ్రీ 3:1; 5:5-6
18. ఆయన న్యాయమూర్తి - యెష 33:22 (యోహా 5:30; 2 తిమోతి 4:1))
19. ఆయన రాజు - కీర్తనలు 2:6 , జెకర్యా 9:9;యిర్మీయా 23:5 (మత్త 27:37; 21:5; యోహా 18:33-38
20. పరిశుద్ధాత్మ ప్రత్యేకాభిషేకం - యెషయా 11:2 (యోహా 3:16; 12:17-21 ; మార్కు 1:10-11)
21. దేవుని కొరకు ఆసక్తి - కీర్త 69:9 (యోహా 2:15 -17)
22. వార్తాహరుడు ఆయన ముందు వస్తాడు - యెషయా 40:3(మత్తయి 3:1-2 ; 3:3; 11:10)
23. గలిలయలో పరిచర్య ప్రారంభమగును - యెష 35:5; 32:3,4(మత్త 9:32, 33,35; 11:4-6; యోహాను 5:5-9)
24. అద్భుతాల పరిచర్య - యెష 35 :5, 6;32:3,4(మత్త 9:32 ,33,35; :11:4-6;యోహాను 5:5-9)
25. ఉపమానాలతో చెప్పే బోధకుడు - కీర్త 78:2 (మత్త 13:34)
26. దేవాలయాలలోకి ప్రవేశాంచాల్సి ఉంది- మలాకీ 3:1 మత్త 21:12
27. గాడిద మీద యెరూషలేము ప్రవేశం చేయాల్సి ఉంది -జెకర్యా 9:9 (లూకా 19:35,36,37;మత్త 21:6-11)
28. యూదులకు 'అడ్డుబండ' - కీర్త 118:22 ; యెష 8:14;28:16 (1పేతు 2:7 ;రోమా 9:32-33)
29. అన్యులకు వెలుగు - యెష 60:3 ; 49:6(అ.కా 13:47, 48 ; 26:23;28:28)
30. స్నేహితుని ద్వారా అప్పగింపబడ్డాడు - కీర్త 41:9;55:12-14; (మత్త 10: 4 ;26:49-50;యోహా 13:21)
31. ముప్పది వెండి నాణెములకు అమ్మబడును - జకర్యా 11:12 (మత్తయి 26:15; 27:3)
32. దేవుని ఇంటిలో డబ్బు విసరివేయబడును - జకర్యా 11:13 (మత్త 27:5)
33. కుమ్మరి పొలాన్ని కొనుటకు డబ్బువాడబడును - జకర్యా 11:13 (మత్త 27:7)
34. శిష్యులు వదలివెళ్తారు - జెక్యా 13:7 (మత్త 26:31 మార్కు 14:27,50)

35. అబద్ధ సాక్ష్యుల నింద - కీర్త 35:11 (మత్త 26:59-61)
36. నిందించువారి ఎదుట మౌనంగా ఉండుట - యెష 53:7 (మత్త 27:12-19)
37. గాయపరిచబడును , కొట్టబడును - యెష 53:5 ;జకర్యా 13:6 (మత్త 27:26)
38. ముఖంమీద ఉమ్మివేయబడును - యెష 50:6 ;మీకా 5:11 (మత్త 26:67; లూకా 22:63)
39. హేళన చేయబడును - కీర్త 22:7,8 (మత్త 27:31)
40. సిలువ క్రిందపడును - కీర్త 109:24-25 (యోహా 19:17; లూకా 23:26; మత్త 27:31-32)
41. అరికాళ్లు,అరచేయి మేకులతో గ్రుచ్చబడును - కీర్త 22:16 ; జెకర్యా 12:10(లూకా 23:33;యోహా 20:25)
42. దొంగలతో పాటు సిలువ వేయబడును- యెష 53: 12 (మత్త 27:38 ; మార్కు 15:27,28)
43. తనను హింసించు వారి కోసం విజ్ఞాపన చేయును -యెష 53:12 (లూకా 23:34)
44. తన సొంత ప్రజలచే తిరస్కరించబడును- యెష 53:12; కీర్తనలు 69:8; 118:22 (లూకా 23:34; యోహాను 7:5,48; 1:11; మత్త 21:42,43)
45. నిస్కారణముగా ద్వేషింపబడును - కీర్త 69:4; యెష 49:7(యోహాను 15:40)
46. స్నేహితులు విడిచి వెళ్తారు - కీర్తనలు 38:11; (లూకా 23;48; మార్కు 15:40; మత్త 27:55-56)
47. జనుల తమ తలలను ఊపుతారు - కీర్తనలు 109:25 ;22:7 (మత్త 27:39)
48. ప్రజలు నిలుచుండి చూస్తారు - కీర్త 22:17 (లూకా 23:35)
49. వస్తువులు చీట్లు వేసి పంచుకుంటారు - కీర్త 22:18 (యోహా 19:23-24)
50. దప్పికగొనును - కీర్త 69:21 ; 22:15 (యోహా 19:28)
51. చేదు చిరకను అందిస్తారు - కీర్త 69:21(మత్త 27:34)
52. చేయి విడిచినందుకు విలపిస్తాడు - కీర్త 22:1 (మత్త 26:46)
53. దేవునికి సమర్పించుకుంటాడు - కీర్త 31:5 (లూకా 23:46)
54. ఎముకలు విరువబడవు - కీర్త 34:20 (యోహా 19:33)

55. గుండె పగులును – కీర్త 22:14 (యెష 19:34)
56. ప్రక్కలో బల్లెము దూర్చబడును – జెకర్యా 12:10 (యోహాను 19:34)
57. భూమి మీద చీకటి కమ్మును – ఆమోసు 9:9; మత్తయి 27:45)
58. ధనవంతుని సమాధిలో సమాధి చేయబడును– యెష 53;9 (మత్త 27:57–60)
59. పునరుత్థానం – కీర్తనలు 16:10 ;30:3 41:10; 118:17;హెూషీ 6:2 (అ.కా 2:31;లూకా 24:46 ; మార్కు 16:76)
60. ఆరోహణము – కీర్త 68:18 (అ.కా 1:9 )
61. దేవుని కుడి పార్శ్యమున ఆసీనుడగును– కీర్త 110:1; హెబ్రీ 1:3; మార్కు 16:19; ఆ.కా 2:34–35)

క్రీ.శ 70 లో జనన నమోదులు మరియు గోత్రాల నమోదాలు అన్నియు యొరూషలేములో నాశనం చేయబడినప్పటి నుండి చరిత్రలో ప్రవచనాలను నెరవేర్చుట లో ఎవ్వరూ కూడా దరిదాపులకు కూడా చేరలేరు. దేవుని వాక్యమైన బైబిలు ఎంత కచ్చితమైన ఆధారాలతో నిరూపించబడిందో ఈ నెరవేర్పులు సూచిస్తాయి. అంతేకాక యేసు దేవుడని నిరూపిస్తాయి.

**పునరుత్థానం**

వాస్తవానికి , యేసు పునరుత్థాన సత్యం ఆయన దైవత్వానికి ఋజువు . తాను తిరిగి బ్రతుకుతానని చెప్పి, ఆ విధంగానే తిరిగి లేచాడు. ఆయన అనుచరులు ఈ విషయాన్నే నమ్మారు. వారు చెప్పింది, నమ్మింది సరైనదేనా? మొదటిగా మరణం నుండి నిత్య శరీరంలోకి పునరుత్థానం చెందడం సహేతుకమేనా? నమ్మ శక్యము కానిది , ఆమోద యోగ్యము కానిది అది ఒక అభూత కల్పనగా అనిపిస్తుంది.

యేసు తిరిగి లేవకపోతే ఆయన పార్థివ శరీరానికి ఏమి సంభవించి ఉంటుంది? కొందరంటారు ఆయన శిష్యులు ఆయన మృత శరీరాన్ని దొంగలించారని అలాగైతే తమకు ఇంతకు ముందు లేని ధైర్యంతో ఆయన తిరిగి లేచాడని ఏ విధంగా చెప్పగల్గుతారు ? అది అబద్ధమని తెలిస్తే దాని కోసం ఎందుకు వారు తమ బ్రతుకులను పణంగా పెడతారు? హత సాక్షులుగా ఎందుకు మారుతారు? మరికొంత మంది అంటారు – శత్రువులు ఆయన మృత శరీరాన్ని దొంగ లించారు అని అలాగైతే ఎప్పుడైతే శిష్యులు యేసు పునరుత్థానం గురించి ప్రకటించారో అప్పుడు

ఆయన మృత శరీరాన్ని చూపించి అది తప్పని అప్పటికప్పుడే దానిని ఖండించేవారు. గాని అలాగు వారు చేయలేదు. కాబట్టి ఈ రెండు సిద్ధాంతాలు తప్పు, ఆయన మరణించి తిరిగి లేచిన తర్వాత 500 మంది ప్రత్యేక్షంగా ఆయనను చూచారు. మరో సిద్ధాంతం– ఆయన స్పృహ కోల్పోయాడు చనిపోలేదు సమాధిలో పెట్టగానే కాసేపటికి స్పృహా వచ్చి సమాధిలోనుండి బయటకు వచ్చాడు. ఈ వాదం కూడా కొట్టివేయబడింది. ఎందుకంటే ఆయన చనిపోయాడని ఋజువు పరచే సాక్ష్యం ఆయన ప్రక్కలో పోడిచినప్పుడు కారిన 'సీరం' అనే ద్రవం. ఆయన సమాధిలో మూడోరోజు ఆహారం, నీళ్లు లేకుండా 45 కిలోల పరిమళ ద్రవ్యాలతో చుట్టబడి యుండెను. అంతే గాక వస్తువులు చట్టబడినట్లే పడివునట్లుగా సువార్తల్లో చదువుతాము. ఒకవేళ ఆయన స్పృహ తప్పి లేచినప్పుడు ప్రేత వస్త్రాలు విప్పబడివుంటాయి గాని చుట్టబడి ఉండవు గదా! అంతే గాక ఆయన సమాధి ద్వారం పెద్ద రాయితో మూయబడి సీలు వేయబడి ఉండగా తన మేకులు దూర్చబడిన చేతులతో ఏ విధంగా దొర్లించగలడు? కాబట్టి యేసు పునరుత్థానం చెందెను. యేసు పునరుత్థాన సత్యాన్ని నమ్ముటకు సరైన హేతువు ఉన్నది. నమ్మక పోవుటకు వ్యర్థ వాదనలతో పనిలేదు.

పునరుత్థానానికి అదనపు ఋజువు : యేసు 10 సార్లు , 500 మందికంటె ఎక్కువ మందికి అగపడెను. ఒక వేళ పునరుత్థానంచెందకపోతే , శిష్యులలో మార్పును, ఆదిమ సంఘ వ్యాప్తిని , పౌలుగా మారిన సౌలు మార్పును , ప్రభువు బల్ల సహవాసాన్ని, బాప్తిస్మాన్ని , ఆరాధన దినాన్ని శనివారం నుండి ఆదివారానికి మార్పును మరియు నేటిగా మానవాళి మీద ఉన్న ఆయన ప్రభావాన్ని ఏ విధంగా వివరించగలం. రాల్ఫ్ వాల్డో ఎమర్ సన్ ఈ విధంగా చెప్పాడు – "ప్రపంచ చరిత్రలో దున్నబడినట్లు యేసు నామం అంతగా వ్రాయబడలేదు." ఒక ఆబద్ధికుడు , పిచ్చివాడు అలాగు చేయలేడు!

**ఒక వేళ దేవుడు మానవుడైతే , ఆయన నుండి నీవు ఏమి కోరగలవు:**

మరో ప్రశ్న మనకు మనం వేసుకోవాలి? "ఒక వేళ దేవుడు మానవుడైతే మనకేంటి?" యేసు మనం అడిగే ప్రతి దానిని నెరవేర్చెను.

1. జీవం లోకి అసాధరణ ప్రవేశం పొందుతాం. కన్యకు పుట్టడం అసాధారణ ప్రవేశం. ఇది నిజం కాకపోతే కన్యకు పుట్టడం అనే ఆలోచన ఏ విధంగా కలుగుతుంది?

2. పాపం లేకుండా ఉండగలం. ఆయన పాపరహితుడు (యోహా 8:46). ఆయన జీవన విధానాన్ని ప్రత్యక్షంగా చూచినవారు దీనికి సాక్ష్యం పలికారు. ఆయనతో ఆయన శిష్యులు 24గంటలు ఉండేవారు. (పేతురు, యోహాను, మత్తయి) . ఆయన సహోదరులులు ఆయన కుటుంబం పట్ల వ్యవహరించే తీరును మరియు ఇతరులపట్ల ఏ విధంగా వ్వవహరించేవాడో ఎరుగుదురు (యాకోబు, యూదా) ఆయన శత్రువులు సహితం ఆయన జీవితంలో ఎలాంటి పాపాన్ని చూడ లేకపోయారు (సిలువ మీద వున్న దొంగ, పిలాతు , శతాధిపతి).

3.అద్భుతాల ద్వారా సహజాతీత శక్తిని ప్రదర్శించగలిగాడు. యేసు అనేక అద్భుతాలను చేశానని చెప్పుకున్నాడు. మత్తయి, మార్కు లూకా ,యోహాను ,యూదా , యాకోబులు చూసి సాక్ష్యం పలికారు.

4. ఇతరులకంటె భిన్నంగా ఉండేవారు. యేసు  తనకు తానే ఒక విశిష్ఠమైన వ్యక్తిగా భావించాడు. ఇతరులు కూడా ఆ విధంగా అనుకునేవారు. రోమా చరిత్రకారులు, యూదులు సహితం ఆయన విశిష్టతను కొనియాడారు. ఖురాన్‌లో కూడా మరియు అనేక మంది పండితులు.

5. ఎప్పుడు , ఎవ్వరూ  మాట్లాడని మాటలను పలికెను.  తన మాటలు ఎన్నటికి కొట్టి వేయబడవని చెప్పెను. ఆయన మాట్లాడినట్లు ఎవ్వరూ మాట్లాడలేక పోయిరి. మతపరమైన లౌకిక పరమైన రచయితలు యేసు మాటలను తరచుగా ఉటంకిస్తారు.

6.చిరకాలం నిలిచే సార్వత్రిక ప్రభావాన్ని కలిగి ఉన్నాడు. ఈ భూ గ్రహం మీద జీవించిన వారిలో యేసు లాంటి ప్రభావం చూపిన వారెవ్వరూ లేరు అని చరిత్ర కారులు ఒప్పుకుంటారు.

7.మానవునిలోవున్న అధ్యాత్మక ఆకలిని సంతృప్తిపరుస్తాడు. మత్తయి , పేతురు , నికోదేము , జక్కయ్య , బావియొద్ద

8. మరణం మీద ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. మరణం మీద తనకు అధికారం ఉ ందని యేసు చెప్పుకున్నాడు , దానిని పునరుత్థానం ద్వారా నిరూపించుకున్నాడు. మరణించిన వారిని తిరిగి లేపాడు. యాయిరు కుమార్తెను , శతాధిపతిదాసుని, లాజరును , దొర్కా (పేతురు ద్వారా)

యేసు దేవుడా ? నీకు నీవే నిర్ణయించుకొనుము. అయితే ఆయన దేవుడు

కాకపోతే ఇంకెవ్వరు కారు. యేసు దేవుడు కాకపోతే ఆయన అంత బాగా నటించినందుకు ఆయనకు అస్కారు అవార్డు రావలిసిందే?

**క్రీస్తు దైవాత్వాన్ని గురించి చెప్పే వచనాలు**

**దేవునితో తనను సమానం చేసుకున్నాడు** - మత్త 28:19; యోహా 5:17-18 ; 12:45 ; 13:25 , 14:1,9

**దేవునితో ఏ కత్వాన్ని ప్రకటించుకున్నాడు** - మత్త 4:7; లూకా 4:12; 8;39 ;యోహాను 10:30,36-38;17:11, 21-22;20:28

**దేవునిచేత పంపబడ్డాను అని చెప్పుకున్నాడు** - యోహాను 4:34 :5:37 , !!:42 ; !4;29; !6:28;!7:!8,23

**దేవుని కుమారుడనని చెప్పుకున్నాడు** - మత్త16:17 ; 22:42-45 ; మార్కు 12:35-37; 14:61-62; లూకా 20:41;యోహా 9:35-37; లూకా 22:69-70.

**పరలోకంనుండి దిగివచ్చాను అని చెప్పుకున్నాడు**-యోహా 6:33, 35, 51

**దేవుని లక్షణాలను తన లక్షణాలుగా చెప్పుకున్నాడు** - యోహాను 8:42 ;16:15 ; 17:5; 14:6

**సర్వజ్ఞాని** - మత్త11:21-22 ; 22:18; యోహా 16:30-31

**సర్వాంతర్యామి** - మత్త18:20; 28:20

**సర్వశక్తిమంతుడు** - మార్కు 14:61-63; లూకా 22:69-70; యోహా 2:19 ; 10:18 ; 11:25-27

**పాపాన్ని క్షమిస్తాడు** - మార్కు 2:5, 9,10 ; లూకా 5:20-21 ; 7:48-49

**దైవిక అధికారం** - మత్తయి 7:21-23; 28:18

ఘనత - యోహాను 5:22-23

ఆదిమందే ఉన్నవాడు - యోహాను 8:58; 17:5

**యేసు జీవితం - సంక్షిప్త వివరణ**

నజరేతువాడైన యేసు జన్మించినప్పుడు తన తలిదండ్రులకు తప్ప రోమా సామ్రాజ్య మంతటిలో ఎవరికి తెలియదు. ఆయన పుట్టుక సాదాసీదాగా, ఆయన పరిచర్య ఆరంభం కూడా సాదాసీదాగా కొనసాగింది. మొదటి సంవత్సరం లో కొద్ది మంది

మాత్రమే అనుచరులు ఉండిరి. క్రమంలో ఆయన పేరు ప్రసిద్ధికెక్కింది. ఆయన రాశికంటె నాణ్యత మీద ఎక్కువ ఆసక్తిని చూపెను. ఇప్పటికి కూడా ఆయనను ఆగీకరించడం లేదా తిరస్కరించడం ఆయా వ్యక్తుల మీదే ఆధారపడి ఉంది.

పరిచర్య రెండవ సంవత్సరంలో ఆయన ప్రసిద్ధి తారా స్థాయికి చేరింది. తన శిష్యులతో కలిసి గలిలయా ప్రాంతమంతట సంచరించి , తానే మెస్సీయాను అని నిరూపించుకొనుటకు అనేక అద్భుతాలను చేసెను. వారందరికి ఉచితంగా భోజనం పెట్టి ఉంటే ఇంకా అనేకులు ఆయనను వెంబడించి ఉండేవారు. దానికి భిన్నంగా సమస్తాన్ని విడిచి తనను వెంబడించాలని సవాలు విసిరెను. జనసమూహాలు రోమా సామ్రాజ్యం చెరనుండి విడిపించే మిలిటరీ నాయకుడు వస్తే హర్షం వ్యక్తం చేసేవారు. ఆయన అనుచరులకోసం యేసు అత్యున్నతమైన ప్రమాణాలను ఉంచెను. నూటికి నూరు శాతం తనకే ప్రాధాన్యత నిల్వాలని కోరెను. నేటికి ఆయన ప్రమాణాన్ని అందుకోలేక ఉన్నారు. తత్ఫలితంగా ఆయన ఖ్యాతి తగ్గు మఖం పట్టింది.

ఎప్పుడైతే ఖ్యాతి తగ్గిందో ఆయన పట్ల వ్యతిరేకత ఎక్కువైంది . ఆరంభం నుండే మత నాయకులు ఆయనను వ్యతిరేకించారు. మొదటి సారి దేవాలయాన్ని శుద్ధి చేసినప్పుడు వారి పాపాన్ని ఆయన ఎత్తి చూపాడు. క్రమేణా యేసుకు వ్యతిరేకంగా జనులను పురికొల్పగల్గినారు. జనులు యేసుకు మెస్సీయాగా అంగీకరించుటకు సిద్ధంగా ఉన్నారు గాని , వారు తమ పాపాలను ఒప్పుకొనుటకు గాని, దేవునికి లెక్క జెప్పాలనే విషయాన్ని అంగీకరించడం గాని చేయుటకు ఇష్టపడలేదు. గర్వం నేటికి మనిషిని దేవుని నుండి దూరంచేస్తూనే ఉంది.

ప్రజాభిప్రాయం మారినప్పుడు యేసు సందేశం విధానం కూడా మారింది. రాబోయే రాజ్యాన్ని గుంచిన సందేశంతో ప్రజల మధ్యకు వేళ్లే బదులు , తన శిష్యులకు శిష్యత్వంలో శిక్షణ ఇచ్చుటకు పూనుకున్నాడు. తాను మెస్సీయానని చూపించడానికి తగినన్ని అద్భుతాలు ఇంతకు ముందే ప్రజల యెదుట చూసాడు గనుక ఇక వాటి అవసరం లేదనుకున్నాడు. తనయందు నమ్మకముంచమని ఎవ్వరిని బలవంత పెట్టుటకు ఆయన ఇష్టపడలేదు. తన అనుచరులకు సత్యాన్ని బయట పరచుటకు , ఆయనను అంగీకరించని వారికి మరుగుగా ఉంచుటకు ఉపమానాలతో ఆయన బోధించడం ఆరంభించెను. అందరి యొద్దకు, అన్ని చోట్లకు వెళ్లకుండా, తాను వెళ్లిపోయిన తరువాత పరిచర్యను కొనసాగించుటకు ఆయన తన శిష్యులకు

శిక్షణ ఇచ్చెను. ఆయన పరిచర్య మూడవ సంవత్సరం ముగింపులో, వ్యతిరేకత రోజురోజుకు అధికమైంది. ఆయన సందేశానికి మాత్రమే గాక ఆయనకు ముగింపు పలుకుటకు మత నాయకులు  కంకణం కట్టుకున్నారు. ఆ పరిచర్య నిరంతరం కొనసాగుటకు కావలసింది అదే అన్న విషయం వారికి తెలియకుండానే ఇదంతా జరిగింది. నిర్ణయించుకునే అవకాశం వారికుంది. ఇప్పుడు  మనకుంది. నీవు అంగీకరిస్తావా , తిరస్కరిస్తావా? నీవు కేవలం ఉచిత ఆహారం కోసం ఆయనను వెంబడిస్తున్నావా?  ఆయన నీకేమీ చేస్తాడో అనే ఆశతోనే ఆయనను వెంబడిస్తున్నావా ? ఏ సేవకుడు తన యజమాని కంటె గొప్పవాడు కాదు అయినా , జీవితాన్ని పరిపూర్ణమైన జీవించుటకు , నిత్యంత్వంలో జీవించుటకు ఈ నిర్ణయాన్ని నీవు తీసుకోకతప్పదు. వారు విరమించినట్లు నీవు విరమించకు ఆయనను వెంబడించుటకు సమస్తాన్ని విడిచిపెట్టు.